సాహేలి
గత వారంతో చిత్రాలు పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు fb.com/vaartha
PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM
9-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 129, పేజీలు : 12 వెల : 6.50

కాలుష్యరహిత సరస్సుగా శ్రీనగర్ డాల్ లేక్ 9లో
గ్యాంగ్‌స్టర్ హత్యకు రూ. 20 లక్షల సుపారీ



## నింగిలోకి దూసుకెళ్లిన 'అగ్ని' జ్వాల

### 'ప్రైమ్' పరీక్ష సక్సెస్

**బాలాసోర్, జూన్ 8:** అణ్వాయుధ సామర్థ్యం కలిగిన వ్యూహాత్మక, అత్యాధునిక బాలిస్టిక్ క్షిపణి 'అగ్ని' ప్రైమ్‌ను భారత్ విజయవంతంగా పరీక్షించింది. అగ్ని శ్రేణి క్షిపణుల్లో ఒకటైన దీనిని ఒడిశా తీరంలోని బాలాసోర్ వద్ద బుధవారం పరీక్షించారు. ఈ ప్రయోగంలో అగ్ని ప్రైమ్ నిర్ణీత లక్ష్యాలను ఛేదించి ≫2

## ఉత్తమ విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు

### అవార్డులు ప్రదానం చేస్తామన్న సిఎం జగన్

### 12 నుంచి విద్యాకానుక కిట్ల పంపిణి

### నాడు, నేడు రెండోదశ కింద పాఠశాలల అభివృద్ధికి రూ. 3,287.08 కోట్లు

### డిసెంబర్‌కు పనులన్నీ పూర్తి: సిఎం జగన్



గురువారం 2023-24 విద్యాక్యాలెండరును విడుదల చేస్తున్న సిఎం జగన్. చిత్రంలో మంత్రి బొత్స తదితరులు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ ఆశయాలకు తగినట్లుగానే రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు గణనీయమైన ఫలితాలు సాధిస్తున్నాయని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఈ ఏడాది టెన్త్ పబ్లిక్ పరీక్షల్లో 10వ తరగతి విద్యార్థులు సాధించిన విజయాలు ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకుని వచ్చిన సంస్కరణలకు నిదర్శనమన్నారు. అన్ని తరహా ప్రభుత్వ పాఠశాలల్లో టాప్-10 ర్యాంకులను 64 మంది విద్యార్థులు సాధించారనే అధికార నివేదికను గమనిస్తుంటే ఎంతో ఉత్సాహంగా ఉందన్నారు. ఇదే పరిస్థితి ప్రభుత్వ కళాశాలల్లో ఉందన్నారు.టాప్-10 ర్యాంకులను 27 మంది విద్యార్థులు సాధించారన్నారు. ఇంతటి ప్రతిభను చూపించిన విద్యార్థులకు జగనన్న ఆణిముత్యాలు అవార్డులు ఇస్తామన్నారు. విద్యాశాఖపై సిఎం జగన్మోహనరెడ్డి గురువారం తన వ్యక్తిగత కార్యాలయంలో సమీక్షను నిర్వహించారు. 2023-24 విద్యాక్యాలెండరును ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిమండలంలో రెండు జూనియర్ కాలేజీలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఒకటి బాలికలకు, రెండోది కో-ఎడ్యుకేషన్‌గా ఉండాలన్నారు.జనభా అధికంగా ఉన్న ఆ మండలంలోని రెండు గ్రామాలు, పట్టణాల్లో రెండు హైస్కూళ్లను ఏర్పాటు చేసి,వాటిని జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్ చేయాలన్నారు.వచ్చే విద్యాసంవత్సరం నాటికి ఈ జూనియర్ కళాశాలలు ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. నాడు, నేడు ద్వారా అదనపు తరగతి గదుల నిర్మాణం చేపట్టాలన్నారు.సరిపడిన సిబ్బంది లేని చోట కొత్త సిబ్బందిని నియమించాల ≫2

## ఎ-8 అవినాష్


### వివేకా హత్యకేసులో అవినాష్‌ను 8వ నిందితుడుగా చేర్చిన సిబిఐ



- కుట్ర, సాక్ష్యాల చెరిపివేతలో అవినాశ్, భాస్కర్‌రెడ్డి ప్రమేయం
- తండ్రీ, కుమారుడు దర్యాప్తును పక్కదారి పట్టించేందుకు యత్నం
- శివశంకర్‌రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోనే హత్యాస్థలికి అవినాష్ చేరిక
- భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే ఎన్ని షరతులు పెట్టినా నిరుపయోగమే
- భాస్కర్‌రెడ్డి బెయిల్‌పై సిబిఐ దాఖలు చేసిన కౌంటర్‌లో కీలక విషయాలు
- అవినాష్‌ను అరెస్ట్ చేసిన విషయాన్ని సిబిఐ గోప్యంగా ఉంచడం మరో ట్విస్ట్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్8:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో నిందితుడు భాస్కర్‌రెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటీషన్‌పై గురువారం సిబిఐ కోర్టులో విచారణ జరిగింది. దీనిపై శుక్రవారం సిబిఐ కోర్టు తీర్పును వెలువరించనుంది. కాగా, భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దని ఈనెల 5న దాఖలు చేసిన కౌంటర్‌లో సిబిఐ పలు కీలక విషయాలు ప్రస్తావించింది. వైఎస్ అవినాష్‌రెడ్డిని ఈ కేసులో సిబిఐ ఎనిమిదో నిందితుడగా చేర్చింది. గతంలో దాఖలు చేసిన కౌంటర్‌లో అవినాష్‌రెడ్డిని సహనిందితుడిగా పేర్కొన్నారు తప్ప ఎక్కడా కూడా నిందితుడిగా చెప్పలేదు. కానీ, ఈనెల 5న దాఖలు చేసిన కౌంటర్‌లో మాత్రం ఏ8గా సిబిఐ ప్రస్తావించింది. వివేకా హత్యకు కుట్ర,సాక్ష్యాలను చెరిపివేయడంలో వైఎస్ భాస్కర్‌రెడ్డి,అవినాష్‌రెడ్డి ప్రమేయం ఉందని,దీనికి సంబంధిత ఆధారాలు తమ వద్ద ఉన్నాయని సిబిఐ పేర్కొంది. కేసును పక్కదారి పట్టించే విధంగా,సాక్షులను ప్రభావితం చేసేందుకు భాస్కర్‌రెడ్డి, అవినాష్‌రెడ్డి అడుగడుగునా ప్రయత్నిస్తున్నారని సిబిఐ పేర్కొంది. ఎన్.శివశంకర్‌రెడ్డి ఫోన్ చేసిన నిమిషంలోనే అవినాష్‌రెడ్డి హత్యాస్థలికి చేరారు.

ఉదయం 5.20కి ముందే అవినాష్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డితో గంగిరెడ్డి మాట్లాడినట్లు దస్తగిరి వాంగ్మూలం ఇచ్చాడు. కేసు పెట్టొద్దని పోస్టుమార్టం వద్దని సిఐ శంకరయ్యకు అవినాష్, శివశంకర్ంరెడ్డి చెప్పారు. సిబిఐకి,కోర్టుకు ఏమీ చెప్పొద్దని దస్తగిరిని ప్రలోభపెట్టే ప్రయత్నం చేశారు. ఇలా దస్తగిరిని ప్రలోభ పెట్టేందుకు అవినాష్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి,శివశంకర్‌రెడ్డి అనేక ప్రయత్నాలు చేశారు. వివేకా హత్య విషయం సిఎం జగన్‌కు ఉదయం 6.15కి ముందే తెలుసని సిబిఐ పునరుద్ఘాటించింది. వివేకా పిఏ బయటకు చెప్పక ముందే జగన్‌కు తెలుసని దర్యాప్తులో గుర్తించామని సిబిఐ పేర్కొంది. ఈ దశలో భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే దర్యాప్తును, కీలక సాక్షులను ప్రభావితం చేస్తారు. కడప,పులివెందుల ప్రాంతాల్లో భాస్కర్‌రెడ్డి చాలా ప్రభావితం చేయగల వ్యక్తి,అతన్ని అరెస్ట్ చేసినప్పుడు కడపలో జరిగిన ధర్నాలు, ప్రదర్శనలే భాస్కర్‌రెడ్డి బలానికి నిదర్శనం. భాస్కర్‌రెడ్డి బయట ఉంటే చాలు ≫2



## కేరళను తాకిన రుతుపవనాలు

### తెలుగు రాష్ట్రాలకు ఆలస్యమయ్యే అవకాశం!

**న్యూఢిల్లీ, జూన్ 8:** భారత వాతావరణ శాఖ గుడ్‌న్యూస్ అందించింది. నైరుతి రుతుపవనాలు గురువారమే కేరళను తాకినట్లు అధికారికంగా ప్రకటించింది. అంతకు ముందు శుక్రవారం రుతుపవనాలు కేరళను తాకొచ్చని ఐఎండి అంచనా వేసింది. అయితే ఒకరోజు ముందుగానే చేరుకుంది. రుతుపవనాల రాక ప్రభావంతో రానున్న 48 గంటల్లో కేరళ, కర్ణాటక, తమిళనాడు సహా పలు ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు పడతాయని వాతావరణ శాఖ ప్రకటించింది.

ఇక తెలుగురాష్ట్రాల్లో కాస్త ఆలస్యంగా రుతుపవనాలు ప్రవేశించి అవకాశం ఉందని చెబుతోంది. వారం తర్వాతే అంతటా వర్షాలు ఉంటాయని పేర్కొంది. ఈ యేడాది దోబూచులాడిన రుతుపవనాలు, ఆలస్యంగా ≫2



ఈ-ఆటోలకు క్లాప్‌జెండా ఊపుతున్న సిఎం జగన్

## చెత్త సేకరణలో ఇ-ఆటోలు

### పారిశుద్ధ్యం మెరుగుకు పటిష్ట చర్యలు

### జెండాఊపి ఇ-ఆటోలను లాంఛనంగా ప్రారంభించిన సిఎం జగన్

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రమంతటా ఆరోగ్యవంతమైన వ్యవస్థ ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని సిఎం పునరుద్ఘాటించారు. అందుకు అనుగుణంగా రాష్ట్రానికి క్షేత్రస్థాయి నుంచి నగర పాలక సంస్థలవరకు స్వచ్ఛంగా ఉంచుతున్నామన్నారు. పారిశుద్ధ్య పరిస్థితులను మెరుగుపరుస్తూ, క్లీన్ ఆంధ్రప్రదేశ్‌గా రాష్ట్రాన్ని రూపొందిస్తున్నారు. చిన్న, చిన్న మున్సిపాలిటీలను సైతం చెత్త రహితంగా మారుస్తున్నామన్నారు. రాష్ట్రాన్ని స్వచ్ఛంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దేందుకు వీలుగా ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుంది. అందులో భాగంగా చిన్న పురపాలక ≫2

## ఎపికి 5 తెలంగాణకు 12

### కొత్త మెడికల్ కాలేజీలకు కేంద్రం ఆమోదం

### దేశ వ్యాప్తంగా 50 కాలేజీలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జూన్8:** దేశంలో కొత్తగా మరో 50 మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలిపింది. తెలంగాణలో 12 కొత్త మెడికల్ కాలేజీలు, ఆంధ్రప్రదేశ్‌లో (ఏలూరు, మచిలీపట్నం,నంద్యాల, రాజమహేంద్రవరం,విజయనగరం జిల్లాల్లో) ఐదింటికి ఆమోద ముద్ర వేసింది. 2023-24 విద్యా సంవత్సరం నుంచి ఒక్కో కాలేజీల్లో 150 సీట్లతో మొదలు కానున్నట్లు కేంద్ర వైద్య,ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకటించింది. తెలంగాణలోని మేడ్చల్,వరంగల్,భూపాలపల్లి,కామారెడ్డి,కరీంనగర్ ,ఖమ్మం,ఆసిఫాబాద్,నిర్మల్,సిరిసిల్ల,వికారాబాద్,జనగాం,హైదరాబాద్‌లలో కొత్త కాలేజీల ఏర్పాటుకు కేంద్రం పచ్చ జెండా ఊపింది. మేడ్చల్-మల్కాజ్‌గిరిలో అరుంధతి ట్రస్ట్, మేడ్చల్‌లో సిఎంఆర్ ట్రస్ట్, వరంగల్‌లో ఫాదర్ కొలంబో ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు కేంద్రం సూత్రప్రాయంగా అంగీకరించింది. మిగిలిన అన్ని కాలేజీలు ప్రభుత్వమే ఏర్పాటు చేసేందుకు ఆమోదం తెలిపింది. ఇప్పటికే వైద్య రంగంలో మూడో స్థానంలో ఉన్న తెలంగాణ మొదటి స్థానం సాధించడమే లక్ష్యంగా ఆ శాఖ ప్రణాళికలు రచిస్తోంది.

ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు 4 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు కావడం చాలా గర్వకారణమని ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. కరీంనగర్‌లో మంకమ్మతోట పురాతన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని నగర మేయర్ సునీల్‌రావుతో కలిసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు ప్రభుత్వ మెడికల్ కాలేజీలు మంజూరు చేయడంతో పాటు కరీంనగర్ జిల్లా మెడికల్ కాలేజీలో ఈ విద్యా సంవత్సరం నుంచే తరగతులు ప్రారంభించాలని ఉత్తర్వులు జారీ చేసిన ముఖ్యమంత్రి కెసిఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపితో 'నువ్వా, నేనా'!

### 450 సీట్లలో అధికారపార్టీపై ఒకే విపక్షం పోటీ!

### ఎవరి బలం ఉన్న చోట ఆ పార్టీ బరిలోకి

**న్యూఢిల్లీ, జూన్8:** వచ్చే ఏడాది జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపిని ఉమ్మడిగా ఎదుర్కొనే విషయంలో వ్యూహాన్ని రూపొందించడానికి ప్రతిపక్ష పార్టీలు ముహూర్తం ఖరారు చేశాయి. ఈ నెల 23న బీహార్‌లోని పాట్నా వేదికగా విపక్ష నేతలు కీలక సమావేశం నిర్వహించనున్నారు. ప్రధానంగా అభ్యర్థుల ఎంపికలో ఓ ముఖ్యమైన ఎజెండాపై ఈ భేటీలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. అత్యధిక స్థానాల్లో బిజెపిపై ద్విముఖ పోరుకు దిగాలని విపక్షాలు వ్యూహరచన చేస్తున్నట్లు అత్యంత విశ్వసనీయ వర్గాలు చెప్పినట్లు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. మొత్తం 543 లోక్‌సభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందులో కనీసం 450 స్థానాల్లో ఈ ద్విముఖ వ్యూహాన్ని అమలు చేయాలని విపక్షాలు భావిస్తున్నట్లు సమాచారం. అంటే ఈ స్థానాల్లో బిజెపి అభ్యర్థిపై ప్రతిపక్షాల్లో కేవలం ఒకపార్టీ నుంచే అభ్యర్థిని నిలబెడతారన్న మాట. బిజెపి వ్యతిరేక ఓట్లు చీలకుండా ఉండాలనే ఉద్దేశంతోనే ఈ ఆలోచన చేసినట్లు తెలుస్తున్నది. జూన్23న ఈ వ్యూహంపై ప్రధానంగా చర్చించే అవకాశాలున్నట్లు విశ్వసనీయ వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యూహంలో భాగంగా ప్రాంతీయ పార్టీలు తమకు బాగా పట్టున్న నియోజవర్గాల్లో బిజెపిపై నేరుగా బరిలోకి దిగుతాయి. ఇక జాతీయ పార్టీలు అధికార బిజెపికి ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్న రాష్ట్రాల్లోకాంగ్రెస్, ఆయా జాతీయ పార్టీల అభ్యర్థులను నిలబెట్టనున్నారు. ఈ ఫార్ములాను తొలుత తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రతిపాదించినట్లు తెలుస్తున్నది. అయితే ఆచరణలో ఇది సాధ్యమేనా?అన్నదే ఇక్కడ ప్రధాన సమస్య. ఎందుకంటే జాతీయ స్థాయిలో విపక్షాలైన రెండు పార్టీలు కొన్ని రాష్ట్రాల్లో ప్రధాన ప్రత్యర్థులుగా ఉన్నాయి. దీంతో ఈ అంశంపైనా విపక్షాలు చర్చించనున్నట్లు సమాచారం.

విపక్షాల భేటీకి పాట్నా వేదికగా ఎంచుకున్నందుకు ఓ కారణం ఉంది. ఈ నగరం విపక్ష రాజకీయాలకు హబ్‌గా పేరొందింది. గతం లోనూ ఇక్కడ ప్రతిపక్షాల సమావేశం జరిగింది. ఎమర్జెన్సీ తర్వాత నాటి అధికార కాంగ్రెస్ పాలనకు వ్యతిరేకంగా జయప్రకాశ్ నారాయణ్ నాయకత్వంలో ఆ భేటీ జరిగింది. అయితే ఈ సారి బిజెపికి వ్యతిరేకంగాజరుగుతున్న ఈ సమావేశంలో కాంగ్రెస్ కూడా పాల్గొంటుంది. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ నేతృత్వంలో జరిగే సమావేశానికి కాంగ్రెస్ అగ్రతనే రాహుల్‌గాంధీ, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ, తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె.స్టాలిన్, ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్, హాజరయ్యేందుకు అంగీకరించారు. ఇంకా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే, ఝార్ఖండ్‌ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్, ఎన్సీపి, శివసేన అధినేతలు శరద్‌పవార్, ఉద్ధవ్‌ఠాక్రే తదితరులు పాల్గొంటున్నారు.

ముక్కలుగా కోశాడు.. కుక్కర్‌లో ఉడికించాడు! 9లో
● శ్రద్ధావాకర్ కంటే భయానక హత్య ● ముంబయిలో ఓ శాడిస్టు ప్రియుని ఘాతుకం



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డిసిపి

## అంబాపురం నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ అరెస్ట్

### విద్యార్థినిపై అత్యాచారం చేసినట్లు నమోదు చేసిన కేసులో అరదండాలు

**విజయవాడ క్రైం,జూన్ 8,ప్రభాతవార్త:** విద్యార్థినిపై అత్యాచారం చేసినట్లుగా టు టౌన్ పోలీసులు నమోదు చేసిన కేసులో అంబాపురం, ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ బసిరెడ్డి రవీంద్రరెడ్డిని అరెస్ట్ చేసినట్లు డిసిపి వేజెండ్ల అజిత పేర్కొన్నారు. గురువారం విజయవాడ,టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ కేసు వివరాలను వెల్లడించారు. అల్లూరు సీతారామరాజు జిల్లా,యటపాక మండలం, రాఘవాపురానికి చెందిన యువతి విజయవాడ, అంబాపురం, ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో 2017 నుండి 2020 వరకు జిఎన్ఎం నర్సింగ్ కోర్సు చదివింది. ఆ సమయంలో సదరు కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రరెడ్డి తనతో అనేక సార్లు అసభ్యకరంగా ప్రవర్తించినట్లు అదే విధంగా సర్టిఫికెట్‌లను ఇవ్వనని భయపెట్టి, బలవంతంగా పలుమార్లు ≫2



గురువారం బెల్‌గ్రేడ్‌లో సెర్బియా అధ్యక్షుడు అలెగ్జాండర్ వుసిక్ రాష్ట్రపతి ముర్ముకు ఘనస్వాగతం పలికిన దృశ్యం

# ఎ-8 అవినాష్

≫ పులివెందులలో సాక్షులు ప్రభావితమైనట్లే. భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇచ్చి ఎన్ని షరతులు పెట్టినా నిరుపయోగమే. సాక్షులను,ఆధారాలను ప్రభావితం చేస్తే కేసుకు పూడ్చలేని నష్టం. దర్యాప్తుకు సహకరించానని భాస్కర్‌రెడ్డి చెప్పడం అబద్దం. కడప ఎస్పీ సమాచారం మేరకు భాస్కర్‌రెడ్డిపై గతంలో 3 కేసులు ఉన్నాయి.
పేలుడు పదార్థాల చట్టం సహ 3 కేసులు గతంలో ఉన్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో రెండు కేసులు వీగిపోగా, మరొకటి తప్పు కేసుగా తేల్చి కొట్టేశారు. కేసుల ప్రకారం భాస్కర్‌రెడ్డి నేపథ్యం ప్రశ్నార్థకంగా కనిపిస్తోంది. వివేకా హత్య కేసులో ప్రమేయాన్ని చూసినా.... భాస్కర్‌రెడ్డి నేపథ్యం ప్రశ్నార్థకమే. ఏప్రిల్ 16 నుంచి జైల్లో ఉన్నంత మాత్రాన బెయిలుకు కారణం కారాదు. దస్తగిరి విషయంలో దర్యాప్తు నిష్పక్షపాతంగానే ఉంది. దస్తగిరికి కడప కోర్టు బెయిల్ మంజూరు చేసింది. దస్తగిరి అరెస్ట్ చేసి రూ.20వేలు,ఇద్దరి పూచీ కత్తుతో బెయిల్‌పై విడుదల చేశా. రక్తం మరకలు తుడవక ముందే ఫోటోలు,వీడియో తీశారు కాబట్టి సాక్ష్యాలకు ఆటంకం లేదన్న వాదన సరికాదు. బెయిల్ సమయంలోనే సాక్ష్యాలను లోతుగా పరిశీలించడం తగదు,ప్రస్తుత దశలో సాక్ష్యాలను పరిశీలించడం ప్రాసిక్యూషన్‌కు నష్టం అని సిబిఐ వెల్లడించింది. ఇదిలా ఉండగా, వివేకానందరెడ్డి హత్య కేసులో గోప్యంగా కీలకపరిణామం చోటు చేసుకున్నట్లు తెలిసింది. ఈ కేసులో నిందితుడిగా ఉన్న కడప ఎంపీ అవినాష్ రెడ్డిని గత శనివారం (జూన్ 3,2023) అరెస్ట్ చేసి, ఆ వెంటనే విడుదల చేసినట్లు సమాచారం. మేనెల 31న హైకోర్టు ముందస్తు బెయిల్ ఆదేశాల మేరకు ఇద్దరు వ్యక్తులు, రూ.5లక్షల పూచీకత్తుపై అవినాష్ రెడ్డిని విడుదల చేసినట్లు తెలిసింది. అవినాశ్‌రెడ్డిని అరెస్ట్ చేస్తే విడుదల చేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. కోర్టు ఆదేశాల మేరకు విడుదల చేసిన సిబిఐ, వివేకా హత్యకేసులో ఇప్పుడు అవినాష్‌రెడ్డిని ఎ8గా చేర్చడం గమనార్హం. అవినాష్‌రెడ్డి అరెస్ట్‌ను సిబిఐ గోప్యంగా ఉంచడం ఈ మొత్తం ఎపిసోడ్‌లో బిగ్ ట్విస్ట్ అని పేర్కొన వచ్చు.

**భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దు: సునీత**

వైఎస్ భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇవ్వొద్దని వివేకా కుమార్తె సునీత కోరారు. ఈమేరకు సిబిఐ కోర్టులో లిఖితపూర్వక వాదనలు సమర్పించారు. వివేకా హత్య కేసు లోతుగా దర్యాప్తు జరగాల్సి ఉందని, భాస్కర్‌రెడ్డికి బెయిల్ ఇస్తే సాక్షులు,దర్యాప్తును ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలిపారు. భాస్కర్‌రెడ్డి ప్రమేయంపై పలువురు సాక్షుల వాంగ్మూలాలను ప్రస్తా వించారు. మరోవైపు వివేకాహత్య కేసులో సిబిఐ న్యాయవాదికి సాయంచేసేలా అనుమతించాలని సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై వాదనలు ముగిశాయి. తీర్పును ఈనెల 16కు సిబిఐ కోర్టు వాయిదా వేసింది.

# 'అగ్ని' జ్వాల

≫ నట్లు అధికారులు గురువారం వెల్లడించారు. ఎపిజె అబ్దుల్ కలాం ఐలాండ్ నుంచి రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డిఆర్‌డివో) బుధవారం రాత్రి ఈ ప్రయోగంనిర్వహించింది. అభివృద్ధి దశల్లో మూడుసార్లు విజయవంతంగా పరీక్షించారు. రాడార్, టెలిమెట్రీ, ఎలక్ట్రో ఆప్టికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ వంటి వాటిని విభిన్న లోకేషన్లలో అమర్చి దీన్ని ప్రయోగించారు. క్షిపణిపూర్తిస్థాయి సామర్థ్యం అందుకుందని ఈ పరీక్షతో తేలింది.

# జగనన్న ఆణిముత్యాలు

≫ న్నారు. వరుసగా నాలుగవ ఏడాది జగనన్న విద్యాకానుక కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు.విద్యాకానుకలో ఏ వస్తువులో నాణ్యత లేకుండా చూడాలన్నారు.జూన్12వ తేది నుంచి పాఠశాలలు తెరుస్తున్నందున ఆ రోజుకు విద్యాకానుక అందాలన్నారు.ఒక వారోత్సవంగా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. సిఎం జగన్ ఆదేశాల మేరకు విద్యాకానుక నాణ్యత విషయంలో అన్ని రకాల జాగ్రత్తలు తీసుకున్నామన్నారు.నాణ్యత పాటించేలా క్వాలిటీ కంట్రోల్ ఆఫ్ ఇండియాతో నిర్ధారణ పరీక్షలు జరపాలన్నారు.ఇప్పటికు 93శాతం విద్యాకానుక వస్తువులను నిర్దేశిత కేంద్రాల్లో పంపిణీకి సిద్ధం చేసినట్లు తెలిపారు. సిఎం ఆదేశాలకు మేరకు పుస్తకాలన్నింటికి కుడా సిద్ధం చేసామని అధికారులు సిఎం జగన్‌కు తెలిపారు.మొదటి దశ నాడు,నేడు పూర్తి చేసుకున్న పాఠశాలల్లో ఆరో తరగతి పైబడిన తరగతుల్లో ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఏర్పాటుపైన సిఎం జగన్ సమీక్ష నిర్వహించారు.ప్యానెల్స్ వినియోగంపై టీచర్లకు శిక్షణ కార్యక్రమాలపైన సిఎం జగన్ ఆరా తీసారు.ఫ్యానెల్స్ వినియోగంపై టీచర్లకు శిక్షణ కార్యక్రమాలపై సిఎం జగన్ అధికారులను ఆరా తీసారు. ప్యానెల్స్ ఎలా వినియోగించాలన్న అంశంపై వీడియో కంటెంట్ టీచర్లుకు పంపించాలని సిఎం జగన్ అన్నారు. కంపెనీల ప్రతినిధులు ఇంజినీరింగ్ కాలేజీల్లో ఫ్యాకల్టీలకు శిక్షణ ఇస్తారని,వీరి ద్వారా టీచర్లుకు శిక్షణ ఇస్తామని అధికారులు సీఎం జగన్ తెలిపారు.ఐఎఫ్‌పీలతో పాటు స్మార్ట్ టీవీల వినియోగం, ట్యాబులు,బైజూస్ యాప్‌పైనా టీచర్లుకు శిక్షణకు అందిస్తామన్నారు. నాడు,నేడు రెండో దశ కింద చేపట్టిన పనుల ప్రగతిని సిఎం జగన్ ఈ సమావేశంలో సమీక్షించారు. నాడు,నేడు రెండో దశ కింద ఇప్పటికే రూ.3,287.08 కోట్లు ఖర్చు చేసామని అధికారులు వెల్లడించారు.22,224 స్కూళ్లలో రెండో దశ నాడు,నేడు పనుల జరుగుతాయన్నారు. డిసెంబరు నాటికి నాడు,నేడు రెండో దశ పనులు పూర్తవుతాయని తెలిపారు.నాడు,నేడు కింద పనులు పూర్తి చేసుకున్న స్కూళ్లలో అదే సమయానికి ట్యాబులు పంపిణీతో పాటు,ఐఎఫ్‌బీ ప్యానెల్స్ ఏర్పాటు కావాలని సీఎం జగన్ అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా 44,392 ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలల్లోని 37,63,698 మంది విద్యార్థులకు లబ్ది చేకూరుతుంది. ఏటా గోరుముద్ద అనే మధ్యాహ్నం భోజనంలో రాగి జావ ఇవ్వడం వలన ప్రభుత్వంపై రూ.86 కోట్లు అదనపు భారం పడుతుంది. రాగి జావ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ముందు వర్చువల్ విధానంలో రాష్ట్ర వ్యాప్తం మంత్రులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్లుతో,పాఠశాలలవ విద్యార్థులతో మాట్లాడారు.తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పిల్లలకు సదుపాయాలు కల్పించడం సహా మేధో వికాసం పెంచడంపై ప్రత్యక దృష్టి పెట్టినట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండలంలో కనీసం రెండు జూనియర్ కళాశాలలు ఏర్పాటు చేస్తామన్నారు.ఇందులోఒక్కటి కచ్చితంగా మహిళా కళాశాలగా ఉంటుందన్నారు.విద్యా దీవెన ద్వారా 24,75లక్షల మంది లబ్దిదారులకు రూ.9,249 కోట్లు చెల్లించామన్నారు. హస్టల్,మెస్ చార్జీల కోసం రూ.20వేలు చెల్లిస్తున్నామన్నారు.ఈ పథకం కింద 18.77 లక్షల మంది విద్యార్థులకు రూ.3,366కోట్లు పంపిణీ చేసామన్నారు పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని సూచిస్తున్నారు.అలా చేయడం వలన ఆయా పాఠ్యంశాలపై మీద గట్టిపట్టున్న ఉపాధ్యాయుల సేవలను సమర్థంగా వినియోగించుకోవాలని అధికారులను ఆదేశిస్తున్నారు.ఉపాధ్యాయుల్లో అపార ప్రతిభ ఉంటుందని.ఆ ప్రతిభను వ్యక్తికరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు.విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు నైపుణ్యం ఉన్న టీచర్లతో బోధనకే నూతన విద్యా విధానమని ముఖ్యమంత్రి తెలిపారు. నూతన విద్యా విధానంలో ఒక స్కూలు మూసేయకూడదన్నారు.ఒక్క టీచర్‌ను కూడా తొలగించకూడదని అధికారులకు స్పష్టం చేశారు. విద్యారంగంలో సమూల మార్పులతోనే పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయఫ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ జవహర్‌రెడ్డి, విద్యాశాఖ సలహాదారు ఆలూరు సాంబిరెడ్డి, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్, పాఠశాల విద్యా కమిషనర్ ఎంవి శేషగిరిబాబు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కేరళను తాకిన రుతుపవనాలు

≫ ప్రవేశించాయి. దక్షిణ అరేబియా సముద్రం మీదుగా పడమటి గాలులు కొనసాగుతున్నాయి. అంతకుముందు పశ్చిమ గాలుల లోతులో పెరుగుదల, ఆగ్నేయ అరేబియా సముద్రం, లక్షద్వీప్, కేరళ తీర ప్రాంతాలపై మేఘావృతం ఉధృతం కావడం వంటి పరిణామాలు కనిపించాయి. తెలంగాణలో మూడు రోజుల పాటు అక్కడక్కడ ఉరుములు మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవొచ్చని తెలిపింది వాతావరణ శాఖ. అయితే గురు, శుక్రవారాల్లో ఆదిలాబాద్, కొమరంభీం, మంచిర్యాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఎపికి ఉపశమనం కాస్త ఆలస్యం కావొచ్చని అంచనా వేస్తోంది.



గురువారం హజ్‌యాత్రికులతో కలిసి మాట్లాడుతున్న సిఎం జగన్

# హజ్ యాత్రికులతో కలిసి సిఎం జగన్ ప్రార్థనలు

**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని సిఎం జగన్ తెలిపారు.హజ్ యాత్రికుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు.వారికి ప్రభుత్వం ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు, గురువారం సాయంత్రం గుంటూరుజిల్లా పెదకాకాని మండలం నంబూరులో ఏర్పాటు చేసిన హజ్ యాత్రికులు శిబిరానికి సీఎం జగన్ వెళ్ళారు.అక్కడ నుంచి హజ్‌యాత్ర బృందం బయలుదేరనున్న సమయంలో సిఎం జగన్ వారిని కలిసారు.వారితో కలిసి ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. హజ్ యాత్రికులు తొలిసారిగా నంబూరు శిబిరం నుంచి బృందంగా బయలుదేరుతున్నారు. వారితో కలిసి ప్రార్థనలు చేసిన అనంతరం సిఎం జగన్ మాట్లాడుతూ రాష్ట్రం తరపున హజ్ యాత్రికులకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రం ప్రభుత్వ ప్రజాభ్యున్నతి,సంక్షేమ కార్యక్రమాల గురించి, ప్రజలందరికి మంచి జరగాలని కోరుకుంటున్నానని సిఎం జగన్ తెలిపారు. హజ్ యాత్రలో మీకు ప్రభుత్వం తరుపున పూర్తి సహకారం ఉంటుందన్నారు.హజ్ యాత్రలో ఇబ్బంది తలెత్తకుండా కమిటీని పంపిస్తున్నామని తెలిపారు.హజ్ యాత్రికులకు ఏ సమస్య వచ్చినా అంజాద్ బాషా చూసుకుంటున్నారన్నారు.తనతో పాటు, అంజాద్‌పాషా, అధికారులు మీకు అందుబాటులో ఉంటారని సీఎం జగన్ హజ్ యాత్రికులకు సీఎం జగన్ భరోసా ఇచ్చారు.సీఎం జగన్ ముస్లిం మైనార్టీలకు ఇస్తున్న సహకారం పట్ల డిప్యూటీ సీఎం అంజాద్ బాషా ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

# ప్రిన్సిపాల్ అరెస్ట్

≫ తనతో లైంగికదాడికి పాల్పడ్డాడని, మూడు సార్లు గర్భ నిరోధక మాత్రలతో గర్భస్రావం చేయించాడని, అనంతరం అనారోగ్య సమస్యల వలన జిఎన్‌ఎం నర్సింగ్ ట్రైనింగ్ చేయలేక స్వగ్రామం వెళ్లిపోయానని, ఈ నెల5న ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్ర రెడ్డి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తిస్తు న్నాడని న్యూస్ ఛానెల్స్‌రాగా సదరు యువతి టు టౌన్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదుచేసింది. ఫిర్యాదుపై ఫోక్సో చట్టంతో పాటు ఎస్‌సి ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టం,తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేసినట్లు ఆమె వివరించారు. సదరు సంఘటనపై నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని, తన పర్యవేక్షణలో పశ్చిమ ఎసిపి డాక్టర్ కె.హనుమంతరావు, టు టౌన్‌సిఐ ఎ.సుబ్రహ్మణ్యం,వారి సిబ్బందితో సదరు ఘటనపై విచారించి, నిందితు డైన ఫణి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ రవీందర్‌రెడ్డిని గురువారం అరెస్ట్ చేసినట్లు ఆమె తెలిపారు.

# మాగుంట రాఘవ్‌కు బెయిల్... సుప్రీంకు ఈడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్8:** ఢిల్లీ మద్యం కేసులో నిందితుడిగా ఉన్న మాగుంట రాఘవ్‌కు బెయిల్ మంజూరు చేయడంపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ట్రయల్ కోర్టు బెయిల్ పిటీషన్‌ను తిరస్కరిస్తే ఢిల్లీ హైకోర్టు 15 రోజుల మధ్యంతర బెయిల్ ఇచ్చిందని కోర్టు దృష్టికి అదనపు సొలిసిటర్ జనరల్(ఏఎస్‌జీ) తీసుకొచ్చారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ దాఖలైన పిటీషన్‌పై వెంటనే విచారణ చేపట్టి స్టే ఇవ్వాలని ఏఎస్‌జీ కోరారు. ఈడీ దాఖలు చేసిన పిటీషన్‌పై శుక్రవారం విచారణ చేపడతామని జస్టిస్ అనిరుద్ధబోస్, జస్టిస్ రమేశ్ బిందాల్‌తో కూడిన వెకేషన్ బెంచ్ తెలిపింది. మాగుంట రాఘవకు 15రోజుల మధ్యంతర బెయిల్ మంజూరు చేస్తూ బుధవారం ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.

| SINGAM KUIL VIOLET THURSDAY DrawDate on:08/06/23 | |
|---|---|
| DAY - SINGAM SERIES Dr No:190 | DAY - KUIL SERIES Dr No:190 |
| 1st Prize Rs.100000/- 687593 | 1st Prize Rs.100000/- 168530 |
| 2nd Prize Rs.7000/- 79209 | 2nd Prize Rs.7000/- 27913 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15609 43430 43789 45997 61457 | 00068 03620 07000 30132 39574 |
| 64758 76845 84326 91150 92656 | 43829 53204 72094 83834 89692 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1986 2237 2352 3274 5631 7533 7774 | 0070 2641 3230 3813 5206 5256 5774 |
| 7800 8104 9113 | 6081 6281 8705 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0139 0709 2143 2443 2642 3036 7139 | 0855 1718 3048 3154 5057 5528 6601 |
| 7653 7874 8305 | 7748 9594 9956 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0012 1978 3828 5252 6194 7453 8886 | 0076 1348 2440 4696 5976 7318 8484 |
| 0263 2035 3973 5290 6217 7470 9019 | 0147 1350 2626 4841 6004 7326 8498 |
| 0408 2177 3987 5295 6334 7512 9118 | 0293 1361 3015 5118 6200 7463 8607 |
| 0463 2240 4144 5367 6398 7591 9152 | 0428 1392 3096 5219 6251 7609 8820 |
| 0567 2345 4220 5368 6431 7608 9256 | 0444 1450 3162 5244 6292 7803 8916 |
| 0796 2408 4274 5565 6453 7709 9446 | 0472 1477 3247 5261 6348 7834 9030 |
| 0814 2672 4533 5570 6495 7935 9577 | 0556 1527 3347 5266 6362 7954 9184 |
| 0819 2946 4576 5588 6566 8066 9682 | 0582 1554 3492 5327 6371 7964 9430 |
| 0825 3021 4602 5603 6671 8162 9711 | 0727 1682 3525 5359 6376 7966 9501 |
| 1220 3323 4765 5630 6706 8339 9792 | 0783 1780 3794 5496 6430 7972 9746 |
| 1376 3440 5006 5641 6770 8446 | 0849 1886 4009 5579 6437 8146 |
| 1445 3485 5031 5752 6885 8620 | 1047 2027 4451 5595 6679 8169 |
| 1694 3563 5047 5861 6990 8661 | 1061 2183 4474 5796 6879 8221 |
| 1720 3646 5098 6088 7019 8761 | 1334 2290 4664 5884 6917 8301 |
| 1739 3740 5127 6142 7039 8870 | 1339 2336 4681 5925 7028 8338 |

| ROSA DEAR PLATINUM THURSDAY DrawDate on:08/06/23 | |
|---|---|
| DAY - ROSA SERIES Dr No:190 | DAY - DEAR SERIES Dr No:190 |
| 1st Prize Rs.100000/- 858644 | 1st Prize Rs.100000/- 665525 |
| 2nd Prize Rs.7000/- 05829 | 2nd Prize Rs.7000/- 08880 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01595 12332 13477 24786 50325 | 02406 14489 22860 31148 43079 |
| 54361 80837 85440 87154 93284 | 51303 59701 80141 81618 94787 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0274 2549 3101 3210 4504 4761 6435 | 0799 1003 1318 1923 2773 2889 5839 |
| 6535 7238 9846 | 8454 8815 9332 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0344 1915 2782 3725 4207 4582 4686 | 0084 0378 2076 2661 2969 7034 7639 |
| 7274 8478 9549 | 8313 8514 8733 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0078 0945 2318 4434 5369 7309 8646 | 0109 1491 2086 3354 5151 7350 8912 |
| 0081 1098 2616 4435 5546 7510 8783 | 0197 1544 2162 3492 5183 7518 9001 |
| 0090 1360 2784 4562 5704 7526 8911 | 0253 1628 2171 3574 5222 7529 9192 |
| 0222 1365 2901 4567 5739 7556 9090 | 0255 1667 2196 3628 5392 7589 9266 |
| 0267 1376 2924 4614 6117 7772 9333 | 0325 1688 2203 3931 5956 7626 9375 |
| 0476 1466 3282 4650 6144 7824 9376 | 0417 1727 2483 4029 6166 7627 9575 |
| 0506 1481 3481 4714 6183 7930 9406 | 0538 1759 2488 4106 6223 7657 9631 |
| 0556 1681 3684 4763 6199 8124 9608 | 0615 1770 2735 4180 6227 7738 9742 |
| 0615 1686 3736 4916 6307 8213 9773 | 0638 1782 2769 4246 6287 7864 9743 |
| 0655 1806 3821 4970 6322 8236 9784 | 0729 1823 2834 4346 6342 7900 9864 |
| 0687 1890 4021 4991 6579 8304 | 0746 1836 2985 4483 6467 7920 |
| 0754 1964 4260 5197 6606 8306 | 0920 1843 3033 4531 7015 8051 |
| 0757 2048 4305 5281 6855 8401 | 0978 1892 3081 4590 7225 8415 |
| 0913 2060 4364 5296 6988 8490 | 1052 1987 3091 4741 7237 8420 |
| 0924 2301 4407 5336 7127 8541 | 1277 2072 3127 5049 7274 8716 |

| THANGAM VAIRAM GAME THURSDAY DrawDate on:08/06/23 | |
|---|---|
| DAY - THANGAM SERIES Dr No:190 | DAY - VAIRAM SERIES Dr No:49 |
| 1st Prize Rs.100000/- 194276 | 1st Prize Rs.50000/- 469687 |
| 2nd Prize Rs.7000/- 17587 | 2nd Prize Rs.7000/- 38157 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 15666 20098 21180 26394 27735 | 06617 09482 36144 46266 47174 |
| 45457 60409 65250 79083 98594 | 47392 54357 54693 83133 96826 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0992 1016 1924 4362 4691 5235 5355 | 0228 1723 3716 4958 5364 6360 7724 |
| 6087 6267 7708 | 7866 8617 8914 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2105 3577 3742 4578 4730 5238 5282 | 0198 0447 1284 1720 2557 3777 4700 |
| 5649 6351 8897 | 4962 6813 9897 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0005 1621 3780 5187 6212 7385 8869 | 0033 1454 4056 5631 7177 8390 9477 |
| 0146 1669 3791 5190 6324 7616 8957 | 0274 2000 4084 5672 7199 8394 9493 |
| 0180 1810 4070 5221 6695 7789 8993 | 0294 2283 4085 5722 7457 8396 9596 |
| 0389 2318 4136 5421 6768 7791 9154 | 0305 2298 4118 5792 7543 8405 9612 |
| 0485 2365 4161 5429 6886 7802 9250 | 0325 2390 4475 5869 7594 8414 9621 |
| 0507 2485 4254 5436 6889 7851 9334 | 0361 2590 4521 5881 7794 8446 9622 |
| 0680 2650 4284 5483 6894 7871 9393 | 0372 3062 4645 5888 7879 8601 9631 |
| 0720 2705 4365 5487 6921 7886 9618 | 0460 3096 4739 6265 7892 8631 9661 |
| 0963 2834 4497 5576 6925 8062 9748 | 0497 3102 4812 6356 7943 8790 9869 |
| 1050 3105 4581 5688 7005 8088 9959 | 0521 3372 4929 6427 7972 8844 9972 |
| 1252 3238 4600 5967 7012 8172 | 0628 3612 5312 6483 8030 8925 |
| 1331 3269 4864 5992 7134 8370 | 0854 3673 5315 6588 8108 8987 |
| 1357 3355 4880 6086 7214 8523 | 0938 3842 5440 6596 8133 9224 |
| 1492 3371 4902 6134 7254 8688 | 1227 3949 5491 6654 8218 9277 |
| 1545 3532 5050 6174 7368 8817 | 1236 4007 5504 6672 8296 9437 |

| NALLANERAM MANI GAME THURSDAY DrawDate on:08/06/23 | |
|---|---|
| DAY - NALLANERAM SERIES Dr No:190 | DAY - MANI SERIES Dr No:49 |
| 1st Prize Rs.50000/- 213145 | 1st Prize Rs.50000/- 786988 |
| 2nd Prize Rs.7000/- 93812 | 2nd Prize Rs.7000/- 54388 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 28533 31677 47777 58138 61182 | 01460 04263 18563 26289 26604 |
| 72331 80425 95160 95598 97715 | 55610 61118 68483 83168 83172 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1418 2310 2666 3696 3871 4159 4638 | 0635 0703 0970 4123 5049 5608 6086 |
| 5549 5854 9440 | 6244 6421 7309 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0156 0723 1419 2172 3221 4513 4842 | 0276 0826 3244 4328 4498 4518 6393 |
| 5121 6361 9180 | 7194 7917 9032 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0044 2522 3461 4552 6263 7423 8940 | 0000 1090 3206 4910 6678 7999 9305 |
| 0358 2806 3484 4614 6292 7436 9098 | 0053 1774 3248 5118 6829 8025 9337 |
| 0665 2877 3537 4654 6305 7724 9215 | 0098 1874 3384 5247 6911 8224 9425 |
| 0767 2903 3699 4731 6401 7752 9356 | 0129 1926 3514 5265 6922 8297 9625 |
| 0818 2954 3739 4892 6418 7984 9420 | 0162 2353 3608 5327 7132 8309 9638 |
| 1100 3015 3760 4976 6508 8042 9586 | 0192 2422 3784 5678 7200 8625 9790 |
| 1125 3077 3809 5146 6542 8044 9717 | 0318 2438 3901 5710 7372 8737 9797 |
| 1256 3096 3839 5663 6568 8060 9823 | 0331 2487 4051 5802 7499 8892 9828 |
| 1396 3226 3866 5770 6610 8284 9922 | 0337 2489 4225 5828 7504 8895 9879 |
| 1786 3245 3991 5794 6634 8301 9968 | 0419 2490 4271 5983 7584 8980 9984 |
| 2015 3295 4100 5998 6676 8536 | 0437 2513 4386 6004 7770 9013 |
| 2139 3357 4121 6008 6693 8545 | 0529 2676 4459 6007 7916 9131 |
| 2292 3368 4243 6021 6827 8807 | 0758 2679 4479 6211 7926 9186 |
| 2302 3384 4324 6251 6961 8893 | 0833 2806 4542 6215 7928 9203 |
| 2307 3443 4368 6257 7371 8926 | 1016 3186 4604 6269 7958 9304 |

| KUMARAN VISHNU FIRE THURSDAY DrawDate on:08/06/23 | |
|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:190 | DAY - VISHNU SERIES Dr No:190 |
| 1st Prize Rs.50000/- 946207 | 1st Prize Rs.50000/- 373501 |
| 2nd Prize Rs.7000/- 26134 | 2nd Prize Rs.7000/- 65739 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 05883 06675 27536 29567 34884 | 09613 12943 31521 52512 58273 |
| 36799 38502 53762 91014 94997 | 78918 82002 83873 95435 98509 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0036 0959 1215 2473 2867 3050 3316 | 0047 1276 2372 2477 3980 5404 6832 |
| 3571 4132 8155 | 8131 8424 9223 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1936 3315 3514 5387 5573 5585 6736 | 0418 0428 0785 2274 2994 4230 5360 |
| 7098 7719 8660 | 8145 8886 9944 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0094 1095 3714 4947 6236 7693 8515 | 0041 1875 3263 4784 6647 7657 8930 |
| 0119 1169 3895 5117 6269 7762 8543 | 0078 1899 3447 5121 6669 7712 8950 |
| 0148 1307 3916 5123 6286 7795 8859 | 0391 1927 3477 5359 6837 7867 9030 |
| 0245 1329 4022 5219 6288 7927 8969 | 0484 1964 3522 5385 6872 7951 9049 |
| 0316 1905 4048 5226 6567 7952 9118 | 0706 2068 3596 5394 6924 8033 9306 |
| 0444 2182 4066 5396 6791 8013 9169 | 0867 2078 3753 5611 7036 8075 9329 |
| 0654 2311 4142 5566 6897 8033 9177 | 0989 2376 3894 5712 7042 8078 9589 |
| 0714 2382 4149 5682 6914 8130 9527 | 1096 2725 3904 5863 7148 8165 9746 |
| 0852 2487 4290 5687 7065 8152 9663 | 1114 2796 3939 5949 7240 8225 9835 |
| 0891 2894 4296 5827 7084 8167 9927 | 1126 2801 3989 6077 7333 8297 9994 |
| 0904 2909 4375 5963 7088 8339 | 1177 2876 4095 6080 7441 8498 |
| 0982 3087 4408 5966 7180 8349 | 1335 2917 4164 6178 7443 8534 |
| 1019 3138 4417 6086 7303 8399 | 1446 3051 4505 6419 7458 8800 |
| 1021 3363 4759 6145 7557 8500 | 1686 3136 4632 6454 7589 8829 |
| 1022 3413 4921 6176 7564 8503 | 1751 3180 4652 6633 7599 8879 |

| SWARNALAXMI LION SILVER THURSDAY DrawDate on:08/06/23 | |
|---|---|
| SWARNALAXMI SERIES Dr No:190 | DAY - LION SERIES Dr No:49 |
| 1st Prize Rs.50000/- 351327 | 1st Prize Rs.50000/- 948563 |
| 2nd Prize Rs.7000/- 73841 | 2nd Prize Rs.7000/- 61108 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 16679 27213 27802 38508 49649 | 15829 26617 37369 48802 59429 |
| 51767 62211 73500 84504 84964 | 61624 72489 83452 83710 94517 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1708 2118 3696 3819 4062 6852 7116 | 0515 2155 2538 4346 5006 6496 6753 |
| 8298 8480 8750 | 8268 8880 9093 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1838 4815 5465 5664 6202 6556 7164 | 3091 3724 5331 5633 6640 6716 7367 |
| 8789 8999 9389 | 7518 7592 8475 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0025 1727 3391 4448 5868 7437 8915 | 0055 1489 2754 3918 5578 7376 8994 |
| 0209 1818 3404 4753 6011 7449 9084 | 0056 1571 2799 4045 5761 7563 9164 |
| 0270 1926 3532 4807 6128 7537 9102 | 0059 1584 2800 4048 5814 7572 9216 |
| 0442 2012 3541 4975 6219 7673 9281 | 0083 1672 2896 4380 5816 8225 9426 |
| 0472 2028 3606 5012 6231 7736 9331 | 0193 1697 2961 4490 5914 8319 9508 |
| 0535 2070 3828 5064 6242 7790 9642 | 0205 1704 3093 4509 6093 8378 9658 |
| 0562 2080 3858 5295 6365 7795 9648 | 0367 1737 3287 4545 6213 8428 9719 |
| 0599 2109 3876 5315 6401 7838 9674 | 0421 1739 3346 4596 6573 8533 9863 |
| 0845 2302 3877 5363 6712 7936 9778 | 0485 1749 3419 4600 6593 8544 9875 |
| 0970 2438 3895 5439 6805 8002 9875 | 0722 1819 3499 4683 6976 8568 9897 |
| 1111 2470 3935 5587 7078 8431 | 1092 1853 3526 4738 6977 8577 |
| 1458 2547 3984 5606 7141 8490 | 1241 1889 3827 5039 7052 8611 |
| 1511 2728 4001 5818 7226 8590 | 1300 2054 3833 5101 7168 8667 |
| 1686 2841 4193 5823 7260 8666 | 1351 2149 3889 5215 7268 8704 |
| 1705 2886 4358 5866 7262 8701 | 1415 2160 3891 5372 7361 8874 |

# చెత్త సేకరణలో ఇ-ఆటోలు

≫ సంఘాల్లో చెత్త సేకరణకు పర్యావరణ హితంగా ఉండే విద్యుత్తు ఆటోలు(ఈ- ఆటోలను) ప్రభుత్వం ప్రవేశపెట్టింది.ఒక్కొక్కటి రూ.4.10 లక్షల విలువైన 516 ఈ-ఆటోలను మొత్తంగా రూ.21.18కోట్లు వ్యయంతో కొనుగోలు చేసారు. దీని వలన చెత్తసేకరణ సులభతరం కావడంతో మున్సిపాలిటీలో పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి.ఇది మున్సిపాలిటీలపై పెద్దగా ఇంధన భారం పడకుండా నియంత్రిస్తుంది. గురువారం తాడేపల్లిలోని తన కార్యాలయం వద్ద సిఎం జగన్ ఈ ఆటోలను క్లాప్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. వీటిని 36 మున్సిపాలిటీలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ఆయన ఆరంభించారు.ఈ సందర్భంగా సిఎం జగన్ మాట్లాడుతూ "ఈ- ఆటోల " డ్రైవర్లుగా మహిళలకు ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు సాధికారతను కల్పించడం కోసం ఈ-ఆటోల బాధ్యత అప్పగించిందన్నారు.79 యుఎల్‌బీలలోని గృహాలనుండి వేరు చేయబడి వ్యర్థాల సేకరణ కోసం గ్రేడ్-11 , దిగువ గ్రేడ్ యుఎల్‌బిల్లో ఈ-ఆటోలను సరఫరా చేయాలనే నిర్ణయం చేసామన్నారు. వినియోగదారుల చార్జీ నుంచి డీజిల్ / సీఎన్‌జి ఆటోల నిర్వహణ, నిర్వహణ ఖర్చులను భరించలేని, బలహీనమైన ఆర్థికస్థితిని కలిగివున్న యుఎల్‌బిలు ఈ- ఆటోలను అమలు చేయడానికి ప్రతిపాదించబడినట్లు తెలిపారు.జగనన్న స్వచ్ఛ సంకల్పంలో భాగంగా ఇప్పటికే రూ.72కోట్లతో 123 మున్సిపాలిటీల్లోను 40లక్షల కుటుంబాలకు తడి, పొడి, హానికర వ్యర్థాల సేకరణకు నీలం,ఆకుపచ్చ,ఎరుపు రంగుల్లోని 120లక్షల చెత్తబుట్టలను ప్రభుత్వం పంపిణీ చేసింది. గ్రేడ్-1 ఆపై మున్సిపాలిటీల్లో చెత్త సేకరణకు 2,525 పెట్రోల్, డీజిల్,సీఎన్జీ గార్బేజ్ టిప్పర్లును వినియోగిస్తోంది. గుంటూరు, విశాఖపట్టణంలో వేస్టు టు ఏనర్జీ ప్రాజెక్టులను ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా చెత్త సేకరణ కార్యక్రమంలో భాగంగా వినియోగించే ఆటోమేటిక్ ట్రక్కుల్లో ప్రతి దానికి జీపీఎస్, ప్రాసెసింగ్ చేసేలా ఏర్పాట్లు ఉంటాయన్నారు.ప్రతి వీధి చివరల్లో తడి,పొడి చెత్తను ప్రాసెసింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్యం, పరిశుభ్రతపై దృష్టి పెట్టాలన్నారు. ఇందులో భాగంగా రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు వీలుగా క్లీన్ ఆంధ్రప్రదేశ్ (క్లాప్) కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఇంటింటికి వెళ్లి చెత్తను సేకరించే కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలన్నారు.అందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా వార్డుకు రెండు చొప్పున, రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే 8వేల ఆటోమెటిక్ ట్రక్కులను అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు.
రాష్ట్రమంతటా వ్యర్ధ జలాల శుద్ధికోసం ట్రీట్‌మెంటు ప్లాంట్లును ఏర్పాటు చేస్తామన్నారు. ప్రాధాన్యతా క్రమంలో విశాఖ నగరాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. క్లాప్ కార్యక్రమాన్ని అమలు చేసే విషయంలో గ్రామీణ, పట్టణాభివృద్ధి శాఖల అధికారులు నిరంతర పర్యవేక్షణలో కలిగుండాలన్నారు. గ్రామాలు. పట్టణాల్లో శానిటేషన్,క్లోరినేషన్ సక్రమంగా జరగాల్సివుందన్నారు. తరుణ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలన్నారు. క్లాప్ కార్యక్రమానికి సంబంధించి మనం రూపొందించుకున్న కార్యక్రమం కార్యచరణ విషయంలో కచితత్వం ఉండాలన్నారు.కార్యక్రమం అమలులో చిత్తశుద్ధిలోపించకూడదన్నారు. ఇందుకు సంబంధించి ఎప్పటికప్పుడు అప్డేట్ నివేదికలుండాలన్నారు. వాటిని అనుసరించి అన్ని విధాలుగా ఆలోచించి కార్యచరణను చేపట్టాలన్నారు. ప్రతి గ్రామం.పట్టణం,నగరం ఆకర్షణీయంగా ఉండే విధంగా చర్యలుండాలన్నారు.
మంచినీటి సరఫరా విషయంలో ప్రత్యేక శ్రద్ధను చేపట్టాలన్నారు.చెత్త లేకుండా గ్రామాలను, పట్టణాలు, నగరాలను తీర్చిదిద్దడం వలన స్వచ్ఛతతో కూడిన వాతావరణం ఎర్పడుతుందన్నారు. దీనివలన ఆరోగ్యభద్రత లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక, పట్టణాభివృద్ధిశాఖా మంత్రి ఆదిమూలపు సురేష్,రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాద్‌రావు,మంత్రి ఉషాశ్రీచరణ్, పురపాలక పట్టణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీలక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**శంఖవరం, జూన్8, (ప్రభాతవార్త):** విశాఖ జిల్లా పాయకరావుపేట మండలం కొత్త ముసలయ్య పేట వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలం శ్రీరాంపురంకు చెందిన ముగ్గురు మోటారు సైకిల్‌పై ఒంటి మామిడి నుండి శ్రీరాంపురం వెళ్తుండగా ముసలయ్య పేట వద్ద ట్రాక్టర్ ఢీకొట్టడంతో సంఘటన స్థలంలో ఇద్దరు మృతి చెందారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారని తెలిపారు. ముగ్గురు యువకులు కాకినాడ జిల్లా వాసులు కావడంతో ప్రమాద సంఘటన విషయం తెలిసిన వెంటనే శ్రీరాంపురం గ్రామస్థులు శోక సంద్రంలో మునిగారు.

**ప్రకాశం జిల్లాలో మరో ముగ్గురు మృతి**

ప్రకాశం జిల్లా టంగుటూరు మండలంలోని మర్లపాడు వెళ్లే రహదారిలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామానికి చెందిన బందిల కోటిరత్నం(35) అనే మహిళ, బందిల ప్రవీణ్ కుమార్(16), ఎం.నిడమానూరుకు చెందిన మేలం దిలీప్‌కుమార్(22)లు మోటారు సైకిల్‌పై వస్తుండగా ఎదురెదురుగా వచ్చే మోటారు సైకిల్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని ఎస్సై ఖాదర్ భాషా పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

## వారం - వర్జ్యం

**9-6-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
షష్ఠి రా.08-12; ధనిష్ఠ రా.09-10
వర్జ్యం తె.03-53 ల 05-22
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** తీర్థ యాత్రలు చేస్తారు. ముఖ్యమైన పనులు పూర్తి చేస్తారు.

**మిథునం:** విద్యార్థులకు విజయం. పేరు ప్రతిష్ఠలు లభిస్తాయి.

**కర్కాటకం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి అవుతాయి.

**సింహం:** వ్యాపారులకు యథాతథం. రుణాలు చేయాల్సి వస్తుంది.

**కన్య:** అకారణంగా ఆందోళన చెందుతారు. కోర్టు వ్యవహారాలు సానుకూలం.

**తుల:** వ్యాపారులకు పోటీ అధికం. వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది.

**వృశ్చికం:** వాహన యోగం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**ధనుస్సు:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని దృఢ నిశ్చయం చేసుకుంటారు.

**మకరం:** ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. చిరు వ్యాపారులకు బాగుంటుంది.

**కుంభం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. శుభ వార్తలు వింటారు.

**మీనం:** మిత్రులతో మనస్పర్థలకు ఆస్కారం. వివాదాలకు దూరంగా వుండండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# తిరుమలలో టిటిడి ముందు చూపు!



## ఎండిన చెట్లు, శిధిలావస్థ భవనాలపై దృష్టి

### యుద్ధప్రాతిపదికన తొలగింపునకు చర్యలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుపతిలో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని గోవింద రాజస్వామి ఆలయంలో వారంరోజుల క్రిందట ఈదురుగాలులు, వర్షానికి వందేళ్ల భారీ రావిచెట్టు కూలి ఒకరు మృతి చెందడం, మరో నలుగురు భక్తులు క్షతగాత్రులు కావడంతో టిటిడి భక్తుల సంచారం ఉండే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించింది. టిటిడికి అనుబంధంగా ఉన్న ఆలయాలు పరిసరాలతోబాటు టిటిడి కార్యాలయాల వద్ద పురాతన చెట్లు, శిధిలావస్థకు చేరిన భవనాలపై కన్నేసింది. ఎక్కడైనా కూలేందుకు సిద్ధంగా ఉన్న చెట్లను తొలగించాలని ఇప్పటికే టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సంబంధిత ఇంజనీరింగ్ విభాగం, టిటిడి అటవీవిభాగాన్ని ఆదేశించారు. తిరుమలలో పలుప్రాంతాల్లో నిత్యం భక్తులు పెద్దసంఖ్యలో వేచివుండటం, కదలికలు ఉంటాయి. ఆయా చోట్ల ఏదేని పురాతన వృక్షాలు ఉన్నాయా? శిథిలావస్థకు చేరిన పాత భవనాలు ఉంటే వాటిని తొలగించడం లేదా వాటి మనుగడ పరిస్థితిని అధ్యయనం చేసి తొలగించేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపధ్యంలో తిరుమలలో రాంభగీచా అతిధిగృహాల ప్రాంతం, లేపాక్షి కూడలి, సప్తగిరి విశ్రాంతి భవనం, పద్మావతి విచారణ కార్యాలయం ప్రాంతం, ఎంబిసి, నారాయణగిరి ఉద్యానవనాలు, మేదరమిట్ట, పాపవినాశనం తదితర ప్రాంతాల్లో పెద్దసంఖ్యలో చెట్లు ఉన్నాయి.

కొండపై దాదాపు యాభై ఏళ్లపైబడిన వృక్షాలు ఎక్కువ గానే ఉన్నాయనేది సమాచారం. ప్రతి ఏడాది ఎండిన చెట్లను తొలగించడం, చెట్ల కొమ్మలను నరికివేయడం వంటి పనులు చేస్తుంటారు. అయితే మళ్లీ వాటి స్థానంలో కొత్తవి వస్తుంటాయి. ఇప్పుడు వర్షాకాలం మొదలుకానుండటంతో బాటు నైరుతిరుతుపవనాలు చురుగ్గా కదులుతూ తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలకు ఎఫెక్ట్‌గా మారనుండటంతో కలియుగ వైకుంఠం తిరుమలలో ముందుజాగ్రత్తగా టిటిడి అధికారులు కొన్ని చర్యలు తీసుకుంటున్నారు. నిత్యం భక్తుల సంచారం ఉండే, ఉచిత బస్సుల కోసం, బస్సుల కోసం వేచిఉండే అనేక కూడళ్ల వద్ద భారీ చెట్లను తొలగించే పనిలో నిమగ్నమయ్యారు.

తిరుమలలో లేపాక్షి కూడలి ప్రాంతం వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లకు చేరుకునే ప్రధాన మార్గం, ఇక్కడ 24గంటలూ భక్తులు భారీగానే వేచివుంటారు. ఇక్కడ ఉన్న పురాతన చెట్టు ప్రమాదకరమని భావించిన టిటిడి అటవీశాఖ గురువారం ఉదయం పూర్తిగా తొలగించే పనులు చేపట్టింది. అలాగే ఎస్ఎంసి కూడలి వద్ద, ఎస్ఎంసి కూడలి నుంచి సుపథం మార్గం, వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌కు వెళ్లే మార్గాల్లో పురాతన వృక్షాలు ఉన్నట్లు గుర్తించారు. వీటిని యుద్ధప్రాతిపదికన తొలగించే పనులు చేపట్టనున్నారు. తిరుపతిలో జరిగిన ఘటన పునరావృతం కాకుండా, భారీ వానలు కురిసినా, గాలులు తోడైనా చెట్లు కూలిపోవడానికి అవకాశం లేకుండా చర్యలు చేపట్టారు.



# జమ్మూవాసులకు వెంకన్న దర్శనం

## వేడుకగా మహాసంప్రోక్షణతో భక్తులకు ఆలయం సేవలు

**తిరుమల,జూన్ 8 ప్రభాతవార్త ప్రతినిధి:** జమ్మూలోని మజీన్‌గ్రామంలో తావి(సూర్యపుత్రి) నది ఒడ్డున తిరుమల తిరుపతి దేవస్థానం నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం గురువారం మధ్యాహ్నం నుంచి భక్తులకు దర్శనం భాగ్యం లభించింది. ఇప్పటికే ఇక్కడ ఆలయం నిర్మాణం పూర్తిచేసుకుని మహాసంప్రోక్షణ కార్యక్రమాలు జరుపుకున్న ఆలయంలో గురువారం ఉదయం వేదోక్తంగా వైఖానస ఆగమోక్తంగా మహాసంప్రోక్షణ జరిపించారు. ఆలయంలోని యాగశాలలో ఉదయం 6.30గంటల నుంచి 7గంటల వరకు మహాపూర్ణాహుతి, ఆ తరువాత కుంభ ప్రదక్షిణ చేపట్టారు. ఉదయం 7.30గంటల నుంచి 8.15గంటల మధ్య మిథునలగ్నంలో మహాసంప్రోక్షణ, కళావాహన నిర్వహించారు. ఈ క్రతువుల ద్వారా యాగశాలలోని కలశాలలో ఇమిడి ఉన్న దేవతాశక్తిని శ్రీవేంకటేశ్వరస్వామి, పద్మావతి అమ్మవారు, గోదాదేవి, గరుడాళ్వార్, ద్వారపాలకుల విగ్రహాల్లోకి ఆవాహన చేశారు. అనంతరం అక్షతారోపణ బ్రహ్మఘోష, ఆచార్య బహుమానం అందించారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమాల్లో జమ్మూకాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్‌సిన్హా, కేంద్రమంత్రులు డాక్టర్ జితేంద్రసింగ్, కిషన్‌రెడ్డి, టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి దంపతులు, పార్లమెంట్ సభ్యుడు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు, జుగల్‌కిశోర్ శర్మ, జమ్మూకాశ్మీర్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్‌మెహతా, మేయర్ రాజేంద్రశర్మ, జమ్మూజిల్లా అభివృద్ధి కౌన్సిల్ ఛైర్మన్ భరత్ భూషణ్, డివిజనల్ కమిషనర్ రమేష్‌కుమార్, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు, కంకణ భట్టార్ రామకృష్ణ దీక్షితులు, సిఇ నాగేశ్వరరావు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.



# కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజ్

## పిఆర్‌సి కమిటీ ఉద్యోగవర్గాల హర్షం

**తిరుమల,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** రెండు దశాబ్ధాలుగా వేచిచూస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజ్ చేయడం, పిఆర్‌సి కమిటీ నియామకం. హెచ్‌ఆర్ పెంపుతో ఉద్యోగ వర్గాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయని డిప్యూటీ స్పీకర్ కోలుగట్ల వీరభద్రస్వామి తెలిపారు. రానున్న 20-30 సంవత్సరాల వరకు జగన్ ముఖ్యమంత్రిగా ఉంటారన్నారు. టిడిపి అధినేత చంద్రబాబుకు భద్రత అవసరం లేదన్నది స్పీకర్ తమ్మినేని వ్యక్తిగత అభిప్రాయం మాత్రమేకాదని, రాష్ట్రంలో మెజార్టీ ప్రజల అభిప్రాయమన్నారు. గురువారం ఉదయం తిరుమలకు చేరుకున్న డిప్యూటీ స్పీకర్ కోలుగట్ల వీరభద్రస్వామి కుటుంబసభ్యులతో కలసి వెంకన్నను దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గురువుకు ప్రత్యేక పూజలు, హోమాలు

## ప్రత్యేక అలంకారాలు



**శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాత వార్త:** చదువుల గురువు గురుదక్షిణా మూర్తికి గురువారం షోడషాభిషేకాలు నిర్వహించారు. ఆలయంలోని గురుదక్షిణా మూర్తికి నిత్య పూజలు,అభిషేకాలకు అలరారు తున్నారు. ఈ నేపధ్యంలో గురువారం పూజలు అభిషేకాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరయ్యారు.

ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో పూజలు, అభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో పరీక్షల కారణంగా భక్తుల సంఖ్య పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన వారు సుదర్శనం, సత్వర దర్శనం చేసుకున్నారు. రాహుకేతుదోష నివారణ పూజలకు కూడా భక్తులు అంతంతమాత్రంగానే ఉన్నారు.

**విశేషాలంకరణలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన క్షేత్ర పాలకుడు గురుదక్షిణామూర్తికి గురువారం విశేష పూజలు,హోమాలు, అభిషేకాలు ఆలయ ఉప ప్రదానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో భక్తి శ్రద్దలతో నిర్వహించారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రంలో కాలుమోపిన వారికి తెలియని అనుభూతి కల్గిస్తుంది. ఆలయంలో ప్రవేశించిన వెంటనే బాహ్య ప్రపంచాన్ని మరచిపోతారు. శివయ్య సేవలో తరిస్తారు. అంతటి మహిమాన్విత దివ్యక్షేత్రంలో వెలసిన గురువు దక్షిణామూర్తికి గురువారం పండగలా పూజలు నిర్వహించటం ఈ దివ్యక్షేత్రంలో ఆచారంగా వస్తుంది. ఉదయం నుంచి గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద భక్తులు వరుస కట్టారు. ఉదయం ఆలయ ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ పర్యవేక్షణలో గురుదక్షిణామూర్తి ఆలయం ఎదుట కలశస్థాపన గావించారు. తరువాత స్వామికి హోమాలు నిర్వహించారు. అనంతరం పాలు, పెరుగు, పంచామృతం, చందనం, పసుపు,తేనె, నారికేళ్ళ జలంతో అభిషేకాలు జరిపారు. తరువాత సుగంధ పరిమళ పుష్పాలతో, స్వర్ణాభారణాలతో శోభాయమానంగా అలంకరించారు. వేదపండితుల వేద మంత్రాల మధ్య స్వామి వారికి 108 దీపాల పర్వత హారతి, చక్రహారతి,కుంభ హారతి మహామంగళ హారతులిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఎఇఒ సతీష్‌మాలిక్, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరియాదవ్, ఎపిఆర్ఓ వెంకటస్వామి,నాగభూషణం నాయక్ స్థానిక భక్తులు విశేష సంఖ్య హాజరైనారు. పూజలు, అభిషేకాలను ఆలయ ఉప ప్రధానార్చకులు కరుణాకర్ గురుకుల్ సారధ్యంలో అభిషేకాలు, పూజలు నిర్వహించారు.

# రేపు సుందరతిరుమల శుద్ధ తిరుమల

## మలివిడత 'స్వచ్ఛశ్రమదానం'

### కార్యాచరణ సిద్ధంచేసుకుంటున్న టిటిడి

**తిరుమల,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** 'సుందర తిరుమల శుద్ధతిరుమల' కార్యక్రమంలో భాగంగా తిరుమల ఘాట్‌రోడ్లు పరిసరాలు, కాలినడక మార్గాలు పరిసరాల్లో ఏళ్లతరబడి పేరుకుపోయి నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం, తిరుపతి జిల్లా యంత్రాంగం సంయుక్తంగా చేపట్టే 'స్వచ్ఛశ్రమదానం' కార్యక్రమానికి మలివిడత సిద్దమవుతున్నారు. ప్రతినెలా రెండవశనివారం స్వచ్ఛశ్రమదానం చేపట్టాలని టిటిడి ఇఒ ఏవి ధర్మా రెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పిరమేశ్వరరెడ్డి నిర్ణయించిన విషయం విదితమే. తొలిసారిగా తిరుమల రెండవ, మొదటి ఘాట్‌రోడ్లతోబాటు అలిపిరి, శ్రీవారిమెట్టు కాలినడక మార్గాల్లో సుమారుగా 2వేలమంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది ఐక్యంగా ముందుకు వచ్చి మే 13వతేదీ శ్రమదానం చేశారు. ఒక్కరోజే మొదటిఘాట్‌రోడ్డు(డౌన్‌రోడ్డు)లో 582 సంచులు, రెండో ఘాట్ రోడ్డు (అప్‌రోడ్డు) 686 సంచులు, అలిపిరి నడకమార్గంలో 296సంచులు, శ్రీవారిమెట్టు నడకమార్గంలో 66 సంచులు మొత్తం 1590 సంచులలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. మళ్లీ రెండవ మలి విడత శ్రమదానం కోసం ఈనెల 10వతేదీ టిటిడి సిద్దమవుతోంది. పవిత్రమైన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల కొండలను పరిశుభ్రంగా, పవిత్రంగా ఉంచేందుకు ప్లాస్టిక్ రహిత ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు శ్రీకారం చుట్టారు. ఘాట్ రోడ్లు, నడకమార్గాల్లో ఏళ్లతరబడి పడేసిన ప్లాస్టిక్ సంచులు, ప్లాస్టిక్ సీసాలు సంబంధిత వస్తువుల చెత్త విరివిగా పేరుకు పోయింది. ప్లాస్టిక్ సీసాలు, నాన్ డీగ్రేడబుల్ ప్లాస్టిక్ సంచులు తదితర చెత్తను ఏరివేసేలా చూస్తారు.

# మచిలీపట్నం-కర్నూలు ఎక్స్‌ప్రెస్ మంత్రాలయం వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, జూన్ 8 ప్రభాతవార్త :** ప్రయాణికుల విజ్ఞప్తి దృష్టిలో ఉంచుకుని, దక్షిణ మధ్య రైల్వేలో నూతనంగా నిర్మించబడిన గద్వాల-రాయచూరు రైలు మార్గం మీదుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని మచిలీపట్నం- కర్నూలు- మచిలీపట్నంల మధ్య తిరిగే నెంబర్ 07067/68 త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను గద్వాల, రాయచూరు రైలు మార్గం మీదుగా మంత్రాలయం వరకు పొడగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. మచిలీపట్నం నుంచి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంకు ప్రతి మంగళ, గురు, శనివారాల్లో బయల్దేరే నెంబర్ 07067 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు ఆయా నిర్ణీత రోజుల్లో రాత్రి 8:00 గంటలకు మచిలీపట్నం నుంచి బయల్దేరి, విజయవాడ 09:44/55, ద్రోణాచలం (డోన్) తెల్లవారుజామున 5:45/55, కర్నూలు ఉదయం 7:30/40, గద్వాల 8:50/09:10, రాయచూరు 10:20/25, మంత్రాలయంకు 11:00 గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో మంత్రాలయం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 07068 ప్రత్యేక త్రై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రతి బుధ, శుక్ర, ఆదివారాల్లో మధ్యాహ్నం 3:10 గంటలకు మంత్రాలయం నుంచి బయల్దేరి, రాయచూరు 03:55/4:25, గద్వాల 05:400/6:00, కర్నూలు రాత్రి 7:50/8:00, ద్రోణాచలం (డోన్) 9:20/25, విజయవాడ తెల్లవారుజామున 4:50/5:00 మచిలీపట్నంకు ఉదయం 7:05కు చేరుకుంటుంది.

# సామాజిక సేవలో ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్

## మహిళలకు కుట్టు పనిలో శిక్షణ: మిషన్లు పంపిణి



మహిళలకు కుట్టుమిషన్లు పంపిణి చేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తిరూరల్,జూన్ 8 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం రాచగున్నేరి వద్ద వెలసిన ఎలక్ట్రోస్టీల్ కాస్టింగ్ లిమిటెడ్ సంస్థ కేవలం వ్యాపార రంగంలోనే కాకుండా సామాజిక రంగంలో కూడా తమ వంతు బాధ్యతగా సహకరిస్తున్నారు. ఈ నేపధ్యంలో గురువారం ఫ్యాక్టరీ ఆవరణలో 30 మంది మహిళలకు కుట్టుపనిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి ముగిసిన తరువాత వారికి కుట్టుమిషన్లను అందించారు. ఈ సందర్భంగా లబ్దిదారులు పలువురు మాట్లాడుతూ స్వీయ సాధికారిత సాధించే దిశగా మా ప్రయాణంలో మద్దతుగా నిలిచేలా ఈ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. గ్రామీణ సమూహాల జీవనోపాధిని మెరుగు పరచే లక్ష్యంతో ఆరోగ్యం, విద్య,సాధికారిత,మౌళిక సదుపాయాల కల్పన అభివృద్ధి, క్రీడా రంగాలపై దృష్టి పెట్టి క్రీయాశీలకమైన సిఎస్ఆర్ ద్వారా కంపెనీ చొరవ చూపటంను అభినందించారు.

**సామాజిక సేవే పరమావధిగా..**

శ్రీకాళహస్తిరాచగున్నేరి వద్ద ఏర్పాటు చేసిన ఎలక్ట్రో స్టీల్ కాస్టింగ్ కంపెనీకి సంబంధించిన సామాజిక కార్యక్రమాలకు సంబంధించి చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సురేష్ ఖండేల్వాల్ మాట్లాడుతూ భారత దేశంలో డక్టైల్ పైప్స్ మరియు ఫిట్టింగ్స్‌ని ఉత్పత్తి చేయటంలో భారతదేశంలో కంపెనీ ముందంజలో ఉందన్నారు. ఈ కంపెనీ కేవలం వ్యాపార పరంగానే కాకుండా కార్మిక కుటుంబాలను సాధికారికత దిశగా నడిపించటంలో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు వివరించారు. ఈ నేపధ్యంలో మహిళలకు టైలరింగ్ మరియు ఫ్యాషన్ డిజైన్‌పై 100రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న 30మంది మహిళకు కుట్టుమిషన్లు అందించి వీడ్కోలు పలకటం తమకు ఎంతో సంతోషంగా ఉందబన్నారు.

ఇక్కడ చుట్టుపక్కల గ్రామాల్లో పని చేస్తున్న మహిళలను ఎంపిక చేసి వారిని స్వయం అభివృద్ధిలో భాగంగా మహిళలకు ఆత్మవిశ్వాసం కల్పించేందుకు నెలకు రూ.15వేలు ఆ దాయం వచ్చే విధంగా రూపకల్పన చేసామన్నారు. మహిళలకు జాకెట్లు, సాంప్రదాయక దుస్తుల తయారి చీరల ఫాల్స్ కుట్టడంలో ప్రత్యేక శిక్షణ కల్పించామన్నారు. అదనపు ఆదాయాన్ని సంపాదించటానికి, పురుషుల దుస్తులు,పిల్లల యూనిఫారాలు కుట్టడాన్ని నేర్చుకోవాలని ఉందన్నారు. ఈ ఏడాది తరువాత బ్యాచ్‌లో అవకాశం కల్పించనున్నట్లు వివరించారు. గురువారం మహిళలతో ఫ్యాక్టరీ ఆవరణ కళ కళలాడింది.

# ఎసిబి వలలో సిఐ, ఎస్సై

## లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డవైనం

**శ్రీకాకుళం, జూన్ 8 ప్రభాతవార్త:** శ్రీకాకుళం జిల్లా పొందూరు మండలంలో స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (ఎస్ఇబి) సీఐ శ్రీనివాసరావు, ఎస్సై మురళి అవినీతి నిరోధకశాఖ అధికారులు పన్నిన వలలో చిక్కారు. మద్యం అక్రమ రవాణా కేసులో 15వేలు రూపాయలు లంచం తీసుకుంటూ బుధ వారం ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.



డీఎస్పీ రమణమూర్తి తెలిపిన వివరాల ప్రకారం జిల్లాలోని జి.సిగడాం మండలం నిద్దంకు గ్రామానికి చెందిన ఓ వ్యక్తి మే 25వ తేదీన 5 మద్యం సీసాలను తీసుకెళ్తుండగా పొందూరు సమీపంలో ఎస్ఈబీ అధికారులు పట్టుకున్నారు. అయితే స్థానిక పెద్ద మనుషుల మధ్య వర్తిత్వంతో దీనిపై పోలీసులు కేసు నమోదు చేయలేదు. దీనిపై కేసు నమోదు చేయకుండా ఉండాలంటే 15వేల రూపాయలు లంచం ఇవ్వాలని సీఐ శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అంతేకాకుండా రూ.15వేలు ఇస్తే అతడికి బదులుగా మరో వ్యక్తిపై కేసు నమోదు చేస్తామని చెప్పారు. అంత నగదు ఇవ్వలేని పరిస్థి తుల్లో రూ.5వేలు ఇచ్చి తన కేసును మరొకరిపై నమోదు చేసేందుకు అతడే మరో వ్యక్తిని తీసుకుని రావాలని నిందితుడితో సిఐ అన్నారు. ఈవిధంగా నిందితుడు లంచం ఇస్తే అతడిని కేసు నుంచి తప్పిస్తామని ఆయన చెప్పారు. అయితే నిందితుడు నగదు ఇవ్వకపోవడంతో రోజూ అతడిని స్టేషన్ చుట్టూ తిప్పుతున్నారు. దీంతో విసుగు చెందిన నిందితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. వారిసూచనల మేరకు నిందితుడు ఎస్ఈబీ సీఐకి ఫోన్ చేసి అడిగిన నగదును ఇస్తానని డబ్బులను స్టేషన్‌లో ఉన్న ఎస్సైకు ఇవ్వమని సిఐ చెప్పారు. దీంతో నిందితుడు పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ఎస్సై మురళికి రూ.15వేలు లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. విశాఖలో ఉన్న శ్రీనివాసరావును ఏసీబీ అధికారులు పొందూరు తీసుకొచ్చారు. సీఐ, ఎస్సైలను అరెస్ట్ చేసి కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

# బిజెపి సభలకు శ్రీకాళహస్తి ముస్తాబు

## కరపత్రాలు విడుదల



బహిరంగ సభ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,జూన్ 8 ప్రభాతవార్త :** తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ నెల 10న బిజెపి బహిరంగ సభలను నిర్వహించటానికి సన్నాహాలు చేస్తున్నారు. గురువారం సాయంత్రానికి నాలుగుమాడావీధులు బిజెపి జెండాల తోరణాలతో ముస్తాబైంది. శ్రీకాళహస్తిలో బిజెపి జెండాలను రెప రెప లాడించటానికి రాష్ట్ర మీడియా ప్రతినిధి కోలా ఆనంద్‌కుమార్ కృషి చెప్పుకోదగినది. ఈ నెల 10న శ్రీకాళహస్తిలో బిజెపి బహిరంగ సభకు జాతీయ అధ్యక్షులు జెపి నడ్డా హాజరౌతున్నారు.

రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆంధ్ర రాష్ట్రంలో ప్రచారంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న పథకాలకు సంబంధించి ప్రచారం చేపట్టనున్నారు. ఈ నేపధ్యంలో తిరుపతి జిల్లాలో నిర్వహిస్తున్న మొట్టమొదటి బహిరంగ సభను శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తిలో ఈ నెల 10న జరిగే బహిరంగ సభకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరిస్తూ బహిరంగసభకు ఆహ్వానంగా కరపత్రాలను గురువారం రాష్ట్ర అధ్యక్షులు సోమూ వీర్రాజు ఆవిష్కరించారు. నేడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, అలాగే కేంద్రం రాష్ట్రాభివృద్ధికి అందిస్తున్న సహాయ సహకారాలను కరపత్రంలో పొందుపరచారు. కేంద్ర ప్రభుత్వం పథకాలకు రంగులమార్చి రాష్ట్ర ప్రభుత్వం తమ పథకాలుగా ప్రచారం చేసుకుంటుందని కరపత్రాల విడుదల సందర్భంగా వివరించారు.

**భారీ ఎత్తున ఏర్పాట్లు:**

శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలోని నాలుగుమాడావీధుల్లో బేరివారి మండపం వద్ద బిజెపి బహిరంగ సభలను నిర్వహించటం ఆనవాయితి. గతంలో బిజెపి నాయకులు వెంకయ్యానాయుడు, యోగి ఆదిత్యానాథ్‌లు ఇక్కడ బహిరంగ సభను నిర్వహించారు. ఇదే స్థలంలో జెపి నడ్డా బహిరంగ సభను ఏర్పాటు చేసారు. సభ సాయంత్రం 4.15గంటలకు ప్రారంభమౌతుందని ప్రకటించారు. ఈ మేరకు గురువారం నుంచే నియోజవర్గంలోని పల్లెపల్లెల్లో ప్రచారం నిర్వహిస్తున్నారు. కరపత్రాలను అందిస్తున్నారు. కరపత్రాల్లో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి అందించిన అభివృద్ధి పథకాలను గురించి పేర్కొన్నారు. కరపత్రాల విడుదల కార్యక్రమాలను కోలా ఆనంద్‌కుమార్ ఏర్పాటు చేయగా రాష్ట్ర అధ్యక్షుడు సోమూ వీర్రాజు, జిల్లా అధ్యక్షుడు సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, రాష్ట్రప్రధానకార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి ఎంఎల్‌సి వాకాటి నారాయణరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి సామంచి శ్రీనివాసులు నియోజకవర్గ ఇన్‌చార్జి మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# తిరుమలలో ముద్దులు పెట్టుకున్న సినిమా బృందంపై ఫిర్యాదు

**తిరుపతి,జూన్ 8ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం సమీపంలో పవిత్రత మరచి ఏకంగా సినీనటి కృతి సనన్‌ను కౌగిలించుకుని ముద్దు పెట్టిన ఘటనపై గురువారం తిరుపతిలో ఎస్వీయూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆదిపురుష్ చిత్రం బృందం సభ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చీనపల్లి కిరణ్‌కుమార్ పోలీసులకు ఫిర్యాదుచేశారు. హిందువుల మనోభావాలు దెబ్బ తీసేలా, శ్రీవారి భక్తుల పవిత్రతను మంటగలిపేలా వ్యవహరించిన చిత్రం సభ్యులపై చర్యలు తీసుకోవాలని సనాతన ధర్మ పరిరక్షణ సమితి అధ్యక్షుడు చీనపల్లి కిరణ్‌కుమార్ ఫిర్యాదుచేశారు. మరి పోలీసులు కేసు నమోదు చేస్తారా?లేదా సినిమారంగం వాళ్ళని వ్యవహరిస్తారా చూడాల్సిందే.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ
నెం.టి.ఓ/43 నుండి 45/2023-24 ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేది: 05.06.2023
పల్నాడు జిల్లా పరిధిలోని జి.జి.ఎం.పి మరియు ఎం.పి లాడ్స్ నిధుల క్రింద మంజూరైన 03 పనులకు ఆన్‌లైన్ ద్వారా టెండర్ పిలువబడినది. 3 పనుల అంచనా విలువ: రూ.31.00 లక్షలు. టెండర్లు తేది: 17.06.2023 నుండి ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in నందు చూడగలరు. ఫోన్: 08647-296574.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీర్, గ్రా.నీ.స & పారిశుధ్య విభాగము, నరసరావుపేట.
DIPR.No. 9755/CL/Advt/1/1/2022-23 తేది: 08.06.2023



దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.
నం. GNT.MD/438/ ఇన్వెస్టిగేషన్స్ ఫెసిలిటీస్/ 23-24 తేది: 05.06.2023
ఆసక్తి వ్యక్తీకరణ
PUB/0604
దక్షిణ మధ్య రైల్వే, గుంటూరు డివిజన్, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ భారత రాష్ట్రపతి తరఫున, గుంటూరు నగర పరిధిలోని పాథాలజీ మరియు రేడియోలజీతో కలిపి CT మరియు MRI స్కాన్ వంటి క్లినికల్ ఇన్వెస్టిగేషన్స్ సర్వీసులకు కనీస అర్హతా ప్రమాణాలు పూర్తిగా కలిగిన, పేరెన్నికగన్న డయాగ్నొస్టిక్ ప్రయోగశాలల నుండి ఆసక్తి వ్యక్తీకరణ (EOI) మరియు CGHS/హైదరాబాద్ 2014 రేట్స్ వద్ద రైల్వేలతో జాబితాలో వుండి రైల్వే లబ్దిదారులకు వైద్య సంబంధిత ఇన్వెస్టిగేషన్స్‌లకు నగదు రహిత సదుపాయాలు 2 సంవత్సరాల కాలానికి అందచేయడానికి కోరుతున్నారు. అన్ని విధాల పూర్తి చేసిన దరఖాస్తు ఫారం 11.7.2023న లేదా ముందుగా చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో దాఖలు చేయవలెను.
కనీస అర్హతా ప్రమాణాలు, దరఖాస్తు ఫారాలు, నియమ నిబంధనలు వగైరా సంబంధిత వివరాలకు దయచేసి మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in దర్శించండి. చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్, రైల్వే ఆసుపత్రి, గుంటూరు వారి కార్యాలయం నుండి ఏ పనిరోజునైనా స్వయంగా దరఖాస్తు ఫారాలు పొందవచ్చును.

| టైమ్ లైన్ | |
|---|---|
| 1 | ఆసక్తి వ్యక్తీకరణ (EOI) యొక్క జారీ |
| 2 | స్థలం- CMS కార్యాలయం రైల్వే హాస్పిటల్, గుంటూరు |
| 3 | ప్రతిపాదన దాఖలుకు చివరి తేది: 11.07.2023 సమయం-13.00గం. |
| 4 | ప్రతిపాదన తెరచు తేది: 11.07.2023 సమయం- 15.30గం. |

A0861 చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్/గుంటూరు.

వార్త

నాలుక మనం చెప్పినట్లు వినకపోవడమే అన్ని అనర్థాలకు మూలం.

-సెనెకా

# ప్రశ్నపత్రాల వ్యాపారం ఇంకెన్నాళ్లు?


శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలు అన్నట్లు కష్టపడకుండా తెల్లవారే సరికి లక్ష్మీపుత్రులై కోట్లకు పడగలెత్తాలనే కొందరి దురాశ అన్ని రంగాలతోపాటు విద్యారంగంలో పెచ్చరిల్లుతుండడంతో లక్షలాది మంది విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలు ప్రశ్నార్థకంగా మారుతున్నాయి. ఇది రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. అందుబాటులోకి వచ్చిన సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకొని పరీక్షల్లో ర్యాంకులు సంపాదించుకోవాలని కొందరు విద్యార్థులను రంగంలోకి దించి కోట్లాది రూపాయలు దండుకుంటుంటే మరికొందరు దళారులు నిరుద్యోగులను ప్రశ్నపత్రాల ఆశచూపి చేస్తున్న మోసాలు అంతకంతకు శృతిమించిపోతున్నాయి. ప్రశ్నపత్రాలు సంపాదించుకున్న కొందరు, వాల్యూయేషన్‌లో మార్కులు వేయించుకొని ఇంకొందరు, ఏకంగా జవాబుపత్రాలను మార్చి వేసే ప్రయత్నంలో మరికొందరు ఇలా ఎవరికి ఎక్కడ వీలైతే అక్కడ ర్యాంకులు సాధించేందుకు, ఉద్యోగాలు పొందేందుకు ఆరాటపడడంతో రాత్రింబవళ్లు కష్టపడి ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి చదువుకుంటున్న విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతున్నది. పరీక్షల నిర్వహణలో అధికార యంత్రాంగం ఘోరంగా విఫలమవుతుందని చెప్పకతప్పదు. ఈ పరీక్షా ఆ పరీక్షా అని కాదు. పదో తరగతి నుంచి మొదలుపెడితే ఎంసెట్‌తోపాటు ఉద్యోగాలకు జరిగే పరీక్షల్లో కూడా ప్రశ్నపత్రాలు సంపాదించుకునేందుకు నిరంతరం ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. కొన్నిసార్లు బయటకు వస్తున్నా, మరికొన్ని సార్లు మూడోకంటికి తెలియకుండా జరిగిపోతున్నాయి. లీక్ అయినట్లు స్పష్టంగా బయటపడిన సందర్భాల్లో ప్రభుత్వపరంగా కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్ల పరిస్థితి దిగజారిపోతున్నది. తెలంగాణ రాష్ట్రంలో సంచలనం కలిగించిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో ప్రశ్నపత్రాలు లీక్ అయిన కేసుల్లో సిఐడి చేస్తున్నదర్యాప్తులో విస్తుపోయే విషయాలు వెలుగు చూస్తున్నాయి. ప్రశ్నపత్రాలు లీక్‌కు సంబంధించి మరో రెండుమూడు రోజుల్లో చార్జ్‌షీట్ దాఖలు చేసేందుకు సిట్ అధికారులు సిద్ధమయ్యారు.ఈ కేసులో ఇప్పటివరకు యాభైమంది అరెస్టుకాగా పదిహేను మంది బెయిల్‌పై రిలీజ్ అయ్యారు. ప్రధాన నిందితులు ఇద్దరితోసహా 35 మంది జైలులో ఉన్నారు. ఈ యేడాది మార్చి ఎనిమిది టిఎస్‌పిఎస్సీ ప్రశ్నపత్రాల లీక్ వెలుగుచూడడంతో ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది. గత మూడు నెలలుగా జరుగు తున్న ఈ దర్యాప్తులో రకరకాల కొత్తకోణాలు వెలుగు చూస్తున్నాయి. కోట్లాది రూపాయలు చేతులు మారినట్లు ఇప్పటికే దర్యాప్తు అధికారులు గుర్తించారు. నిందితుల్లో ఒకరు కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే డెబ్భైఎనిమిది మంది అభ్యర్థులకుపైగా ప్రశ్నపత్రాలు అమ్మి కోటి రూపాయలకుపైగా సొమ్ము చేసుకున్నట్లు సిట్ అధికారులు కనుగొన్నారు.మూడు ముఠాలు దాదాపు ఐదు కోట్ల రూపాయలకుపైగా సొమ్ము చేసుకున్నట్లు పోలీసుల దర్యాప్తులో గుర్తించినట్లు చెప్తున్నారు.ఇక మొన్నఆదివారం జరిగిన జెయియి మెయిన్, అడ్వాన్స్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్‌కుపాల్పడిన ఐదుగురు విద్యార్థులపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు పోలీసులు సిద్ధమవు తున్నట్లు తెలుస్తున్నది.అయితే ఈ పరీక్షలు ఈసారి నిర్వహించిన గుహవతి ఐఐటి అధికారులు వచ్చినతర్వాత వారినిర్ణయం మేరకే చర్యలకు ఉపక్రమించాలని నిర్ణయించినట్లు సమాచారం. భారతదేశంలోనే 23ఐఐటిల్లో వచ్చే విద్యాసంవత్సరం (2023-2024)కోసం బిటెక్ సీట్లభర్తీకి ఆదివారంనాడు జెయియి అడ్వాన్సుడ్ పరీక్షలునిర్వహించారు. జెయియి మెయిన్‌లో కట్టాఫ్ మార్కులు పొంది ఉత్తీర్ణలైన రెండున్నర లక్షలమంది అభ్యర్థులు అడ్వాన్సుడ్ పరీక్ష రాయడానికి అర్హులుకాగా వారిలో తెలుగు రాష్ట్రాల నుంచి ముప్పైఐదువేల మంది ఉంటారని అంచనా. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈపరీక్షల్లో కూడా మాస్ కాపీయింగ్‌కు శ్రీకారంచుట్టారు.ఇవేకాదు ఏపరీక్షలు జరిగినా ఒక్క తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కూడా ప్రశ్నపత్రాలు లీక్ కావడం సర్వసాధారణమైపోయింది. దీంతో ఎంతోమంది విద్యార్థులు, నిరుద్యోగుల భవిష్యత్ అగమ్యగోచరంగా మారిపోతున్నది. అధికారంలో ఎవరున్నా పరీక్షల నిర్వహణలో అవకతవకలను నివారించలేక పోతున్నారు.గతంలో బయటపడిన సందర్భాల్లో విధిలేని పరిస్థితుల్లో పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహిస్తున్నారే తప్పఅందుకు కారకులపై పటిష్టమైన చర్యలు తీసుకున్నదాఖలాలు లేవు.ఇలా ప్రశ్నపత్రాలు లీక్‌అయి బయటపడకుండా ఉంటే ఆ ప్రశ్నపత్రాలు కొన్నవారు అందలమెక్కిపోతున్నారు. దీంతో సంవత్సరాల తరబడి శ్రద్ధాశక్తులతో కష్టపడి చదివిన ఎందరో నిరుద్యోగులు వెనుకబడిపోతున్నారు. చదువే జీవన్మరణ సమస్యగా రాత్రింబవళ్లు కృషిచేస్తున్న విద్యార్థులు,నిరుద్యోగుల భవిష్యత్ గురించిఆలోచిస్తే ఆవేదన కలగకతప్పదు. నిత్యం అధ్యయనంతో విజ్ఞానం ఆర్జించి పరిశోధనతో మేధాసంపత్తిని పెంచుకోవాల్సిన విద్యావిధానం డబ్బుతో కొనుక్కునే స్థాయికి దిగజారడం దురదృష్టకరం. ఇందుకు ముందుగా ఈ పరీక్ష నిర్వహణకు వేలాది రూపాయల జీతం తీసుకుంటూ బాధ్యతవహిస్తున్న అధికారులను నిలదీయాలి. ఇప్పటికైనా పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టాలి. అక్రమాలకు బాధ్యులైనవారిని ఉద్యోగాలనుంచి తొలగించడమే కాక క్రిమినల్ ప్రాసిక్యూషన్ చేయాలి. వారి ఫొటోలను పత్రికలకు, వాల్‌పోస్టర్ల ద్వారా ప్రచురించి ప్రజలకు తెలియపరచాలి.ప్రభుత్వం అంతకఠినంగా వ్యవహరించకపోతే డబ్బులకు ప్రశ్నపత్రాలు అమ్మేవారికి కొనేవారికిభయంఉండదు. ఇవి మళ్లీ మళ్లీ పునరావృతం అవుతూనే ఉంటాయి.

మానవునికి తెలిసిన అతి ప్రాచీనమైన దివ్య ఔషధం ఊరట కలిగించే మాటలు నేర్పుగా చెప్పడమే.



లూయిస్ నైజర్

మంచి మాటయే గొప్ప అలంకారం. ఆభరణాలన్నీ నశిస్తాయి. కాని వాక్కు అనే ఆభరణం ఎన్నటికీ నశించదు.



భర్తృహరి

## ప్రజావాక్కు



### విద్యాశాఖ సమీక్షించాలి

ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలో హైస్కూలు విద్యార్థుల పాఠ్యగ్రంథంలో దేశంలో నిరుద్యోగ సమస్యకు మూలకారణం మహిళలు అన్న అంశాన్ని తొలగించమని ఆరాష్ట్రంలోనే కాకుండా యావత్ దేశమంతటా నిరసనలు వ్యక్తం అవుతున్నా ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయం. మహిళలు అన్ని రంగాల్లో ముందడుగు వేస్తూ చక్కని విద్యను అభ్యసిస్తూ అన్ని రకాల ఉద్యోగాల్లో చేరుతూ ఉండడం వల్ల సహజంగానే పోటీ ఎక్కువైంది.ఉద్యోగాలలోఅభ్యర్థులసంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వచ్చింది. ఫలితంగానే నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది అని ఎంతో చక్కగా ఒక పాఠంలో వివరించడం నిజంగా మహిళా సమాజాన్ని కించపరచడమే అవుతుంది. స్త్రీ, పురుషులందరూ దేశ పౌరులయినప్పుడు పౌరులకు సమాన హక్కులున్నప్పుడు అందుకు తగిన విధంగా ప్రభుత్వాలు పనిచేయాలి. ఉద్యోగావకాశాలు కల్పించాలి.అంతేగాని మహిళలుచదువుకొని ఉద్యోగాలకు పోటీపడడం వల్ల నిరుద్యోగ సమస్య పెరిగిందనడం అసంబద్ధంగా ఉంది. ఇటువంటి అంశాలను తక్షణం పాఠ్యగ్రంథం నుండి తొలగించాలి.

-సిహెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### సిపిఎస్ తుస్!

అధికారం చేపట్టిన వారం రోజుల్లోనే సిపిఎస్ రద్దు చేస్తానని హామీ ఇచ్చిన జగన్మోహన్‌రెడ్డి పగ్గాలు చేపట్టి రెండు వందల వారాలుదాటిన తర్వాత అమల చేయలేమని చేతులెత్తేసి జిపిఎస్ అమలుకు పూనుకోవడం, గతంలో జిల్లా కేంద్రాల్లో ఇరవైశాతం ఉన్నఇంటి అద్దె పదహారు శాతానికి కుదించడం, పద్నాలుగు ఏళ్లక్రితం విధుల్లో చేరిన కాంట్రాక్టు ఉద్యోగులను మాత్రమే అదీ కండిషన్ మీద పర్మినెంట్ చేస్తామనడం జాబ్ క్యాలెండర్, రెండు లక్షల నలభైవేల ఖాళీలపూరింపు ప్రస్తావించకపోవడం,ఏడుడిఏలు బకాయి ఉండగా ఒకటి మాత్రమే ప్రకటించడం, ప్రభుత్వం మరో మారు మోసగించేదిగా రాష్ట్ర కేబినెట్ సమావేశం ఉంది.

-యర్రమోతుధర్మరాజు, ధవళేశ్వరం

### రైలు దుర్ఘటన అత్యంత విషాదకరం

ఇది భారత రైల్వేచరిత్రలో జరిగిన అత్యంత తీవ్ర విషాదకరమైన సంఘటన. ఎంతో మంది అమాయకులు చనిపోవడం అత్యంత విషాదకరం.ఈ ప్రమాదంలో గాయపడిన బాధితులు అందరూ త్వరగా కోలుకోవాలి. ఈ ప్రమాదానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించి చనిపోయిన వారందరికీ నష్టపరిహారం అందించి వారి కుటుంబాలను ఆదుకోవాలి. .

-భావన నరేష్‌చంద్ర, కోనసీమ జిల్లా

### న్యాయం కోసం కుస్తీ

దేశానికి తమ క్రీడా నైపుణ్యంతో వన్నె తెచ్చిన మల్లయోధులు తమకు సహజంగా అందాల్సిన న్యాయం కోసం నెలల తరబడి పోరాడాల్సి రావడం జాతికే అవమానకరం. దేశంలో అధికార కేంద్రానికి వ్యతిరేకంగా జరిపే పోరాటం ఎంత కష్టమో తెలియ చెప్తున్న ఉదంతం. దేశంలో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు జనాభా ప్రకారం చూస్తే అతి తక్కువ. అందులోనూ మహిళా క్రీడాకారులు మరీతక్కువ. ప్రభుత్వం, సమాజం వారిని ప్రోత్సహించడం ఇప్పుడిప్పుడే పెరుగుతోంది. క్రీడలవైపు యువత చూడడం మొదలైంది.ఇలాంటిసత్ఫలితాలుంటాయి.పైగా ఎన్నో అవరోధాల్ని అధిగమించి తమనుతాము రుజువు చేసుకున్న కొందరు క్రీడాకారులు తమకు అన్యాయం జరిగిందని ప్రభుత్వం దృష్టికితెస్తే సత్వరంస్పందించాలి. అమలులో ఉన్న చట్టాలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలి.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### భూకబ్జా చోరులు?

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం జిల్లాలో భూకబ్జాల మండలంగా కోట్లాదివిలువచేసే ప్రభుత్వ,ప్రైవేట్ భూములు కబ్జాలకు గురవుతూ ఉన్నాయి.కబ్జాదారులు దర్జాగా ప్రభుత్వ అధికారుల కనుసన్నల్లో కబ్జాలపర్వం కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ భూములు మండలంలో రెవెన్యూ అధికారుల రికార్డులో ప్రతి అంగుళం నమోదు చేయబడి ఉంటుంది. అట్టి ప్రభుత్వ భూమి అధికారుల అండతో చోటామోటా లీడర్లు, ప్రజాప్రతినిధులు భూమి కబ్జాలపై భయం భక్తి లేకుండా ప్రవర్తిస్తున్నారు. ప్రభుత్వ అధికారుల దృష్టికి భూమి అక్రమాలు జరిగినట్లు తెలిసినా కూడా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు.భూమిని ఆక్రమించుకున్న వారిపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాల్సినఅధికారులు అంటిముట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు.

-ఈదునూరి మహేష్, వరంగల్

### బస్సులను పునరుద్ధరించాలి

చాలా రూట్‌లలో కరోనా కారణంగా ఆర్టీసీ వారు బస్సులను రద్దుచేశారు.కరోనా వైరస్ విజృంభణ కారణంగా అప్పట్లో తీసుకున్న నిర్ణయం సబబే అయినప్పటికీ ప్రస్తుతం వరకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరణ చేయకపోవడం చాలా బాధాకరం. చాలా రూట్‌లలో బస్సు లేని కారణంగా ప్రయాణం చేయడానికి, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా రద్దు చేసిన రూట్‌లలో బస్సులు పునరుద్ధరణ చేయడానికి చర్యలు తీసుకుంటే చాలా మంచిది.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రైల్వే నిర్లక్ష్యానికి పరాకాష్ట కోరమాండల్ ప్రమాదం

*వందే భారత్ అంటూ ఒకే రైలును పదే పదే ప్రారంభోత్సవం చేస్తూ చంకలు కొట్టుకుంటున్న మన నేతలు బడాయి మాటలు ఈ రైలు ప్రమాదంతో ఒక్కసారిగా ఆవిరయ్యా యి. రాత్రిపూట ప్రమాదం జరిగిందని, చీకటిలో సహాయ చర్యలు త్వరగా చేయలేకపోయాం అని ప్రకటించడం, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొంటున్న అధికార పార్టీ నేతలకు చిన్నతనం అనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రమాదానికి గురైన ప్రయాణీకులు బతికి వున్నారో లేదో కూడా గమనించకుండానే ప్రాణాలతో ఉన్నవారిని కూడా శవాల మధ్య పడవేయడం రైల్వే ఉద్యోగుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ప్రమాదం జరిగిన గంటలోపు వ్యవధిని బంగారు సమయం అంటారు. ఆ బంగారు సమయంలో సకాలంలో సహాయక చర్యలు అంది వుంటే ప్రాణనష్టం కొంతమేరకైనా తగ్గివుండేది. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే అధికారుల కంటే ముందుగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ప్రజలకు అభినందనలు.*



అన్నవరపు బ్రహ్మయ్య
సీనియర్ జర్నలిస్టు

కోరమాండల్ రైలుకు జరిగిన ప్రమాదం అత్యంత నిర్లక్ష్యానికి నిదర్శనం. దీనిని గతం లో జరిగిన ఏ ప్రమాదంతో పోల్చ డానికి వీలులేదు. ఒక రైలు ప్రమా దానికి గురై బోగీలు పక్కనే ఉన్న పట్టాలపై పడివున్నా రైల్వే స్టేషన్ల కు సమాచారం అందించలేదు. ప్రమాదం జరిగిన వెంటనే సమా చారం అందించి ఉంటే ఇంత పెద్ద మొత్తంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరిగి ఉండేది కాదు. రైలు ప్రమాదం వల్ల జరిగిన నష్టం కంటే రానున్న ఎన్నికల్లో తమ పార్టీకి నష్టం జరుగుతుందనే ఆందోళనే అధికార పార్టీనేతలలో కనిపిస్తోంది. అందువల్ల మానవ తప్పిదమో, సాంకేతిక లోపమో అని కాకుండా ప్రమాదానికి కుట్ర కారణమని ప్రచారం చేస్తున్నారు. కొంత మంది నీచాతినీచంగా రైల్వే ఉద్యోగుల కులాలు, మతాల అంశం కూడా ముందుకు తీసు కువచ్చారు. ప్రమాదం జరిగి అయిదారు గంటలు కూడా కాకుం డానే బిజెపి అనుకూల సోషల్‌మీడియా కుట్ర కోణం అంటూ పోస్టులు ప్రారంభించాయి. కుట్ర పేరుతో జరిగిన ఘోరం నుంచి భయపడాలని చూస్తున్నట్లు కనిపిస్తోంది. మంత్రిగారు చెప్పినట్లే కుట్ర జరిగిందే అనుకున్నా కుట్రను నివారించలేకపోవడం కూడా రైల్వేశాఖ వైఫల్యమే అవుతుంది. చివరకు మూడు రైళ్లు ఢీకొన్న 12 గంటలు దాటిన తర్వాత కూడా తగిన సమాచారం అందలేదు. సమాచారం వెంటనే అందించకపోవడం వెనుక కూడా కుట్ర దాగివుందేమో ఏలినవారే చెప్పాలి. రైల్వే మంత్రి రాజీనామా చేయాలంటూ ప్రతిపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. అధికార నేతలు మాత్రం గత ప్రభుత్వంలో ప్రమాదాలు జరిగినప్పుడు రాజీనామా చేయలేదుగా అని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. నిజమే రైలు ప్రమాదాలు కొత్త కాదు. గతంలోనూ జరిగాయి. ప్రస్తుతం జరుగుతున్నాయి. భవిష్యత్తులో జరగవనే గ్యారంటీ లేదు. గత ప్రభుత్వంలో ప్రమాదాలు జరిగినప్పుడు ఏ మాత్రం కూడా రాజీనామా చేయలేదు. కానీ 1956లో జరిగిన ప్రమాదానికి ఆనాడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ మంత్రివర్గంలో రైల్వే మంత్రి లాల్‌బహదూర్ శాస్త్రి రాజీనామా చేశారు. లాల్ బహదూర్ తర్వాత వచ్చిన మంత్రులందరూ పదవి వ్యామోహంతో వ్యవహరించారు. నీతి వ్యాఖ్యలు మాట్లాడే బిజెపి నేతలు కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రుల మాదిరిగానే పదవి వ్యామో హంలోనే



ఉన్నా మని చెప్పకనే చెబుతున్నారు. భారతదేశ రైల్వేలో ఆటోమేటిక్ సిగ్నల్ వ్యవస్థ పనిచేస్తోంది. ట్రాక్‌కు సంబంధించిన పాయింట్ మారిన తర్వాత మాత్రమే గ్రీన్‌సిగ్నల్ వస్తుంది. కోరమాండల్‌కు ముందు మెయిన్ ట్రాక్‌పై ఉన్న గూడ్స్ పాయింట్ మారడం వల్ల లూప్ లైన్‌లోకి వెళ్లింది. గూడ్స్ వెళ్లిన తర్వాత పాయింట్ యధావిధిగా మెయిన్‌కు రావాలి. అయితే పాయింట్ మారకుండానే కోరమండల్‌కు గ్రీన్ సిగ్నల్ రావడం వల్ల కోరమండల్ కూడా లూప్‌లైన్‌లోకి వెళ్లడంతో ఈ ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. మూడు దశాబ్దాల క్రితం 2000 రైళ్లు నడిచేవి. ప్రస్తుతం 12,600 రైళ్లు నడుస్తున్నాయి. రైళ్ల సంఖ్య పది రెట్లు పెరిగినా ట్రాక్‌ల అభివృద్ధి కనీసం 50 శాతం కూడా పెరగలేదు. పాత ట్రాక్‌లే 12వేల రైళ్లను భరిస్తున్నాయి. రైల్వేశాఖలో ప్రస్తుతం 3.15 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. అందులో రెండు లక్షల ఉద్యోగాలు భద్రత విభాగానికి సంబంధించినవే. కుట్ర పేరుతో ప్రమాద తీవ్రత తగ్గించాలని చూస్తున్న రైల్వేపెద్దలు ఖాళీల గురించి మాత్రం పెదవి విప్పరు. సర్వరోగ నివారిణి జిందాతిల్సిమాత్ అన్నట్టుగా అన్నింటికి ప్రైవేటీకరణ మంత్రాన్ని జపిస్తున్నారు. చివరకు కీలకమైన విభాగాలను కూడా ప్రైవేటీకరణ చేయడం. ఉదాహరణకి అత్యంత కీలకమైన ట్రాక్ నిర్వహణను కూడా ప్రైవేటీకరణ చేశారు. ప్రైవేటీకరణ చేయకముందు ఒక ట్రూప్‌లో వంద కార్మికులు (ట్రాక్‌మెన్‌లు) ఉండేవారు. రైల్వే ట్రాక్ (పట్టాలు) నిరంతరం పర్యవేక్షణ చేయాలి. ఎంత గొప్ప రైలు అయినా పట్టాలపై నడవాల్సిందే. అటువంటి పట్టాలను కలిపే చోట చిన్న నట్ ఊడిపోయినా రైళ్లు పట్టాల మీద ఉండవు. ఇంత కీలకమైన ట్రాక్ నిర్వహణను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం సమంజసంకాదు. ప్రైవేట్ కాంట్రాక్టర్లు ప్రజాసేవ కోసం రారు. కేవలం లాభాల కోసమే పనిచేస్తారు. అందువల్ల ట్రాక్ నిర్వహణ 100 మందితో చేయించే పనిని పది మందితో చేయిస్తారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి సుందరీకరణ, సదుపాయాల పేరుతో రైల్వే స్టేషన్లలో ఫ్లోర్లను రెండేళ్లకు ఒకసారి మారుస్తుంటారు. ప్రయాణీకుల భద్రత గురించి పట్టించుకోవడం లేదనేది అందరికి తెలిసిన విషయం. వందే భారత్ అంటూ ఒకే రైలును పదే పదే ప్రారంభోత్సవం చేస్తూ చంకలు కొట్టుకుంటున్న మన నేతలు బడాయి మాటలు ఈ రైలు ప్రమాదంతో ఒక్కసారిగా ఆవిరయ్యాయి. రాత్రిపూట ప్రమాదం జరిగిందని, చీకటిలో సహాయ చర్యలు త్వరగా చేయలేకపోయాం అని ప్రకటించడం, ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా గొప్పలు చెప్పుకొంటున్న అధికార పార్టీ నేతలకు చిన్నతనం అనిపించకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ప్రమాదానికి గురైన ప్రయాణీకులు బతికి వున్నారో లేదో కూడా గమనించకుండానే ప్రాణాలతో ఉన్నవారిని కూడా శవాల మధ్య పడవేయడం రైల్వే ఉద్యోగుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ప్రమాదం జరిగిన గంటలోపు వ్యవధిని బంగారు సమయం అంటారు. ఆ బంగారు సమయంలో సకాలంలో సహాయక చర్యలు అంది వుంటే ప్రాణనష్టం కొంతమేరకైనా తగ్గివుండేది. ప్రమాదం జరిగిన వెంటనే రైల్వే అధికారుల కంటే ముందుగా సహాయ కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక ప్రజలకు అభినందనలు. ●

# అన్నదాతలను ఆదుకోవడమే లక్ష్యం కావాలి

డా. లక్ష్మీకాంత్ గోవిందరావు కల్మూర్గే

వ్యవసాయం దేశానికి వెన్నెముక అన్న వాస్తవాన్ని ఎవరూ కాదనలేరు. భారతదేశం వ్యవసాయాధారిత దేశమైనప్పటికీ, భారతదేశంలో రైతులకు తరచుగా అన్యాయం జరుగుతోంది. ఈ అన్యాయాన్ని ఛేదించేందుకు అనేక రైతు సంఘాలు, అనేక పార్టీలు అహోరాత్రులు శ్రమించినా ఇప్పటి వరకు ఏ రైతులకు న్యాయం జరగలేదు. కానీ తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితికి ఆల్‌టైమ్ పార్టీ అధ్యక్షుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ కష్టపడి తనకు న్యాయం చేసి భారతదేశంలోనే ఆదర్శ ముఖ్యమంత్రిగా నిలిచారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మహారాష్ట్రలో అమలైతే మహారాష్ట్ర రైతాంగం ఆనందంగా ఉంటుందన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వానికి అది సాధ్యంకాదు కాబట్టి బాలి రాష్ట్రాన్ని తీసుకురావడానికి భారత రాష్ట్రసమితి పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ సిద్ధమయ్యారు. తెలంగాణరాష్ట్రం వంటి ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆర్థిక చేయూతనిచ్చేలా సబ్సిడీ పథకాలు అమలు చేస్తేనే రాష్ట్రంలోని రైతులు అభివృద్ధి చెంది వ్యవసాయ వ్యాపారం అభివృద్ధి చెంది మహారాష్ట్ర సుజలం సుఫలం అవుతుందనడంలో సందేహం లేదు. మహారాష్ట్రలో రైతులకు 8 గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా చేస్తున్నారు. దీనిని నియంత్రించకపోవడంతో అనేక సమస్యలు తలెత్తుతున్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ఒక్కోసారి మోటారు కాలిపోవడం, పైప్‌లైన్ పగిలిపోవడం, ఒక్కోసారి విద్యుత్ షాక్‌కు గురై రైతు మృత్యువాతపడుతున్నాడు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు యోజన కింద సీజన్ ప్రారంభం కాకముందే రైతులకు ఎకరాకు ఏడాదికి రూ.10వేలు సాయంగా అందచేస్తోంది. రైతులు, కార్మికులను కేంద్రంగా భావించి పార్టీని జాతీయ స్థాయికి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. సుజలాం సుఫలం అంటే అన్ని చోట్లా పచ్చగా ఉండేలా మొక్కలు నాటే కార్యక్రమాలు అమలు



చేస్తూ రాష్ట్రంలో హరితహారం పథకాన్ని ప్రారంభించారు. ధన్‌గర్, యాదవ్, గొల్ల సమాజం వారి కుటుంబాలకు జీవనోపాధి అందించడానికి, సాంప్రదాయ వ్యాపారం బాగా నడవడానికి మేకల పంపిణీ పథకం అమలు చేయబడింది. తెలంగాణలో ఆయన హయాంలో వైద్యం, విద్య, 24 గంటల కరెంటు, పరిశ్రమలు, వ్యవసాయం, తదితర రంగాలకు చేసిన కృషిని సరిహద్దు ప్రాంతాల్లోని పల్లెలు మెచ్చుకుంటున్నాయి. రైతు చనిపోతే లేదా ఆత్మహత్య చేసుకున్నట్లయితే, రైతుబంధు యోజన పేరుతో ప్రభుత్వం 8 నుండి 15రోజులలోపు అతని ఇంటికి ఐదులక్షల రూపాయలను పంపుతుంది. దళితులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి దళిత సోదరులు పథకాలు అమలు చేస్తున్నారు. వయోభారంతో కంటిచూపు మందగించిన వారి కోసం ప్రభుత్వం కంటి వెలుగు అంటే కంటిచూపు అనే ఉచిత పథకాన్ని అమలుచేస్తోంది. తెలంగాణరాష్ట్రంలో24గంటల కరెంటు,వ్యవసాయానికి సమృద్ధిగా నీరు,నిరుద్యోగులకు ఉపాధి, రైతులకు పథకాలు,దళితులకు పథకాలు, పేదలకు పథకాలు, ఇళ్లులేనివారికి పథకాలు,రాష్ట్రంలేదా ఇంత అభివృద్ధి దృక్పథంతో సత్తాచాటిన రాష్ట్రం. అభివృద్ధి చేసి చూపించాలనే దృక్పథంఉన్న నాయకుడు తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్. వ్యవసాయానికి పారిశ్రామిక హోదా లభించేవరకు దేశం పేరుకు మాత్రమే వ్యవసాయాధారంగా ఉంటుందని,వ్యవసాయానికి పారిశ్రామిక హోదా వస్తేనే ఆదాయం ఉత్పత్తి పెరుగుతాయని బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పారు. సంప్రదాయ వ్యవసాయాన్ని వదలి ఆధునిక వ్యవసాయం ఎలాచేయవచ్చో ప్రతి రాష్ట్రప్రభుత్వం కూడాచర్యలు తీసుకోవాలి.చాలామంది రైతు తండ్రులు కూడా రైతు అల్లుడుని కోరుకోరు.ఎందుకంటే వారు పడిన కష్టాన్ని నా అల్లుడు భరించకూడదనే భావనకూడా ఉంది. భారతదేశం వంటి వ్యవసాయాధారిత దేశంలో రైతుల దుస్థితి తరచుగా తలెత్తడం దురదృష్టకరం. మనం రైతులంకాకపోయినా మనం ఖచ్చితంగా రైతుల కుమా రులం అనేవిషయాన్ని భారతదేశంలో ఎవరూ మరచిపోకూడదు. రైతుల కోసం ఎన్నో పథకాలు అమలుచేస్తామని హామీలు గుప్పి స్తున్న రాజకీయ నేతలు, వాటిని అమలు చేసేటప్పుడు ఒక్క అడుగు వెనక్కి వేస్తున్నారు. ●

# ఉద్దండులను ఉపయోగించుకోలేని బిజెపి!



శ్రీనివాస్ గుండోజు

తెలంగాణలో గత పదేళ్ల కాలాన్ని పరిశీలిస్తే బిజెపి ఎందరో ఇతర పార్టీలకు చెందిన ఉద్దండులను, ప్రముఖులను తమ పార్టీలో చేర్చుకొంది. బిజెపిలో చేరిన కొత్తలో ఆ లీడర్లపై ప్రజల్లో ఎంతో ఇమేజ్ ఉండేది. ఎప్పుడైతే బిజెపి తీర్థం పుచ్చుకున్నారో అప్పటి నుండి వారి ఇమేజ్ క్రమక్రమంగా వారు ప్రజల మనస్సులో చెరిగిపోతూ, మసకబారిపోతూ వస్తూండడం గమనించదగ్గ విషయం. ఇందుకు బిజెపిలో చేరిన ఆయా నాయకుల, నాయకురాళ్ల వ్యక్తిత్వం అలాగే ఉన్నప్పటికీ వారి వారి శక్తియుక్తులను ఇతర పార్టీలు వినియోగించుకున్నంతగా బిజెపి వినియోగించుకోకపోవడమే అనడంలో అభ్యంతరమేమి లేదని భావించవచ్చు. సినీనటి విజయశాంతిని తెరాస తరువాత కాంగ్రెస్ తరువాత బిజెపిలో చేరడం జరిగింది. అయితే ఆమెను బిజెపిలో చేర్చుకోవడంతో ఆమె సినీ గ్లామర్‌ను పార్టీకి అనుకూలంగా వినియోగించుకుంటూనే కెసిఆర్‌తో ఆమెకున్న వైరుధ్యాన్ని సరైన రీతిలో వినియోగించుకొని బిజెపి మైలేజి పొందుతుందని అందరూ భావించారు. కానీ అదేమీ బిజెపి చేయకుండా ఆమె శక్తియుక్తులను అవగింజంతైనా వినియోగించుకోకపోవడం మనం కళ్లారాచూస్తూనే ఉన్నాం. అంతేకాకుండా ఒక నాయకురాలిగా ఆమెకు బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల్లో వచ్చిన గుర్తింపులో కనీసం సగమంతైనా బిజెపిలో రాకపోవడం గమనార్హం. ఒకప్పుడు నాగం జనార్దన్‌రెడ్డి తనదైన వాగ్ధాటితో నిప్పులు కురిపించే పదునైన విమర్శలతో ఎదుటి పార్టీ నాయకులకు కొరకరాని కొయ్యగా ఆయన టిడిపి పార్టీలో ముఖ్యభూమిక పోషించారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం రీత్యా తెలంగాణలో టిడిపి బలహీనపడడంతో చేసేది లేక ఆయన పార్టీ మారాల్సిన గత్యంతరం వచ్చింది. దీనితో ఆయన 2013 సంవత్సరంలో బిజెపిలో చేరారు. ఆయన బిజెపిలో చేరినప్పుడుబిజెపి అమ్ములపొదిలో పదునైన ఆయుధం వచ్చి చేరిందని అందరూ భావించారు. కానీ ఆయన సేవలను, శక్తియుక్తులను, వాగ్ధాటిని బిజెపి సరైన రీతిలో వినియోగించుకోలేకపోయింది. అంతేకాదు బిజెపిలో చేరిన నాటి నుండి ఆయన పార్టీలో కనుమరుగవుతూ చివరికి ఎవరీ నాగం జనార్దన్‌రెడ్డి అన్నంతగా దయనీయ స్థితికి చేరుకోవడంతో 2018లో ఆయన కాంగ్రెస్‌లో చేరారు. ఇప్పుడు ఆయన ఏపార్టీలో ఉన్నారోకూడా ప్రజలకు తెలియకుండా పోయింది. డికె అరుణ కాంగ్రెస్‌లో పేరుగాంచిన మహిళా లీడర్. ఈమె విమర్శలు ప్రత్యర్థిపార్టీకి ఊచకోతను తలపించేవి. కాంగ్రెస్ పార్టీలో ప్రముఖ రాష్ట్రనాయకురాలిగా పేరుగాంచిన డికె అరుణ రాష్ట్రంలో కాంగ్రెస్ బలహీనపడడంతో చేసేది లేక మరో జాతీయపార్టీ అయిన బిజెపిలో చేరింది. ఆమె బిజెపిలో చేరినప్పుడు సైతం ప్రజలు బిజెపికి ఓ పవర్‌ఫుల్ లేడీ టైగర్ లాంటి లీడర్ దొరికిందని, ఇక బిజెపికి తెలంగాణలో తిరుగేలేదనిఅందరూ భావించారు. కానీ డికె అరుణలోని నాయకత్వ పటిమను, వాగ్ధాటిని శక్తియుక్తులను కాంగ్రెస్ పార్టీ వినియోగించుకున్నంతలో బిజెపి ఆవగింజంతైనా ఆమె నాయకత్వాన్ని శక్తియుక్తులను వినియోగించుకోలేదన్నది కాదనలేని వాస్తవం. దీనితో ఒకప్పుడు స్టేట్ రాజకీయాల్లో మీడియా హెడ్‌లైన్స్‌లో చక్కర్లుకొట్టి ప్రజల చర్చల్లో మునిగితేలే శక్తివంతమైన నాయకురాలిగా ఉన్న డికె అరుణ ఇప్పుడు ఏస్థితిలో ఉందో ప్రత్యేకంగా చెప్పనక్కరలేదనుకుంటా. కెసిఆర్ నాయకత్వంలోని తెరాస పార్టీ తొలినాళ్లలో ఉన్న నాయకులలో రఘునందన్ రావు ఒకరు. రాష్ట్ర సాధనలో కృషి చేసిన తెరాస నాయకులలో చెప్పుకోదగిన నాయకులు. వాక్చాతుర్యానికి పెట్టింది పేరు. స్వయంగా లాయర్ కావడంతో ప్రత్యర్థిని ఇరుకున పెట్టే న్యాయపరమైన వ్యాఖ్యలతో పదునైన విమర్శలు చేయడం, ప్రజలను తన ఉపన్యాసాలతో ఆకట్టుకోవడం రఘునందన్ రావు ప్రత్యేకత. అయితే తెరాస నాయకత్వంలో వచ్చిన మనస్పర్థల కారణంగా ఆ పార్టీని వీడిన రఘునందన్‌రావు 2014లో బిజెపిలో చేరారు. ఈయన చేరిక సైతం బిజెపికి అద్భుతంగా కలిసొస్తుందని, బిజెపికి రఘునందన్ రావు రూపంలో మరో వజ్రాయుధం దొరికిందని తెలంగాణ రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే ఆయనను, ఆయనలోని రాజకీయ చతురత, వాక్చాతుర్యాన్ని, నాయకత్వాన్ని వక్తను తెరాస పార్టీ వాడుకున్నంతలో బిజెపి కనీసం పది శాతమైనా వినియోగించుకోలేదని బిజెపిలో రఘునందన్ రావు ప్రస్తుత స్థాయిని చూస్తుంటే అర్థమవుతుంది. తెరాస పునాది రాళ్లలో ఒకరుగా భావించే నాయకులలో ఈటెల రాజేందర్ ఒకరు. రాష్ట్ర సాధనలో కృషి చేసి తెరాస నాయకులలో చెప్పుకోదగిన నాయకులు, వాక్చాతుర్యం కలిగిన బిసి నేతగా ఈటెలకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక ఇమేజ్ ఉంది. ప్రత్యర్థి పార్టీ నాయకులను పదునైన విమర్శలతో సమాధానం ఇస్తూ తెరాసను కంటికి రెప్పలా కాపాడే నాయకునిగా ఈటెల ప్రత్యేకతను చాటారు. అయితే తెరాస నాయకత్వంలో వచ్చిన మనస్పర్థలతో ఆ పార్టీని వీడిన ఈటెల 2021లో బిజెపిలో చేరారు. ఈయన చేరికతో బిజెపిలో అద్భుతాలు జరగవచ్చునని, తెలంగాణలో బిజెపి దిశదశ మారిపోనుందని, ఇతన్ని సరిగా వాడుకుంటే తెలంగాణ బిజెపికి తిరుగుండదని రాజకీయ విశ్లేషకులు భావించారు. అయితే, ఆయనను ఆయనలోని రాజకీయచతురత, వాక్చాతుర్యాన్ని, నాయకత్వాన్ని, శక్తియుక్తులను తెరాస వాడుకున్నంతగా బిజెపి కనీసం పది శాతమైనా వినియోగించుకోకుండా, ఆయనను కేవలం చేరికల కమిటీకి వినియోగించుకోవడం గమనార్హం.పైపెచ్చు బిజెపిలోచేరాక ఆయనకు ప్రజల్లో ఉన్న గుర్తింపు క్రమక్రమంగా తగ్గుతూవస్తోందని ప్రజల్లో అభిప్రాయాలు వెల్లువెత్తుతున్నాయి. ఇంకా చెప్పుకుంటూ పోతే 2022లో బిఆర్‌ఎస్ నుండి బిజెపిలో చేరిపోయిన తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన భువనగిరి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్ 2021లో కాంగ్రెస్ పార్టీ నుండి బిజెపిలో చేరిన చేవెళ్ల మాజీ ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డితో సహా తెలంగాణలో రాష్ట్రస్థాయి నుండి జిల్లాస్థాయివరకు ఎంతోమందిప్రముఖ శక్తివంతమైన నాయకులు పలుపార్టీల నుండి బిజెపిలో చేరి లిస్ట్ చెంతాడంత ఉన్నా వారితో పార్టీ లబ్ధి పొందకపోవడంపై పైపెచ్చు చేరినవారు వారిగతంకన్నా బిజెపిలో చేరిన తరువాత క్రమక్రమంగా వారి ఇమేజ్‌ను దిగజార్చుకుంటూ లైంలైట్‌లో లేకుండాపోవడం మనం గమనిస్తూనేఉన్నాం. అయితే ఇతర పార్టీల నుండి చేరిన శక్తివంతమైన నాయకులద్వారా బిజెపి బలపడకుండా, చేరినవారి ఇమేజ్‌ను దిగజార్చేలా ఇలాంటిచర్యలకు ఎందుకు పాల్పడుతున్నట్లో ఆపార్టీ అభిమానులకుసైతం తెలియకపోవడం ఆశ్చర్యకరమే. అయితే కొందరు విశ్లేషకులు మాత్రం ఈ విషయమై ఎంత బయటిపార్టీల నుండి బిజెపిలోకివచ్చినా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలపై విశ్వసనీయత లేనివారు,ఆర్ఎస్ఎస్ సంస్థలో పని చేయనివారిని బిజెపి పరాయివారిగానే చూస్తుందని అభిప్రాయపడు తున్నారు. వారివాదన నిజమే అయితే ఇక ఇతర పార్టీల నుండి శక్తివంతమైన నాయకులను తమపార్టీలో చేర్చుకోవడం ఎందుకు? పాపం వారిని చేర్చుకొని వారి రాజకీయ భవిష్యత్‌ను కాలరాయడం ఎందుకు? దాని మూలంగా అటు బిజెపి, ఇటు బిజెపిలో చేరిన నాయకులు ఇరువురికీ ఎలాంటిలాభం ఉండదుగా! కేవలం ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలున్నవారు, ఆర్ఎస్ఎస్ సంస్థలో పని చేసిన వారిని మాత్రమే బిజెపిలోనాయకులుగా ఎదగనిస్తే బండిసంజయ్, కిషన్‌రెడ్డి లాంటి నాయకులతో తెలంగాణలోనేకాదు మరే ఇతర దక్షిణాదిరాష్ట్రాలలో సైతం బిజెపి అధికారం అటుంచి కనీసంప్రధాన ప్రతిపక్షహోదాను దక్కించుకోగలదా?అనేవి విశ్లేషకుల ప్రశ్నలుగా వినిపిస్తున్నాయి. ఏదిఏమైనా తమపార్టీలో చేర్చుకునే శక్తివంతమైన నాయకుల శక్తియుక్తులను తమపార్టీకి అనుకూలంగా వినియోగించుకుంటేనే దక్షిణాదిలో బిజెపికి మనుగడఉంటుంది.లేదంటేఅదే నాలుగైదు స్థానాలకు పరిమితమైపోక తప్పదనిరాజకీయ విశ్లేషకుల అభిప్రా యం. ఇప్పటికైనాబిజెపి దక్షిణాదిరాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణరాష్ట్రంలో పార్టీభవిష్యత్ రీత్యాతమపార్టీలోని శక్తివంతమైన నాయ కుల శక్తియుక్తులను రాబోయేఎన్నికల్లో తమ గెలుపునకు అనుకూలంగా వినియోగించుకుంటుందో లేదా ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలు అంటూ తనఓటమికి తామేబాటలు వేసుకుంటుందో తెలియాలంటే రాష్ట్ర రాబోయే అసెంబ్లీఎన్నికల సమయందాకావేచి చూడాల్సిందే. ●

# సీఎం జగన్‌ను కలిసిన టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి తిరుపతిరాయుడు



**విజయవాడ,జూన్8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డిని టీమిండియా మాజీ క్రికెటర్,చైన్నయి సూపర్ కింగ్స్ మేనేజ్‌మెంట్ ఆటగాడు అంబటి తిరుపతి రాయుడు గురువారం కలుసుకున్నారు.తాడేపల్లిలోని సీఎం నివాసంలో అంబటి ముఖ్యమంత్రి జగన్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు.అంబటి రాయుడుతో పాటు సీఎస్‌కె ఫ్రాంచేజీ ఓనర్ ఎన్,శ్రీనివాసన్ కుమార్తె రూపా గురునాధ్‌కుడా సీఎం జగన్‌ను కలుసుకున్నారు.ఈ సందర్భంగా ఇటీవల తమ జట్టు ఐపీఎల్ 2023 ట్రోఫిని సీఎం జగన్‌కు చూపించారు.ఇటీవల ఐపిఎల్ ట్రోఫీని గెలుచుకున్న చైన్నయి సూపర్ కింగ్ క్రికెట్ టీమ్ సభ్యుల ఆటోగ్రాఫ్స్‌తో కూడిన జెర్సీని రూపా గురునాధ్,అంబటి సీఎం జగన్‌కు బహుకరించారు.

ఈ సందర్భంగా ఏపీలో క్రీడారంగం అభివృద్ధి,మౌలిక సదుపాయాల కల్పన ద్వారా క్రీడలను ప్రోత్సహించడానికి తాను ఆసక్తిగా ఉన్నట్లు సీఎం జగన్‌కు అంబటి రాయడు వివరించారు.వారి సూచనలను అనుసరించి ప్రభుత్వం పటిష్టమైన కార్యక్రమాన్ని ప్రభుత్వం రూపొందిస్తుందని సీఎం జగన్ రాయుడుకు చెప్పారు.అంబటి రాయుడు సీఎం జగన్ ఇటీవల కలువడం ఇది రెండో సారి.ఐపీఎల్ ఫైనల్‌కు మందుకు కుడా అంబటి తిరుపతి రాయుడు సీఎం జగన్‌ను కలిసారు.అంబటి రాయుడు రాజకీయాల్లో చేరుతారనే ప్రచారం విస్తృతంగా వ్యాప్తిలో ఉన్న క్రమంలో రాయుడు సీఎం జగన్‌ను కలువడం సర్వత్రా ఆసక్తిగా మారింది.రాష్ట్రంలో అంబటి క్రికెట్ అకాడమీని ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తే అందుకు పూర్తి స్ధాయి సహకారాన్ని అందిస్తామని సీఎం జగన్ చెప్పినట్లు చెబుతున్నారు.రాయుడు మాత్రం తాను రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి సంబంధించిన అంశాలపై సీఎం జగన్‌తో చర్చించినట్లు తెలిపారు.ఐపిఎల్ ట్రోఫీని ఆయనకు చూపిస్తే తమను అభినందించారని తెలిపారు.

## శ్రీశైలం డ్యాంను సందర్శించిన కేంద్ర జలవనరుల శాఖ ఆర్గనైజేషన్ ఇంజనీరు



**శ్రీశైలంప్రాజెక్టు,జూన్08,ప్రభాతవార్త** బహుళార్ధక సాధక ప్రాజేక్టుగా పేరు గాంచిన శ్రీశైలం జలశయంను గురువారంనాడు కేంద్ర జలవనరులశాఖ కమీషన్,కృష్ణ,గోదావరి బేసిన్ ఆర్గనైజషన్ ఇంజనీర్ వీరే ంద్రశర్మ జలశయం ఇంజనీర్లతో కలసి సందర్శించారు.ఈ పరిశీలనలో డ్యామ్ బద్రత నీటి వినియేగం,గ్యాలరీ విబాగం,నీటి నిల్వలు తదితర వంటివాటని క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అనంతరం జలశయం ఇంజనీర్లను పూర్తి స్థాయిలో వివవారలు అడిగితెలుసుకున్నారు.అదే విధంగారానున్న వర్షాకాలంలో జలాశయానికి వరద నీరు వచ్చిచేరితే క్రస్ట్‌గేట్ల పనీతీరు,టెలిమీటర్,గ్యాలరీ,గేజింగ్ పాయింట్ తదితర అంశాలపై వివరాలు ఆరా తీసారు.జలశయాల సందర్శనానంతరం పరిశీలన నివేదిక కేంద్రప్రభుత్వంకు అందజేయనున్నారు.వీరి వెంట స్థానిక జలవనరులశాఖ డ్యూప్యూటి ఎస్.ఈ గంగధర్‌రెడ్డి తదితర ఇంజనీర్లు ఉన్నారు.

# హైదరాబాద్‌లో నేడు, రేపు చేప ప్రసాదం పంపిణీ
## ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భారీ ఏర్పాట్లు

**గోషామహల్,జూన్ 8 ప్రభాతవార్త:** ప్రపంచాన్ని వణికించిన కరోనా మహమ్మారి మూలంగా మూడు సంవత్సరాల తరువాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం కోసం వచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగు కుండా ప్రత్యేక ఏర్పాట్లను చేయాలని వివిధ విభాగాల అధికారులను తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆదేశించారు.

దాదాపు 30 సంవత్సరాల తరువాత మృగ శిర కార్తె మారడంతో చేప ప్రసాదం పంపిణి చేసే బత్తిని సోదరులు ఆస్తమా రోగులకు ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేసిన శిబిరంలో ఆస్తమా రోగులకు ఈనెల 9వ తేదిన శుక్రవారం ఉదయం 7గంటలకు మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌తో కలిసి చేప ప్రసాదాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. ప్రతి యేటా మృగశిర కార్తె జూన్8వ తేదిన ప్రారంభ మవుతుందని వివిధ రాష్ట్రాల నుంచి ఆస్తమా రోగులు చేప ప్రసాదం కోసం తరలి రావడం కనిపించింది.9వ తేదిన ప్రారంభించి 10వ తేది వరకు చేప ప్రసాదం కొనసాగుతుందని బత్తిని కుటుంబ సభ్యులు తెలిపారు.

-ప్రతి యేటా మాదిరిగానే ఈయేడు కూడా ఎగ్జిబిషన్..

గ్రౌండ్స్‌లో జూన్ 9,10 తేదిల్లో జరుగనున్న చేప ప్రసాదం పంపిణికి ప్రభుత్వం తరపున చేయాల్సిన ఏర్పాట్లను పూర్తి చేశారు.భారత దేశంలోని వివిధ రాష్ట్రాలనుంచి వచ్చే ప్రజలందరూ(ఆస్తమారోగులు)తమ వంతు వచ్చే వరకు క్యూలైన్లలో వేచి ఉండి ప్రశాంతంగా ప్రసాదం స్వీకరించి సురక్షితంగా తిరిగి వెళ్లాలని తెలంగాణ పాడిపరిశ్రమ,పశుసంవర్ధకశాఖ మంత్రి తలసానిశ్రీనివాస్‌యాదవ్ కోరారు.వివిధ విభాగాలకు చెందిన జిల్లా అధికారులతో సమీక్షించారు.పోలీసు, రెవెన్యూ, అర్అండ్‌బి.వాటర్ వర్క్స్ మత్స్య,సమాచార,విద్యుత్, వైద్య,జిహెచ్ఎంసి,అగ్నిమాపక,జలమండలి,ట్రాఫిక్ తదితర శాఖల సమన్వయంతో రోగులకు ఎటువంటి ఇబ్బంది అసౌకర్యం కలుగ కుండా అవసరమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు.ముఖ్యంగా పరిస్థితులను ఎప్పటికప్పుడు బేరీజ్ వేస్తూ తగు చర్యలు తీసుకునేందుకు ప్రజలకు తగు సూచనలు అందించేందుకు వీలుగా పోలీసు సమాచార,రెవెన్యూతదితర శాఖల అధికారులతో కూడిన కంట్రోల్ రూంను ఏర్పాట్లు చేశారు.ఇందులో తెలుగు,హిందీ,ఉర్దూ తదితరభాషలో ప్రజలకు సూచనలు ఇచ్చేందుకు అనౌన్సర్లను కూడా ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే బ్యారికేడింగ్,పబ్లిక్ అడ్రస్ సిస్టమ్,సూచికలు,మంచినీరు,షెడ్లు,పారిశుద్ధ్యం వంటి ఏర్పాట్లు పూర్తి చేశారు.రోగులకు అత్యవసర పరిస్దితుల్లో చికిత్సలు అందించడానికి వీలుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో ఆరోగ్య శిబిరాలు 4,అంబులెన్స్ 4,సర్వీసులు,కూడా సిద్దం చేశారు.మత్స్య శాఖ ద్వారా ఇప్పటికే లక్షకు పైగా చేపపిల్లలు సిద్దం చేశారని,34 టోకెన్ కౌంటర్లు,34 చేప పిల్లల కౌంటర్లు ఏర్పాటు చేశారు. తెలిపారు.జలమండలి ద్వారా మంచి నీటి ట్యాంకర్లు త్రాగునీటి ప్యాకెట్లు సిద్ధం చేసినట్లు చేశారు.హైదరాబాద్ ఆర్‌డిఓతో పాటు ఆయామండల తహాసిల్దార్లు ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

-75చోట్ల సిసి కెమోరాలు ఏర్పాట్లు....

నాంపల్లి ఎగ్జిబిషన్‌మైదానంలో జరిగే చేపప్రసాదాన్ని తిలకిచేందుకుగాను సమాచారశాఖ తో పాటు పోలీసులువిభాగం ఎగ్జిబిషన్ మైదానంలో ప్రతి కదలికను తెలుసుకు నేందుకు గాను 75సిసి కెమోరాలు ఏర్పాట్లు చేశారు.చేప ప్రసాదం ముగిసే వరకు కొన సాగుతుంది.

-నగర అదనపు ట్రాఫిక్ కమీషనర్ సుధీర్ బాబు పర్యవేక్షణలో ఈనెల9,10 తేదిలలో చేప ప్రసాదం కోసం వాహానాదారుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.అఫ్జల్‌గంజ్‌వైపునుంచి వచ్చే వాహానాలను ఎంజె మార్కెట్ చౌరస్తానుంచి అబిడ్స్ వైపు వాహానాలను మళ్లిస్తున్నట్లు చెప్పారు.అదే విధంగా నాంపల్లివైపునుంచి గాంధీభవన్ వైపు వచ్చే వాహానాలను బషీర్‌బాగ్ జగ్జీజీవన్ రాం విగ్రహాం నుంచి అబిడ్స్‌వైపు మళ్లించనున్నట్లు వివరించారు.అదేవిధంగా ఎక్‌మినార్ వైపు ట్రాఫిక్ రద్దీని బట్టి తగ్గిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.చేపప్రసాదం కోసం వచ్చేవారు తమ వాహానాలను ఇందిరా ప్రియదర్శిని జూనియర్ కళాశాల,గగహన్ వివహర్,గృహ కాంప్లెక్స్,గాంధీభవన్ టిఎన్‌జి భవన్ ముందు పార్కింగ్ చేసుకో వచ్చునన్నారు.చేప ప్రసాదం కోసం విధులకు వచ్చే అధికారులు తమ వాహానాలను భీమ్‌రాంబాడాలో పారి ్కంగ్ చేసుకోవాలన్నారు.

-దూద్‌బౌలిలో బత్తిని నివాసంలో ప్రత్యేకపూజలు..

బత్తిని హరినాథ్‌గౌడ్ సోదరులు ఈనెల 9వ తేదిన దూద్‌బౌలిలో తమ నివాసంలో ప్రత్యేక పూజలు చేసి చేప ప్రసాదాన్ని భారీ పోలీసు బందోబస్తుమధ్య నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానికి తీసుకు రానున్నట్లు చెప్పారు.34 కౌంటర్ల ద్వారా చేప ప్రసాదాన్ని అందచేయడ జరుగుతుందనా ్నరు.బత్తిని సోదరులు ఉచితంగా చేపప్రసాదం ఆస్తమా రోగులకు అందిస్తున్నారు.ఆర్‌టిసి రైల్వేస్టేషన్లు,బస్‌స్టాండ్‌లతో పాటు విమానాశ్రయం తదితర ప్రాంతాల నుంచి 60 ప్రత్యేక బస్సులు నడుపుతారన్నారు.

-34 కేంద్రాల ద్వారా ప్రసాదం టోకెన్‌ల పంపిణి...

ఎగ్జిబిషన్ గ్రౌండ్ అజంతా గేట్ వద్ద ఏర్పాటు చేసిన 34భారీ కేడ్‌లలోవెళ్లే ఆస్తమా రోగులు అర కిలో మీటర్ తరువాత గాంధీదర్శన్ ముందు 34 కేంద్రాల ద్వారా ఫిషరీస్ డిపార్ట్‌మెంట్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చేప ప్రసాద టోకెన్‌లను కౌంటర్‌లలో తీసుకు వలసి ఉంటుంది.ఈ ప్రాంతంలో ఎలాంటి తొక్కి సలాటకు తావులేకుండా అన్ని విభాగాల అధికారులు ఏర్పాట్లు చేశారు.

## చిత్తూరులో రాజస్థానీ వాసి ఆత్మహత్య

చిత్తూరు, జూన్ 8 ప్రభాతవార్త: రాజస్థాన్ నుండి చిత్తూరు నగరం వచ్చి కార్పెంటర్‌గా జీవనం సాగిస్తున్న చగ్నారామ్(30) బుధవారం రాత్రి తన ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. రాజస్థాన్ రాష్ట్రం నుండి జీవనోపాధి కోసం భార్య పిల్లలతో కొంతకాలం క్రితం చిత్తూరు నగరానికి వచ్చిన చగ్నారామ్ మిట్టూరులోని రంగారెడ్డి వీధిలో నివాసం వుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం రాత్రి భోజనం చేసిన చగ్నారామ్ ఆపై అర్ధరాత్రి ఇంట్లోని ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నాడు. తెల్లవారుజాము 3 గంటలకు చగ్నారామ్ భార్య పపిత తన చిన్నకుమార్తెకు పాలు పట్టించడానికి లేస్తే బెడ్ రూమ్‌లోని ఫ్యాన్‌లో భర్త చగ్నారామ్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొన్నది చూసి షాక్‌కు గురైంది. ఈ మేరకు గురువారం భార్య పపిత చిత్తూరు వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఇన్స్‌పెక్టర్ భాస్కర్ ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎసిబికి చిక్కిన రౌతులపూడి ఎంఇఓ

**రౌతులపూడి, జూన్8, (ప్రభాతవార్త):** రౌతులపూడి మండల విద్యాశాఖ అధికారి ఎస్వీ నాయుడు గురువారం ఏసీబీ వలకు చిక్కారు. ఏసీబీ రాజమహేంద్రవరం అడిషనల్ ఎస్పి సిహెచ్ సౌజన్య తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని బంగారయ్య పేటలో ఉన్న స్వర్ణ భారతి ప్రైవేటు స్కూల్ పది సంవత్సరాల కాల పరిమితికి రికగ్నైజేషన్ అండ్ రెన్యువల్ చేయడానికి కరస్పాండెంట్ ఏంఈఓను సంప్రదించారు. ఈ దరఖాస్తుకు ఎంఈఓ పదివేల రూపాయలు డిమాండ్ చేశారు. రూ.7,500 ఇవ్వడానికి కరస్పాండెంట్ అంగీకరించారు. దీనిపై ఏసీబీ ట్రోల్ ఫ్రీ నెంబర్ 14400కు కరస్పాండెంట్ ఫిర్యాదు చేశారన్నారు. ఈ ఫిర్యాదుపై వలవేశామని ఏఎస్పి తెలిపారు. గురువారం కరస్పాండెంట్ వద్ద నుండి రూ.7500 రూపాయలను ఎంఈఓ గిడజాంలో తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామన్నారు.

ఎంఈఓ తీసుకున్న సొమ్మును పింకు ఇంకుతో పరిశీలించగా లంచం సొమ్ముగా గుర్తించామన్నారు. ఎంఈఓ పై కేసు నమోదు చేసి రాజమహేంద్రవరం ఏసీబీ కోర్టులో హాజరు పరుస్తామని ఏఎస్పి సౌజన్య పేర్కొన్నారు. ఈ దాడిలో ఇన్‌స్పెక్టర్లు వి.పుల్లారావు, డి.వాసు కృష్ణ, బి.శ్రీనివాసరావు, వై.సతీష్, ఎస్సై విల్సన్‌బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## భారీగా పెరిగిన చికెన్ ధరలు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:**చికెన్ ధరలు భారీగా పెరిగాయి. కిలో చికెన్ ధర ఇప్పటి వరకూ 240 రూపాయలు ఉండగా, అది ఇప్పుడు 300 రూపాయలకు చేరింది. దీంతో చికెన్ కొనాలంటేనే మాంసాహార ప్రియులు ఠారెత్తుతున్నారు. ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో కోళ్ల మృత్యువాత పడుతున్నాయి. దీంతో కోళ్ల సంఖ్య తగ్గి చికెన్ ధరలపై ప్రభావం పడుతోంది.

# ఆదాయంలో దూసుకుపోతున్న రవాణా శాఖ

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** ఆదాయంలో రవాణా శాఖ దూసుకుపోతోంది. మే నెలలో ఒక్క పన్నుల ద్వారానే 1,045.30 కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరింది. ఇందులో క్వార్టర్లీ ట్యాక్స్ ద్వారా 9.64 కోట్ల రూపాయలు, లైఫ్ టాక్స్ ద్వారా 699.65 కోట్ల రూపాయలు, గ్రీన్ ట్యాక్స్ ద్వారా 9.64 కోట్ల రూపాయలు, ఫీజుల కింద 83.02 కోట్ల రూపాయలు, సేవ పన్నుల ద్వారా 33.10 కోట్ల రూపాయలు, డిటెక్షన్‌తో 33.10 కోట్ల రూపాయలు ఇలా కేవలం పన్నుల ద్వారానే రవాణా శాఖకు 1,045.30 కోట్ల రూపాయలు చొప్పున ఖజానాకు చేరింది.

గత ఏడాది మే నెలలో 865.73 కోట్ల రూపాయల పన్నులు వసూలు అయితే ఈ ఏడాది ఇదే నెలలో అంతకన్నా 179.57 కోట్ల రూపాయలు ఎక్కువ. ఇక వార్షిక సంవత్సర ఆదాయం విషయానికి వస్తే ఏటా రవాణా శాఖ ఆదాయం పెరుగుతూ వస్తోంది. 2022-23 ఆర్థిక సంవత్సరం మార్చి నాటికి 6,055 కోట్ల రూపాయల చొప్పున ఆదాయం సమకూరింది. ఇదే 2021-22 సంవత్సరంలో 3,971 కోట్ల రూపాయల రెవెన్యూ వచ్చింది. కాగా ప్రతీ ఏటా లక్ష్యాలకు మించి రవాణా శాఖకు ఆదాయం సమకూరుతోంది. కొత్త వాహనాల కొనుగోళ్లు భారీగా పెరగడంతో పాటు, వివిధ పన్నుల వసూళ్లను అధికారులు భారీగా వసూలు చేశారు. ముఖ్యంగా పన్నులు చెల్లించకుండా తిరుగున్న వాహనదారులపై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం ప్రత్యేక దృష్టి సారించింది. కొన్నేళ్లుగా వాహనాల పన్నులు చెల్లించకుండా తిరుగుతున్న వాహనదారుల నుండి సైతం ఈ సారి పన్నులు వసూలు చేశారు.

# 21 రోజుల సంబురాల పేరిట కోట్లు వ్యయం

> 18.25 లక్షల ఎకరాలకు కొత్తగా నీరిచ్చినట్లు చెప్తున్నారు.. శ్వేతపత్రం విడుదల చేయాలి
>
> బిజెపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో 21 రోజుల సంబురాలు చేసుకోంటుందని, మంచినీళ్ల సంబురాల పేరుతో కోట్ల రూపాయలను ఖర్చు చేస్తుందని బిజెపి సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ పొంగులేటి సుధాకర్‌రెడ్డి మండిపడ్డారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు నీటిపారుదల రంగానికి రూ.1లక్షా 55వేల 210 కోట్ల 86లక్షలు రూపాయలు ఖర్చు చేసిందన్నారు. దీనిద్వారా 17లక్షల 23 వేల ఎకరాలకు కొత్తగా సాగునీరు అందించినట్లు చెబుతూ దశాబ్ది ఉత్సవాల పేరుతో విడుదల చేసిన ప్రగతి నివేదికలో చెప్పిందన్నారు. అదే నివేదికలో ఇంకో విచిత్రమైన మాట చెప్పారన్నారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్ట ద్వారానే 18.25లక్షల ఎకరాలకు కొత్తగా సాగు నీరిచ్చామని చెప్పింది. ఇది కాకుండా ఆ ప్రాజెక్ట ద్వారానే 18.82లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించామని చెబుతోంది. ఇదేట్లా సాధ్యం అన్నారు.

అదే నివేదికలో కాళేశ్వరం ప్రాజెక్ట ప్రస్తావన వచ్చినప్పుడు ఈ ప్రాజెక్ట ద్వారా 19లక్షల 63 వేల ఎకరాల ఆయకట్టును సృస్టించనట్లు చెప్పారు. అట్లాగే ఇరిగేషన్‌శాఖ వెబ్‌సైట్‌లో కాళేశ్వరం ద్వారా 57వేల ఎకరాలకు సాగునీరిందించనట్లు చెప్పారు. ఇందులో ఏది నిజం? మీ వన్ని తప్పుడు లెక్కలు, అంకెల గారడి చేస్తున్నారడనానికి చెప్పడానికి ఇంతకంటే నిదర్శనం ఏం కావాలన్నారు.

రీ డిజైన్ల పేరుతో లక్షలపైగా కోట్లు ఖర్చు చేసి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో సాధించేదేమిటయ్య అంటే గుండు సున్నా అన్నారు. ఈ ప్రాజెక్ట వల్ల యేటా విద్యుత్ చార్జీల ద్వారా ప్రజలు మీద పడే భారం ఎంతో తెలుసా? అన్నారు. 8వేల 677 కోట్ల రూపాయలు అన్నారు. అంటే ఒక్క రూ.47వేల ఖర్చు అవుతుందన్నారు. 18.25లక్షల ఎకరాలకు కొత్తగా సాగునీరిచ్చినట్లు చెబుతున్నారు, దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ ఛేశారు. 2014 టిఆర్ఎస్ మేనిఫెస్టోలో ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందిస్తామని హామి ఇచ్చారు. మీరు అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తగా కట్టిన ప్రాజెక్టుల వల్ల ఒక్క ఎకరానికైనా నీళ్లు ఇచ్చారా అంటూ ప్రశ్నించారు. డిఓఈఎస్ లెక్కల ప్రకారం తెలంగాణ భౌగోళిక విస్తీర్ణం 2.76కోట్ల ఎకరాలు ఉంటే 61.77లక్షల ఎకరాలు అని, అటవీ భూమి 34.59లక్షలు, భీడు భూములు 22.33లక్షల ఎకరాలు ఉన్నాయన్నారు. నీళ్ల, నిధులు, నియామకాలు నినాదంతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కెసిఆర్ కారణంగా మన వాటా నీళ్ల కూడా మనకు దక్కకుండా పోయాయన్నారు. ప్రధానంగా కృష్ణా నదీ జలాలను కాపాడడంలో సిఎం కెసిఆర్ పూర్తిగా విఫలం అయ్యారన్నారు.

నేను చెప్పేవన్ని పచ్చి నిజాలే అన్నారు నీకు దమ్ముంటే నేనే చెప్పేది అబద్దాలనుకుంటే బహిరంగ చర్చకు రావాలంటూ సవాల్ విసిరారు. నీటి ప్రాజెక్టుల పేరుతో నవ్వు దోచుకున్నదెంత? నీళ్ల ఇచ్చింది ఎంత? సొంత ఫాంహౌజ్‌కు వాడుకున్నదెంత? నీటి కేటాయింపులలో ఏపికి, మహారాష్ట్రకు దొచిపెట్టింది ఎంత? అంటూ ప్రశ్నించారు. ఈ వివరాలు బయట పెట్టేందుకు తాను సిద్దంగా ఉన్నానన్నారు.

బిజెపి ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదిన ఖమ్మంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. సభకు సంబంధించిన ఏర్పాటు జరుగుతున్నాయని వివరించారు. ఈ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా హాజరు అవుతున్నారన్నారు.

## దేశీయ రూట్లలో 61% తగ్గిన విమాన టికెట్ ధరలు
### కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియా

**న్యూఢిల్లీ, జూన్ 8:** విమానయాన రంగంలో ఢిల్లీనుంచి బయలుదేరే కొన్ని రూట్లలో ఈనెల ఆరవ తేదీ భారీగా తగ్గించాయని, 14నుంచి 61శాతం రేట్లు తగ్గినట్లు ఆశాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా వెల్లడించారు. ఈనెల 6వ తేదీ జరిగిన ఎయిర్‌లైన్స్ సలహా కమిటీ సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. డిజిసిఎ, మంత్రిత్వ శాఖల నిత్యపర్యవేక్షణ కారణంగానే విమానయానరంగంలో రేట్లు గణనీయంగా తగ్గినట్లు సింధియా వివరించారు. ఢిల్లీనుంచి శ్రీనగర్, లేహ్, పూణె, ముంబయి రూట్లకు విమానఛార్జీలు గణనీయంగా తగ్గినట్లు ఆయన చెప్పారు. డిజిసిఎ, మంత్రిత్వశాఖలు నిత్యం ఈ రేట్ల వివరాలను పర్యవేక్షిస్తున్నాయని సింధియా అన్నారు. టికెట్ల ధరలను నిర్ణయించేందుకు ఆల్గోరిథమ్ వ్యవస్థను అనుసరిస్తుందని, వివిధ అంశాలను పరిగణనలోనికి తీసుకోవడంతోపాటు మార్కెట్‌స్థితిగతులను కీలకంగా అంచనావేస్తామన్నారు. విమానసంస్థలకు టికెట్లధరలు ఫిక్స్‌చేసుకునేందుకు హక్కులు ఉన్నాయని, మార్కెట్ నియంత్రణకు అనుగుణంగా ఏవియేషన్ మార్కెట్ వృద్ధిని బట్టి టికెట్లు ఉంటాయన్నారు. మార్కెట్ సీజనల్ డిమాండ్‌కు అనుగుణంగాధరలు ఉంటాయని సామర్థ్యం తక్కువగా ఉండి డిమాండ్ ఎక్కువ ఉన్నా, నిర్వహణ వ్యయాలు తగ్గనిపక్షంలో రేట్లు ఎక్కువ ఉంటాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. అయితే ప్రైవేటు ఎయిర్‌లైన్లకు కూడా సామాజిక బాధ్యత ఉన్నదని, నిర్ణీత పరిమితికి లోబడి టికెట్లధరలు పెంచాల్సి ఉంటుందన్నారు.

## సాగునీరు, విద్యుత్, ఉపాధి, విద్య, వైద్యరంగాల్లో
# దేశంలోనే అగ్రభాగాన తెలంగాణ

- చెరువుల పండుగ కార్యక్రమంలో

### వ్యవసాయ మంత్రి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాగునీరు, విద్యుత్, ఉపాధి, విద్య, వైద్యం తదితర రంగాల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి తెలిపారు. గురువారం వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో మంత్రి నిరంజన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. తాళ్ల చెరువు, అమ్మ చెరువు, నల్ల చెరువు, మర్రికుంట చెరువులపై నిర్వహించిన చెరువుల పండుగ కార్యక్రమంలో సాగునీటికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున హాజరైన మహిళలు , పట్టణ ప్రజలనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ.... సమైఖ్య పాలనలో సాగునీటి కోసం ఎదుర్కొన్న కష్టాలు మళ్లీ రావద్దనే రాష్ట్రంలో సాగునీటి కోసం ప్రత్యేకంగా ప్రాజెక్టులపై దృష్టి సారిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. దేశంలో 60, 70 ఏళ్లుగా ఉన్న రాష్ట్రాల కంటే 9 ఏళ్ల క్రితం ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధిలో అగ్రగామిగా నిలిచిందని మంత్రి పేర్కొన్నారు. సాగునీటి వ్యవస్థ తెలంగాణ రూపాన్ని మార్చిందని వనపర్తి జిల్లా కేంద్రంలోని నల్ల చెరువు ఒకప్పుడు దుర్గంధానికి నిలయంగా ఉండేదని తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డాక మినీ ట్యాంక్ బండ్‌గా మార్చి ఆహ్లాదాన్ని పంచుతున్నామని మంత్రి తెలిపారు. నేడు కృష్ణా నీటితో వనపర్తి చుట్టూ ఉన్న చెరువులు నిండుకుండలా దర్శనమిస్తున్నాయన్నారు. అన్యాక్రాంతమైన రాజనగరం అమ్మ చెరువు, నల్ల చెరువు, మర్రికుంట చెరువులను ఆధునీకరించామని గతంలో చెప్పిన విధంగా ఎవరూ ఊహించని విధంగా చెరువులను బాగు చేయడంతో పట్టణంలో ఇళ్లల్లో ఉండే బోర్లు రీచార్జ్ అయ్యాయని గతంలో నీళ్ల లేక పాడి పశువులు మేతలకు వలస పోయేవని, నేడు పాడి పశువుల పెంపకంతో రైతులు ఆర్థికాభివృద్ధి సాధిస్తున్నారని మంత్రి తెలిపారు. మురికినీళ్లు చెరువుల్లో చేరకుండా నీటి శుద్ధి వ్యవస్థ ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తున్నామని అది పూర్తయితే వనపర్తి మరింత సుందరంగా కనిపిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ లోక్‌నాథ్‌రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి, మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ, బోనాలతో చెరువుల దగ్గరికి వెళ్తున్న మహిళలు

## తెలుగు రాష్ట్రాల్లో ముస్లింలకు ఒబిసి రిజర్వేషన్లు
### జాతీయ బిసి కమిషన్ చైర్మన్ గంగారాం

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:** రిజర్వేషన్లపై జాతీయ బిసి కమిషన్ చైర్మన్ హన్స్‌రాజ్ గంగారాం సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో 4 శాతం ఒబిసి రిజర్వేషన్లను ముస్లిం వర్గాలకు ఇస్తున్నారని ఆరోపించారు. దేశంలో మత ప్రాతిపదికన రిజర్వేషన్ల వ్యవస్థ లేదని, కుల ప్రాతిపదికన జనగణన నిర్వహించడం మా పని కాదన్నారు. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే తాము జనగణన నిర్వహిస్తామని తెలిపారు.

పశ్చిమ బెంగాల్‌లో ఒబిసి రిజర్వేషన్లలో రిగ్గింగ్ జరుగుతోందని బంగ్లాదేశ్ నుండి వచ్చే ముస్లింలతో పాటు, రోహింగ్యాలను కూడా ఒబిసి జాబితాలో చేర్చారన్నారు. దాంతో 118 ముస్లిం కులాలు ఒబిసి రిజర్వేషన్లు పొందుతున్నాయని ఆరోపించారు.

## భారీగా పెరిగిన చికెన్ ధరలు

**హైదరాబాద్, జూన్ 8, ప్రభాతవార్త:**చికెన్ ధరలు భారీగా పెరిగాయి. కిలో చికెన్ ధర ఇప్పటి వరకూ 240 రూపాయలు ఉండగా, అది ఇప్పుడు 300 రూపాయలకు చేరింది. దీంతో చికెన్ కొనాలంటేనే మాంసాహార ప్రియులు ఠారెత్తుతున్నారు. ఈ వేసవిలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో కోళ్ల మృత్యువాత పడుతున్నాయి. దీంతో కోళ్ల సంఖ్య తగ్గి చికెన్ ధరలపై ప్రభావం పడుతోంది. దీనికి తగినట్లుగా వివాహాలు, ఇతర ఫంక్షన్లు వంటి కార్యక్రమాలు జరుగుతుండడంతో చికెన్‌కు డిమాండ్ పెరిగింది. గత నెల కిలో 154 రూపాయలు ఉన్న ధర నెల మధ్యలో 200 రూపాయలకు, నెలాఖరుకు 250 రూపాయలు దాటింది. తాజాగా 300 రూపాయలను చేరుకుంది. ఈ నెల మొత్తం ఇదేధర కొనసాగే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి.

## మొబైల్ రంగానిదే హవా

**పొన్నూరు, జూన్ 8,ప్రభాతవార్త:** ప్రస్తుత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరిగాక మొబైల్ రంగానిదే హవా అని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అన్నారు. స్థానిక జీబీసీ రోడ్డులో శ్రీ ప్రసన్నాంజనేయ మొబైల్ స్టోర్సు గురువారం ఆయన ప్రారంభించారు. నేడు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పెరిగాక సెల్ ఫోన్ కూడా వాడుక వస్తువుగా మారిందన్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ ద్వారా కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ వివిధ రకాల ఫోన్లను ఉపయోగిస్తున్నారన్నారు. వ్యాపారంలో నమ్మకం అవసరమన్నారు. నమ్మకం ద్వారానే వ్యాపారాభివృద్ధి జరుగుతుందన్నారు. నిరుద్యోగులు ప్రభుత్వ కొలువుల కోసం ఎదురు చూడకుండా చదివిన చదువును సద్వినియోగం అయ్యేందుకు ఇలాంటి వ్యాపారాలను స్థాపించి మరికొంత మందికి ఉపాధి చేయూతనివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో షాపు అధినేత, వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు,అంజుమన్ కమిటీ అధ్యక్షుడు షేక్ మస్తాన్(మాము) అమిరినేని సాంబశివరావు, వట్టిప్రోలు రంగారావు తదితరులు పాల్గొన్నారు.



## నూతన వాటర్ ప్లాంట్ ఏర్పాటు

**పొన్నూరు,జూన్ 8,ప్రభాతవార్త:** సంగం డెయిరీ వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకొంటూ, పాల ఉత్పత్తిదారులకు మెరుగైన సదుపాయాలు, లాభాలను చేకూర్చుస్తూ సేవా కార్యక్రమాలలో కూడా ముందుందని సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని ములుకుదురు గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ వీర బ్రహ్మం గారి దేవాలయ ప్రాంగణంలో సంగం డెయిరీ వారి కార్పొరేషన్ సోషల్ రెస్పాన్సిబిలిటీ నిధుల నుంచి నూతనంగా ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను నరేంద్రకుమార్ గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా దేవాలయానికి వచ్చే భక్తుల దాహార్తిని తీర్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాంత వాసులకు తాగునీటి కష్టాలు కూడా తీరే అవకాశం దొరికిందన్నారు.దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొర్రు రామారావు, బొర్రు సాంబశివరావు, షఫూర్, బండ్లమూడి బాబూరావు,డిఇ వెంకటేశ్వరరావు, కె.నరేష్, సందీప్, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.



## బ్లడ్ అసోసియేషన్ సేవలు మరువలేనివి

**పొన్నూరు,జూన్ 8,ప్రభాతవార్త:** పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న సేవలు అమూల్యమైనవని టిడిపి నాయకుడు పఠాన్ ఫిరోజ్‌ఖాన్ అన్నారు. బ్లడ్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తిరుమలశెట్టి ఉమాశంకర్ సమాజాభ్యుదయానికి కృషి చేస్తున్నారన్నారు. ఆయన అడుగుజాడల్లో మరింతమంది పయనించి సమాజానికి మంచి జరిగేవిధంగా చూడాలన్నారు. స్థానిక జెండా చెట్టు వద్ద ఉచిత మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ తిరుమలశెట్టి ఉమాశంకర్ చేస్తున్న సేవలకు ఉభయ తెలుగు రాష్ట్రాలలో పలు అసోసియేషన్లు అవార్డులను కూడా అందజేశాయన్నారు. ఎంతో మంది రక్తదానం చేసి మహాభాగ్యాన్ని తిరుమలశెట్టి పొన్నూరు యువతకు కలిగించారన్నారు. ఈ కార్యక్రమంలో జెను, కాజావలి, గుడివాడ పవన్, జాహ్నవి, కోట సుధీర్, మేఘనాథ్, తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర ప్రచార జాతాను జయప్రదం చేయండి

**పొన్నూరు,జూన్ 8,ప్రభాతవార్త:** కార్మికుల సమస్యల పరిష్కారానికి, కార్మికులందరినీ ఒక్కతాటిపైకి తెచ్చేందుకు నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రచార జాతాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజి పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రచార జాత గురువారం పొన్నూరుకు వచ్చింది. ఈ సందర్భంగా ఐలాండ్ సెంటర్‌లో నాయకులు మాట్లాడారు. మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శినిమ్మగడ్డ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్జీ రంగా వర్ధంతి వేడుక

**పొన్నూరు,జూన్ 8,ప్రభాతవార్త:** ప్రపంచ రైతాంగనేత, భారత రైతాంగ పిత, ప్రముఖ పార్లమెంటేరియన్ ఆచార్య ఎన్జీ రంగా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆచార్య ఎన్జీ రంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కిలారి మాట్లాడుతూ రైతుల, రైతు కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన ఘనత ఆచార్య ఎన్జీరంగాకే దక్కుతుందన్నారు. వ్యవసాయ రంగా బలోపేతానికి ఆచార్య ఎన్జీ రంగా తీసుకొన్న నిర్ణయాలు సత్ఫలితాలను ఇచ్చాయన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్‌గా కూడా పేరు తెచ్చుకొన్న ఘనత ఎన్జీరంగాకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, ఇరిగేషన్ కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి నారాయణరావు, వ్యవసాయ సలహామండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు, ఆకుల జానకిబాబు తదితరులు పాల్గొన్నారు.



## తెదేపాతోనే రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు భరోసా

### -టిడిపి మంగళగిరి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం

**మంగళగిరి, జూన్ 8, ప్రభాతవార్త :** ప్రజల సంక్షేమం,రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా టిడిపి రూపొందించిన మేనిపెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్ళాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.స్థానిక ఎమ్మెస్సెస్ భవన్‌లో టిడిపి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నందం అబద్దయ్య అధ్యక్షతన గురువారం




జరిగింది.సమావేశానికి హాజరైన నాయకులు,కార్యకర్తలు టిడిపి మేనిఫెస్టోపై చర్చించారు.ఈ సందర్భంగా నందం అబద్దయ్య మాట్లాడుతూ మహానాడులో చంద్రబాబు ప్రకటించిన మేనిఫెస్టోపై విస్తృత చర్చ జరుగుతుందన్నారు.తొలివిడత మేనిఫెస్టోను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు,వ్యవస్థలకు నష్టం కలిగిందన్నారు.అబివృద్ధిలో రాష్ట్రం 25సంవత్సరాలు వెనక్కి వెళ్ళిపోయినట్లు చెప్పారు.ముఖ్యంగా యువతకు ఉద్యోగ,ఉపాధి,అవకాశాలు లేవన్నారు.మహిళలకు రక్షణ లేకుండా పోయిందన్నారు.రైతు సమస్యలు వర్ణనాతీతంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.తెదేపా ప్రభుత్వం అధికారంలోనికి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదువుకుంటే అంతమంది పిల్లలకు సంవత్సరానికి రూ.15వేలు చొప్పున తల్లుల ఖాతాల్లో జమచేస్తామని,18నుంచి 59సంవత్సరాల వయస్సు వారికి ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి నెలకు రూ.1500ల చొప్పన వారి ఖాతాల్లో వేస్తామన్నారు.ఏడాదికి 3గ్యాస్ సిలిండర్లు,ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిల ద్వారా సురక్షిత నీరు అందజేస్తామన్నారు.అన్నదాత పథకం ద్వారా రైతులకు ఏడాదికి రూ.20వేలు ఖాతాల్లో వేస్తారని,నిరుద్యోగ యువతకు ఉద్యోగం వచ్చే వరకు రూ.3వేల నిరుద్యోగ బృతి ఇస్తామన్నారు.బిసిల రక్షణకోసం ప్రత్యేక చట్టం తీసుకొస్తామన్నారు.ఈ విస్తృత స్థాయి సమావేశంలో పోతినేని శ్రీనివాసరావు,కేశంనేని శ్రీఅనిత మరి కొంతమంది నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### -ఏరువాక పున్నమి కార్యక్రమానికి భూమి పూజ చేసిన కోనా

**బాపట్లరూరల్, జూన్8,ప్రభాతవార్త :** రైతు సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పనిచేస్తున్నారని మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి అన్నారు. మండల పరిదిలోని వెస్ట్ పిన్నిబోయిన వారి పాలెం గ్రామంలో గురువారం ఏరువాక పున్నమి కార్యక్రమాన్ని మాజి డిప్యూటీస్పీకర్ కోనా రఘుపతి భూమి పూజ చేసి ప్రారంబించారు.ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ రైతే రాజు అనే సిద్దాంతాన్ని నమ్మి రైతు బాగుంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందనే అలోచనతో రైతుల కోసం అనేక సంక్షేమ పదకాలను అమలు చేస్తున్నారన్నారు. రైతు పండించిన ప్రతి పంటకు రైతు నష్ట పోకుండా ప్రభుత్వమే గిట్టుబాటు ధర కల్పించి పూర్తిగా కోనుగోలు చేస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి నాణ్యమైన విత్తనాలు,ఎరువులను సబ్సీడీపై రైతులకు అందిస్తున్న ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు.ఏరువాక పున్నమి కార్యక్రమంలో స్వయంగా పోలంలోకి దిగి పోలాన్ని దున్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డుకమిటి చైర్మన్ దొంతిబొయిన సీతారామిరెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,మార్కెట్‌యార్డు కమిటి వైస్ చైర్మన్ పిన్నిబోయిన ప్రసాద్, మామిదయ్య,సముద్రాలు,రైతులు తదితరులు పాల్గొన్నారు.



## 10 నుంచి పట్టణ పారిశుద్యం,డ్రైనేజ్‌ల పై ప్రత్యేక డ్రైవ్

**బాపట్ల. జూన్8,ప్రభాతవార్త :** బాపట్ల పట్టణంలో ఈ నెల 10వ తేది నుంచి 30వ తేది వరకు పట్టణంలో పారిశుద్యం పై ప్రత్యేక డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమీషనర్ బానుప్రతాప్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణ పారిశుద్యాన్ని మెరుగు పర్చి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడెందుకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమాన్ని బాపట్ల శాసన సభ్యులు,మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి ప్రారంభిస్తారన్నారు. పట్టణంలో ని 34 వార్డులో ని చిన్నచిన్న కాలువలు, డ్రైనేజ్‌లను పూర్తి స్థాయిలో మరమత్తులు చేపట్టడంజరుగుతుందన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని దోమలు,క్రిములు పెరిగే అవకాశం ఉన్న ఒదున ప్రజల ఆరోగ్య పరిరక్షణలో బాగంగా పట్టణంలో ప్రదానమైన తవ్వకాలువ,భీమావారిపాలెం,హానుమంతరావు కాలనీలలో ఉన్న పెద్ద డ్రైన్‌లలో పెరుకు పోయిన చెత్త చెదారాన్ని తొలగిస్తామన్నారు. పట్టణంలో మొత్తం 113 కిలోమీటర్ల మురుగు కాలువలను శుభ్రం చేయడానికి ప్రణాళికలు సిద్దం చేశామన్నారు.సీజనల్ వ్యాదులు ప్రభలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దీని కోసం గుంటూరు నుంచి సుమారు 30 మంది నైపుణ్యం కల్గిన పారిశుద్య కార్మికులను,యంత్రాలను తెప్పించడం జరుగుతుందన్నారు. పట్టణంలోని చిన్న పెద్ద మురికి కాలువలో నీటి పారుదల కు ఎటువంటి అడ్డంకులు లేకుండా చర్యలు చెపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈ శ్రీనివాసరావు,ఉమామహేశ్వరరావు,తదితరులు పాల్గొన్నారు.




## యూపిఐ పేపెంట్‌లో మోసాలు

**బావట్లరూరల్. జూన్8,ప్రభాతవార్త :** యూపిఐ మోసాలు యూజర్ల అప్రమత్తంగా లేకపోవడం వలననే జరుగుతుంటాయని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్‌ప్రధాన కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎవరైన షాపుల వద్ద వస్తువులు కొనుగోలు చేసి నగదు చెల్లిస్తామని మీ ఫోన్ లేదా యూపిఐ పిన్ అడుగుతున్నారంటే మోసం చేస్తున్నారని గ్రహించాలన్నారు. దుకాణదారులు అపరిత వ్యక్తులకు యూపిఐ పిన్నును చెప్పవద్దన్నారు. యూపిఐ మోసాలు పట్ల విజ్ఞతతో ఉండాలన్నారు. సైబర్ నేరస్తుల వలలో పడి డబ్బులు పోగోట్టుకుంటే తిరిగి పొందటం చాల కష్టమన్నారు. జిల్లా ప్రజలు యూపిఐ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. టెక్నాలజి పెరిగినతరువాత నగదు బదిలీ చేయడం ,అన్‌లైన్ పెమెంట్ చేయడం చాలా సులువయిందన్నారు. స్మార్ట్ ఫోన్‌లో పెమెంట్ యాప్ ఉపయోగించి సులువుగా లావా దేవిలు చేస్తున్నారన్నారు. లక్షల రూపాయల లావాదేవిలు కూడా క్షణాల్లో జరిగిపోతున్నాయన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తులు మీ షాపుల వద్ద వస్తువులు కోనుగోలు చేసి ఫోన్‌పే ,గుగుల్ ఫే లేదా ఇతర పెమెంట్ యాప్ ల ద్వారా మీ మోబైల్ ఫోన్ తీసుకుని మీ ఫోన్ నుంచి ముందుగా రూపాయి పంపిన తరువాత యూపిఐలో మని రిక్వెస్ట్ పంపి మీ ఖాతాలోని నగదు మోత్తాన్ని దొంగలిస్తారన్నారు. అందువలన ఎట్టి పరిస్థితుల్లోనూ మీ మోబైల్ ఇతరులకు ఇవ్వడం కాని,ఫోన్‌కు వచ్చిన ఓటిపి ఇతరులకుచెప్పడం చేయకూడదన్నారు. అదే విదంగా గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింక్స్ ఎట్టి పరిస్థితుల్లో క్లిక్ చేయకూడదన్నారు. ఇటువంటి లింక్స్‌తోనే మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. యూపిఐ పెమెంట్ విషయంలో జాగ్రత్తలు తీసుకోకపోతు మోసపోవల్సి వస్తుందన్నారు. ఎవరైనా యూపిఐ పెమెంట్‌లో మోసానికి గురైతే వెంటనే సంబందిత బ్యాంకు ,మీ దగ్గరలో ఉన్న పోలీస్‌స్టేషన్‌కు వెల్లి పిర్యాదు చేయాలన్నారు. అదే విధంగా సైబర్ హెల్ప్ నెంబర్ 1930కు కాల్ చేసి పిర్యాదు చేయాలన్నారు.



## తాగు,సాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ద ప్రాతిపదికన అధికారులు చర్యలు చెపట్టాలి

**బాపట్ల. జూన్8,ప్రభాతవార్త :** తాగు,సాగునీటి సమస్య పరిష్కారానికి యుద్ద ప్రాతిపదికన అధికారులు చర్యలు చెపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా తెలిపారు. స్థానిక కలెకటర్ కార్యాలయంలో గురువారం పచ్చిమ కృష్ణ కెనాల్ నిర్వహాణ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృష్ణా జలాలలను విడుదల చేసిందన్నారు. బుధవారం 500 క్యూసెక్కుల నీరు విడుల అయిందన్నారు. బాపట్ల జిల్లాలో ప్రస్తుతం 49 టిఎంసిల తాగు,సాగునీరు అవసరం ఉందన్నారు. తొలుత మున్సిపాలిటిలోని 3 సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు,గ్రామీణ ప్రాంతాల్లోని 65 సాగునీటి చెరువులు నింపాలని అధికారులను అదేశించారు.తాగు నీటి అవసరాల కొసం కేవలం 4టిఎంసిలు కావాలన్నారు. ప్రస్తుతంవేసవిలో తాగునీటి సమస్య రాకుండా అధికారులు సమగ్ర ప్రణాళికతో తాగునీటి చెరువులను పూర్తిగా నింపాలన్నారు. తదుపరి రైతుల అవసరం మేరకు సాగునీటి చెరువులను నింపాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా కాల్వల వార్షిక నిర్వహణ మరమత్తు పనులను ఇంజనీరింగ్ అధికారులు చెపట్టాలన్నారు. వ్యవసాయ ఖరీఫ్‌సీజన్‌లో వార్షిక ప్రణాళికల మేరకు 65 టిఎంసిల నీరు విడుదల కు ప్రభుత్వం అమోదం తెలిపిందన్నారు. జిల్లాలో 3,79లక్షల ఎకరాల అయకట్టు భూములకు కాలవల ద్వారా సాగునీరుఅందుతుందన్నారు. జిల్లాలో కి ప్రవేశించే సాగర్ జలాలు కోమ్మమూరు కెనాల్‌తో పాటు ప్రధానమైన 5 కాలువల ద్వారా ఆయుకట్టు భూములకు నీరు చెరుతుందన్నారు. జిల్లాలోని కాలువలకు 66 ప్రాంతాల్లో మరమత్తులు చేయడానికి రూ.6,8 కోట్లు నిధులు మంజూరు అయ్యాయన్నారు. వర్షాలు కురకముందే దిగువ ప్రాంతాలకు సాగర్ జలాలు వెల్లేలాగా యుద్ద ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలన్నారు. మురుకి నీటి కాలువల నిర్వహణ శాఖ ద్వారా రూ.2,75 కోట్లతో 29 పనులను చెపడుతున్నామన్నారు. నామినేషన్ పద్దతిలో కొన్ని పనులు,టెండర్ విదానంలో మరి కొన్ని చెపడుతున్నామన్నారు. సమగ్ర ప్రణాళికతో సత్వరమే పనులు పూర్తి చేయాలని అదికారుల నుఅదేశించారు.ఈ కార్యక్రంలో జెసి సిహెచ్ శ్రీధర్,జలవనరుల శాఖ ఎస్ఈ మురళీకృష్ణ,డిఈఎన్‌కెవి ప్రసాదరావు,పచ్చిమకెనాల్ ఈఈ ఎస్ మల్లికార్జున్,ఈఈ,డిఈ,ఎఈలు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించటంలో తల్లిదండ్రుల పాత్ర కీలకం

**బాపట్ల. జూన్8,ప్రభాతవార్త :** విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించటంలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని అసిస్టెంట్ ఎఎంఓ బిళ్ళా మోజెస్ తెలిపారు. పట్టణంలోని అజాద్ స్పెషల్ మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలో జన్‌భాగీదర్ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.తొలుత జన్ బాగీదార్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 3 నుంచి 9వ సంవత్సరాల వయస్సు పిల్లలల్లో భాష పై పట్టు ,గణితంలో పునాది అందించటంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం ఉండాలన్నారు. చిన్నారుల ఉజ్వల భవిష్యత్ కోసం తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం ,కథలు చెప్పడం ,పద్యపఠనం పోటీలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులుఎ గద్దే ప్రసాదరావు,జిల్లా సైన్సు ఆధికారి సాధిక్‌లు విద్యార్థులు తలపెట్టిన పలుకార్యక్రమాలకు జడ్జీలుగా వ్యవహారించారు.ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,తల్లిదండ్రులు,విద్యార్థినీ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మున్సిపల్ కార్మికులను క్రమబద్దీకరించాలి

**రేపల్లెరూరల్, జూన్ 8, ప్రభాతవార్త :** మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేసి పాత పెన్షన్‌ను అమలు చేయాలని, రాష్ట్రంలో అన్ని మున్సిపల్ పట్టణాల్లో సిఐటియు ఆధ్వర్యంలో ప్రచార యాత్ర జరుగుతుందని సిఐటియ బాపట్ల జిల్లా అధ్యక్షులు సి.హెచ్ మణిలాల్ అన్నారు. గురువారం అనంతపురం జిల్లా హిందూపురం నుండి ప్రచార బస్సుయాత్ర ప్రారంభమై రేపల్లెకు వచ్చిన సందర్భంగా రేపల్లె మున్సిపల్ కార్మికులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎపి ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి నాగభూషణం మాట్లాడుతూ రాష్ట్రంలో 120 మున్సిపల్ పట్టణాల్లో , కార్పొరేషన్ నగరాల్లో మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సిఐటియు యూనియన్‌గా యాత్ర ద్వారా కార్మికుల సమస్యలను తెలుసుకోవటం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో 40వేల మంది అవుట్‌సోర్సింగ్ మున్సిపల్ కార్మికులుంటే కార్మికులను ఆప్కాస్ బోర్డులో చేర్చటం ద్వారా కార్మికులు పర్మినెంట్ కాకుండా రాష్ట్ర ప్రభుత్వం దగా చేస్తుందన్నారు. మున్సిపల్ కార్మికులను వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు జాని, దుర్గ, నారాయణ, వీరస్వామి, రబ్బాని, రాజ్యలక్ష్మీ, లత, సిఐటియు రాష్ట్ర నాయకులు వై.నేజాతి, కె.ఆశీర్వాదం, కె.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సంఘాలు బలోపేతం కావాలి

**రేపల్లెరూరల్, జూన్ 8, ప్రభాతవార్త :** మహిళా సంఘాలు బలోపేతం చేయాలంటే ఆ గ్రామంలో ఉన్న మహిళలందరూ ముందుకు రావాలని చైల్డ్ రైట్స్ అడ్వకేసి ఫౌండేషన్ క్రాప్ ప్రోగ్రాం మేనేజర్ యస్.శ్రీనివాసరావు అన్నారు. గురువారం స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల ద్వారా చేయూత మహిళా మార్ట్‌ని రేపల్లెలోని ఓపెన్ థియేటర్‌లో ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. మహిళా మార్ట్‌లో చాలా తక్కువ రేటుకు సరుకులు ఇస్తున్నారని దీనిని అందరిని సద్వినియోగం చేసుకోవాలని తెలియచేశారు. డ్వాక్రా మహిళలు ఈ మార్ట్‌ను ఉపయోగించకోవాలన్నారు. మహిళలు, పిల్లలు అభివృద్ధి చెందాలటే వారికి కనీస సౌకర్యాలు అందించాలని వారిపట్ల వివక్షత చూపరాదని, వారికి అన్నివిధాల సపోర్టు చేయాలని తెలియచేశారు. మన చుట్టు ప్రక్కల గ్రామాల్లో ఎవరైనా మహిళలు డ్వాక్రా సంఘాలు చేరకపోతే చేరే విధంగా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా ఏరియా కోఆర్డినేటర్ పి.రమాదేవి, అసిస్టెంట్ ప్రోగ్రాం మేనేజర్ త్యాగరాజు, మండల సమాఖ్య కార్యదర్శి పి.సునీతా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## ఆటో బ్యాటరీల దొంగ అరెస్టు

**రేపల్లెరూరల్, జూన్ 8, ప్రభాతవార్త :** ఆటో బ్యాటరీలను దొంగతనానికి పాల్పడుతున్న వ్యక్తిని అరెస్టు చేశామని పట్టణ సి.ఐ విజయచంద్ర అన్నారు. గురువారం మండలంలోని పెనుమూడి చెక్‌పోస్టు వద్ద కారుమూరి గ్రామానికి చెందిన నిందితుడు బోగాది నాగయ్య అనే దొంగను అరెస్టు చేయటం జరిగిందని ఆయన తెలియచేశారు. ఇతని వద్ద నుంచి నాలుగు ఆటో బ్యాటరీలు, రెండు ఆటో టైర్లు, రెండు డిస్కులు, ఒక టేబురికార్డర్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. ముద్దాయి క్రాసూరు గ్రామానికి చెందిన జొన్నా సురేష్ అతని యొక్క రెండు ఆటోలకు సంబంధించి ఈ నెల 1వ తేదీన బ్యాటరీలు, ఆటో టైర్లు, డిస్కులు, టేపురికార్డలు దొంగతనం చేసినట్లు ఆటో డ్రైవర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా నిందితుడు పెనుమూడి వద్ద దొరకటంతో అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచామని ఆయన తెలియచేశారు.



## దళితుల ప్రాణాలంటే లెక్కలేని వైకాపా

**తాడేపల్లి, జూన్ 8, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైసీపీ అధికారంలోనికి వచ్చిన తర్వాత హత్యలు నిత్యకృత్యం అయ్యాయని గుంటూరు పార్లమెంట్ ఎస్సీసెల్ అధ్యక్షుడు వేమూరి మైనర్‌బాబు విమర్శించారు.మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్‌లో దళిత నాయకులతో కలసి గురువారం మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మైనర్‌బాబు మాట్లాడుతూ వైసీపీ దాడులపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.దళిత మహిళ



హనుమాయమ్మను వైసీపీ నేత ట్రాక్టర్‌తో తొక్కి చంపడం రాష్ట్రంలో దళితుల పరిస్థితి అద్దం పడుతుందన్నారు.జగన్ అధికారంలోనికి వచ్చిన తర్వాత రాష్ట్రంలో దళితులపై దాడులు,హత్యలు,టిడిపి శ్రేణులపై కేసులు పెరిగిపోయాయన్నారు.అంగన్‌వాడీ కార్యకర్త హనుమాయమ్మ మృతికి కారకులైన వైసీపీ కి చెందిన కొండలరావు,అతని అనుచరులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.టిడిని ఎమ్మెల్యే బాల వీరాంజనేయస్వామి ప్రభుత్వ చర్యలను తప్పుపడుతూ శాంతియుత నిరసనకు దిగిన సందర్భంలో పోలీసులు ఆయన్ను అరెస్టు చేయడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు.ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి వైసీపీ ఇన్‌చార్జీ అశోక్‌బాబు పిలుపునిస్తే పోలీసులు ముందస్తు చర్యలు తీసుకోకుండా చోద్యం చూశారన్నారు.పోలీసుల సహకారంతో జరుగుతున్న వైసీపీ దౌర్జన్యాల్లో మహిళలు,ఎస్సీ,ఎస్టీ,బిసి మైనార్టీ వర్గాల ప్రజలు బాధితులు అవుతున్నారన్నారు.వైసీపీ గుండాలకు స్వేచ్ఛను ఇవ్వడం వల్లనే ఇలాంటి దారుణహత్యలు జరుగుతున్నాయని ఎద్దేవ చేశారు.మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా,ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.సమావేశంలో నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షులు కనికళ్ళ చిరంజీవి,మంగళగిరి నియోజకవర్గ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు యర్రగుండ్ల భాగ్యరావు,నియోజకవర్గ ఎస్సీసెల్ అధికార ప్రతినిధి ఈపూరి పెద్దబ్బాయి,మంగళగిరి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు వెంకట్రావు,ఎస్సీ నాయకులు కట్టేపోగు కిషోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ కాదు జిపిఎస్ అంటూ ఉద్యోగులకు మోసం చేసిన చరిత్ర జగన్‌దే

**: మాజీమంత్రి ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట, జూన్8, ప్రభాతవార్త:** సిపిఎస్ కాదు జిపిఎస్ అంటూ ఉద్యోగులను మోసం చేసిన చరిత్ర జగన్‌దే అని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. గురువారం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముందస్తు ఎన్నికల ఊహాగానాలకు జగన్ తెరదించారని, షెడ్యూల్ ప్రకారమే ఎన్నికలకు వెళ్తామని జగన్ మంత్రి మండలి సమావేశంలో ప్రకటించారన్నారు. ఇప్పటిదాక దోచుకున్నది జగన్‌కు సరిపోదని, ఇంకా దోచుకోవాలనే అలోచన జగన్‌ది అని విమర్శించారు. కేంద్రం విడుదల చేసిన రూ 10వేల కోట్లతోపాటు, పోలవరానికి వచ్చే రూ13 వేల కోట్లు నిధులను కాజేయాలనే జగన్ దురాలోచన అని, ఇంకా పెద్ద ఎత్తున రాష్ట్రాన్ని లూటి చేయాలన్నదే జగన్ ఆలోచన అని ప్రత్తిపాటి అన్నారు. నవరత్నాల పేరుతో ప్రజలను జగన్ మోసం చేశారని, ఎన్నికల మేనిఫెస్టోలో ఎంతవరకు అమలు చేశారో మం త్రులు తెలుసుకోవాలన్నారు. రెండు చేతులతో ఓట్లు వేసిన ఉద్యోగులను కూడా మోసం చేశారని అన్నారు. ఎడాపెడా హామీలు ఇచ్చి వాటిలో 98శాతం కూడా పూర్తిచేయలేదన్నారు. మద్యం, ఇసుక, కేంద్ర ప్రభుత్వ పథకాలలో వాటాలను దోచుకోవడానికి షెడ్యులు ప్రకారం ఎన్నికలని ప్రత్తిపాటి అన్నారు. రాక్షసపాలన అంతమొందించి చంద్రబాబును సిఎం చేయటానికే ఎంతవరకైనా పోరాడతామని అన్నారు. తాను మాట్లాడిన మాటలను తప్పుగా వక్రీకరించి వైకాపా సంకలు గుద్దుకుంటుందని ప్రత్తిపాటి తెలిపారు. కష్టకాలంలో తెలుగుదేశం పార్టీని ఆదుకున్న ప్రతి ఒక్కరికి ఏదో ఒక విధంగా గుర్తింపును ఇచ్చిన పార్టీ తెలుగుదేశం అని అన్నారు. మాతృభూమి రుణం తీర్చుకోవడానికి ఎన్నారైలు చేస్తున్న సహకారాన్ని అభినందిస్తున్నానని, చంద్రబాబు చేస్తున్న పోరాటానికి సహకరిస్తున్నారని, అలాంటి వారందరికి తగిన సమయంలో గుర్తింపు తప్పకుండా వస్తుందిఅని, క్రమశిక్షణకు మారుపేరు తెలుగుదేశం పార్టీ అని ప్రత్తిపాటి తెలిపారు. అధినేత తీసుకున్న నిర్ణయానికి ఎవరైనా కట్టుబడి ఉండాలని తెలిపారు.



# మొబైల్ అన్న క్యాంటిన్ ద్వారా అన్నదాన కార్యక్రమం

**చిలకలూరిపేట, జూన్8, ప్రభాతవార్త:** ఆకలికి రాజకీయం తెలియదన్న విషయం ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తెలుసుకోవాలని టిడిపి బీసిసెల్ పద్మశాలి రాష్ట్ర కార్యదర్శి దామర్ల మనోహర్ అన్నారు. గురువారం పట్టణంలో గడియారస్థంభం సెంటర్‌లో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మొబైల్ అన్న క్యాంటిన్ ద్వారా జరుగుతున్న అన్నదాన కార్యక్రమంలో టిడిపి నాయకలు పాల్గొని అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వం పేదల కడుపునింపేందుకు అన్న క్యాంటిన్లు రాష్ట్ర వ్యాప్తంగా ఎర్పాటు చేసిందని, వైసిపి అధికారంలోకి వచ్చాక అన్న క్యాంటిన్‌లను మూతవేసి పేద ప్రజలకు అన్యాయం చేసిందన్నారు. పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న మొబైల్ క్యాంటిన్ గురువారానికి 10వ రోజుకు చేరింది. ఈరోజు అన్న క్యాంటిన్‌లో వెజ్ బిర్యాని, కుర్మా, పెరుగన్నం, 400మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ మస్తాన్‌వలి, అద్దంకి ఉదయ్‌శంకరసింగ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, షేక్ కరిమ్ తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన చికిత్సకోసం మహిళకు ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, జూన్8, ప్రభాతవార్త:** పట్టణంలోని 7వ వార్డులో నివాసం ఉంటున్న బి కోటేశ్వరమ్మ ఇటీవల ప్రమాదానికి గురి అయ్యారు. ఆమె కుటుంబం ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చికిత్స చేయించుకోలేని పరిస్థితులలో ఉన్నారు. ఈ విషయం మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి రావడంతో గురువారం 7వ వార్డు టిడిపి నాయకుల ద్వారా ఆమెకు రూ10వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించిన ప్రత్తిపాటికి వారి కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షుడు షేక్ బాజీ, పార్టీ నాయకులు గొట్టిపాటి బాబు, షేక్ జహంగీర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



# కె శివపార్వతి భౌతికకాయానికి ఘననివాళి

**చిలకలూరిపేట, జూన్8, ప్రభాతవార్త:** మండలంలోని గంగన్న పాలెంకు చెందిన కొమిరిశెట్టి శివపార్వతి గురువారం మృతిచెందారు. కాగా శాసనమండలి సభ్యుడు, కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ గురువారం ఆమె నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. అదేవిధంగా కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన ముత్యాల నాగేశ్వరరావు భార్య అనంతకుమారి గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ గ్రామంలో ఉన్న వారి నివాసానికి వెళ్లి ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమాలలో మర్రి రాజశేఖర్‌తో పాటు ఆయా గ్రామాల వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**చిలకలూరిపేట, జూన్8, ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా పరిధిలోని పలువురు లబ్దిదారులకు మంజూరు అయిన సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శాసనమండలి సభ్యులు, కృష్ణ, ఎన్‌టిఆర్, గుంటూరు జిల్లాల వైసిపి రీజినల్ కో ఆర్డినేటర్ మర్రి రాజశేఖర్ గురువారం తన నివాసంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురికి ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట, జూన్8, ప్రభాతవార్త:** మండలంలోని కుక్కపల్లివారిపాలెం గ్రామంలో శ్రీ నారా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలువురికి విద్య, వైద్యం నిమిత్తం రూ 1,90,000 గురువారం అందించారు. గ్రామానికి చెందిన 19 మందికి ఒక్కొక్కరికి రూ 10వేల చొప్పున మొత్తం రూ1,90వేలు వారికి అందించారు. అదే విధంగా గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం పునర్నిర్మాణం పనుల నిమిత ం రూ50వేలు తెలుగు యువత మాజీరాష్ట్ర కార్యదర్శి కుర్రా అప్పారావు, పావులూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ కొండ్రగుంట శ్రీనివాసరావు చేతులమీదుగా దేవాలయ కమిటి సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమాలలోగ్రామ సర్పంచ్ కందిమళ్ల రాజరాజేశ్వరి, కందిమళ్ల రమేష్, టిడిపి గ్రామ మాజీ ప్రెసిడెంట్ కట్టా వెంకటేశ్వర్లు, టిడిపి గ్రామ ప్రెసిడెంట్ కొండ్రగుంట చంద్రశేఖర్, సెక్రటరి కె దేవయ్య, కె శ్రీనివాసరావు, కట్టా పూర్ణచంద్రరావు, జెట్టి అజయ్, కట్టా శివనాగరాజు, కుక్కపల్లి వెంకటరావు, కందిమళ్ల శ్రీనివాసరావు, పొన్నం రామాంజనేయులు, కె వసంత్, చుండి వెంకట సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# గురజాలలో ఈదురు గాలులు

**నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు - విరిగిపడిన దుకాణాల పైకప్పు రేకులు**

**గురజాల, జూన్ 8 ప్రభాతవార్తః** గురజాల పట్టణంలో గురువారం సాయంత్రం ఒక్కసారిగా బలమైన ఈదురు గాలులు వీచాయి. వీటి ధాటికి పట్టణంలోని పలుచోట్ల విద్యుత్ స్తంభాలు విరిగిపడ్డాయి. కొన్నిచోట్ల స్తంభాలతో సహా ట్రాన్స్ ఫార్మర్లు నేలపై పడ్డాయి. ఆ సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రాణనష్టం జరగలేదు. విద్యుత్ శాఖాధికారులు ఆయా ప్రాంతాలకు చేరుకొని మరమ్మతులు చేపట్టారు. అలాగే పట్టణంలోని కోర్టు ఎదురుగా ఉన్న దుకాణం పైకప్పు రేకులు ఎగిరిపోయి రోడ్డుపై పడ్డాయి. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.



# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేసిన ఘనత సిఎందే

**నరసరావుపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త :** దేశంలో ఎక్కడ లేని విధంగా ఏపిలో సియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికలలో ఇచ్చిన హామీలనుమేనిఫెస్ట్‌లో చెప్పిన విధంగా చెప్పిన్నట్లు 99శాతం అమలు చేసారని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం స్దానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులకు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ రద్దు చేసారని, రాష్ట్రంలోని 15వేలకాంట్రాక్టు ఉద్యోగుల, కార్మికులను రెగ్యులర్ చేసారని పేర్కొన్నారు. ఉద్యోగులకు గ్యారంటీ పెన్షన్ అందించేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు.అదే విధంగా పోలవరం ప్రాజెక్టును వేగంగా పూర్తి కార్యక్రమం సియం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తుందన్నారు. అక్కడి నిర్వాసితులకు గత చంద్రబాబు ప్రభుత్వం రూ.5లక్షలు నష్టపరిహారం ఇస్తే అందుకు రెట్టింపు సహాయం వారి కుటుంబాలకు చేస్తూ రూ.10లక్షలను సియం జగన్‌అందిస్తున్నారని ఎమ్మెల్యే గోపిరెడ్డి వివరించారు. ఈ ప్రాజెక్టుకు రూ.11,700 కోట్లను కేంద్రం నుండి సియం సాధించారని ఈ సందర్భంగా గుర్తుచేసారు. కేంద్రం నుండి ఆర్థిక లోటులో భాగంగా రూ.10వేల కోట్లు తీసుకుని వచ్చారని తెలిపారు. అదే విధంగా చంద్రబాబు కాపీలు కొట్టి ప్రకటించిన మేనిఫెస్టను ప్రజల నమ్మే పరిస్దితి లేదని తెలిపారు. గతంలో 600కు పైగా హామీలు ఇచ్చి కనీసం 10శాతం సైతం అమలు చేయని చంద్రబాబును ఏ విధంగా ప్రజలు నమ్మతారని అన్నారు. రాష్ట్రంలో ఒక వైపు సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ, రెండవ వైపు అభివృద్ధిని వేగంగా నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికులను రెగ్యులర్ చేయటంతో పాటు కొత్తగా 6800 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇస్తున్నారని తెలిపారు. కొత్తగా అనేక మెడికల్ కళాశాలలు రావటం రాష్ట్రానికి ఎంతో గొప్ప విషయమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు.



# వీరాంజనేయ సహిత లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి శంకుస్థాపన

**నరసరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త :** పట్టణంలోని కోటబజారులో ఉన్న పులుపుల వారి వీధిలో వేంచేసియున్న వీరాంజనేయ సహిత యోగనందలక్ష్మీనరసింహస్వామి వారి దేవాలయాల నూతన నిర్మాణానికి గురువారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యేడాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఆలయ నిర్మాణం రూ.40లక్షల వ్యయంతో జరుగుతుందన్నారు. నిర్మాణానికిసంబంధించి ప్రభుత్వ పరంగా ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. అదే విధంగా స్దానిక పెద్దలు తమ వంతు చేయూత ఇవ్వటం జరుగుతుందన్నారు. ఎన్నో సంవత్సరాల నుండి భక్తులు కోరికగా ఆలయ నిర్మాణం ఉందన్నారు. స్వామి వారి దయతో నాణ్యతతో, వేగంగా ఈ కార్యక్రమం జరగాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అకాంక్షించారు. కార్యక్రమంలో పుడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఆలయ కమిటి సభ్యులు, స్దానిక పెద్దలు పాల్గొన్నారు.

# లైఫ్‌లైన్ హాస్పిటల్ నూతన భవన నిర్మాణానికి భూమిపూజ

**నరసరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త :** లైఫ్‌లైన్ హాస్పిటల్ నూతన భవన నిర్మాణానికి గురువారం భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. హాస్పిటల్ ఛైర్మన్ పేరం రాజానందరెడ్డి, డాక్టర్ రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా లైఫ్‌లైన్ హాస్పిటల్ అందిస్తున్న సేవలు ఎంతోమందికి పూర్తి ఆరోగ్యం అందించటం జరిగిందన్నారు. అత్యధునిక వైద్య సేవలతో పాటు, అధునాతన పరికారలతో ఛైర్మన్ డాక్టర్ పేరం రాజానందరెడ్డి పల్నాడు జిల్లా ప్రజలతో పాటు ప్రకాశం, ఇతర ప్రాంతాల నుండి వచ్చే వారికి సేవలందిస్తున్నారని తెలిపారు. చిలకలూరిపేట రోడ్డులో నూతనంగా స్వంత భవనం ఏర్పాటు చేసుకోవటం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వారికి శుభకాంక్షలు తెలిపారు. అదే విధంగా డాక్టర్ పేరం రాజానందరెడ్డి మాట్లాడుతూ తమ లైఫ్‌లైన్ హాస్పిటల్‌కు ఇప్పటి వరకు సహాకారం అందిస్తున్న వారికి కృతఘ్నతలు తెలిపి, వారి చేయూత భవిష్యత్‌లోనూ ఉండాలని అకాంక్షించారు. విశాలమైన స్వంత భవనంలో త్వరలోనే లైఫ్‌లైన్ హాస్పిటల్ సేవలు అన్నీ వైద్య విభాగాలతో అందించటం జరుగుతుందని డాక్టర్ పేరం రాజానందరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పుడాఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు కొమ్మసాని కమలాకర్‌రెడ్డి, ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.



# ఏషియన్ హాస్పిటల్స్‌లో ఐవిఎఫ్ సేవలు ప్రారంభం

**నరసరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త :** పట్టణంలోని వినుకొండరోడ్డులో ఉన్న ఏషియన్ హాస్పిటల్స్ లో గురువారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డిశ్రీనివాసరెడ్డి ఐవిఎఫ్ సేవలను నూతనంగా ప్రారంభించారు. వైద్యశాల ఛైర్మన్ డాక్టర్ వంశీనాథ్‌రెడ్డి, డాక్టర్ త్రివేణి ఆధ్వర్యంలో గత రెండుసంవత్సరాలుగా అందిస్తున్న సేవలను అభినందించి ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడారు. అనారోగ్యంతో, ఇతర కారణాలతో పిల్లలు లేనిదంపతులకు ఐవిఎఫ్ విధానం ఎంతో సురిక్షతం, సులభమైన పద్దతి అన్నారు. డాక్టర్ త్రివేణి ఈ విధానంలో ప్రత్యేక శిక్షణ పొంది రావటంజరిగిందన్నారు. తక్కువ ఖర్చుతో పేద ప్రజలకు వైద్య సేవలందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వారికి సూచించారు. హాస్పిటల్ ఛైర్మన్ డాక్టర్ వంశీనాథ్‌రెడ్డి, డాక్టర్ త్రివేణి మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి తమను ప్రోత్సాహిస్తున్న అందరికీ కృతఘ్నతలు తెలిపారు. ఆర్థోపెడిక్, జనరల్, గైనిక్ విభాగాలలో ఉన్నత వైద్యసేవలు అందిస్తున్నామని తెలిపారు. ఐవిఎఫ్ సేవలు తీసుకుని రావటం సంతోషంగా ఉందన్నారు. అత్యధునిక పరికరాలు, నిపుణులతో పిల్లలు లేని వారికి మంచి వైద్యసేవలు అందిస్తామని, సద్వినియోగం చేసుకోవాలని ఛైర్మన్ డాక్టర్ వంశీనాథ్‌రెడ్డి, డాక్టర్ త్రివేణి తెలిపారు. కార్యక్రమంలో పుడా ఛైర్మన్ మిట్టపల్లి రమేష్, ప్రముఖులు డాక్టర్ అంజిరెడ్డి, కేర్ కోటిరెడ్డి, కేసరి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



# హలో నేస్తం.. ఆడబిడ్డకు ఆపన్న హస్తం

**గురజాల, జూన్ 8 ప్రభాతవార్తః** చింతలపూడి బ్రదర్స్ చేపట్టిన హలో నేస్తం పేదింటి ఆడబిడ్లకు ఆపన్న హస్తంగా నిలుస్తోంది. పేద కుటుంబానికి చెందిన ఆడబిడ్డ వివాహానికి తాళిబొట్టు, ఉంగరం, పట్టుచీర, సారెను అందించడం హలో నేస్తం ప్రధాన ఉద్దేశ్యం. గురజాల మండలంలో చేపట్టిన ఈ కార్యక్రమం అతి తక్కువ కాలంలోనే ఎంతోమంది పేద ప్రజల మన్ననలు పొందుతోంది. చింతలపూడి బ్రదర్స్ చేపట్టిన ఈ కార్యక్రమానికి ప్రజలు, పెళ్లి కుమార్తెల తల్లిదండ్రులు అభినందనలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. గురజాల పట్టణం, శ్రీనివాసపురం గ్రామంలో గురువారం హలో నేస్తం కార్యక్రమం నిర్వహించారు. బండ్ల బెనర్జీ, మరియమ్మల కుమార్తె జ్యోతి వివాహానికి తాళిబొట్టు, ఉంగరం, పట్టుచీర, సారెను అందించారు. పేద కుటుంబంలో జన్మించిన ఆడబిడ్డకు కొండంత అండగా నిలుస్తున్న చింతలపూడి బ్రదర్స్‌కు బెనర్జీ, మరియమ్మలు కృతజ్ఞతలు తెలిపారు. చింతలపూడి చారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో జాస్తి రామారావు, గమిడి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# పేదవారిని ధనవంతులుగా మార్చడమే తెదేపా లక్ష్యం

**జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ**

**వినుకొండ, జూన్8, ప్రభాతవార్త:** పేదవారిని ధనవంతులుగా మార్చాలనే ఉద్దేశంతో భవిష్యత్‌కు గ్యారెంటీ పేరుతో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి చంద్రబాబు నాయుడు పెద్ద పీట వేస్తూ ప్రకటించిన మేనిఫెస్టోకు మంచి ప్రజాదరణ వస్తుందని జిల్లా తెదేపా అధ్యక్షులు జీ.వీ ఆంజనేయులు అన్నారు. స్థానిక నర్సరావుపేట రోడ్డులోని గంగినేని ఫంక్షన్ హాలు నందు జరిగిన భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జీ.వీ ఆంజనేయులు, నియోజకవర్గ పరిశీలకులు మానుకొండ శివ ప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ మహిళలు, యువత, రైతులు, నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపాలనే లక్ష్యంతో తెదేపా మేనిఫెస్టో చంద్రబాబునాయుడు రూపొందించారన్నారు. మినీ మేనిఫెస్టోపై గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలన్నారు. తెదేపాతోనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారని చెప్పారు. వైకాపా రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. తెదేపా విజయం దిశగా పయనిస్తుందని కార్యకర్తలు, నాయకులు కలసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఆయూబ్‌ఖాన్, గుంటూరు సాంబశివరావు, జరపాల గోవిందునాయక్, మాదినేని ఆంజనేయులు, బాలయ్య, పెమ్మసాని నాగేశ్వరరావు, పి.వి సురేష్‌బాబు, సౌదాగర్‌జానీ , గన్నమనేని వెంకయ్య, దాసయ్య, జగ్గారావు, ముంద్రు సుబ్బారావు, అంజిరెడ్డి, బ్రహ్మయ్య, గంగినేని ఆంజనేయులు, మల్లేశ్వరరావు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శిగా వంకాయలపాటి పేరయ్య నియామకం

**వినుకొండ, జూన్8, ప్రభాతవార్త:** నూజెండ్ల మండలం పాతనాగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన వంకాయలపాటి పేరయ్య రాష్ట్ర తెలుగు రైతు కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు వంకాయలపాటి పేరయ్యకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వంకాయలపాటి పేరయ్య జిల్లా తెదేపా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులుకు, పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.



# ఘనంగా వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**బొల్లాపల్లి, జూన్8, ప్రభాతవార్త:** మండలంలోని రావులాపురం గ్రామంలో శ్రీ పద్మావతి అలివేలు మంగా సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా గురువారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



# శనీశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**వినుకొండ, జూన్8, ప్రభాతవార్త:** విఠంరాజుల్లి వద్ద గల శ్రీ శనీశ్వర స్వామి దేవస్థానం ప్రథమ వార్షికోత్సవం ఈ నెల 9వ తేది పుర్కరించుకొని గురువారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచి సుప్రభాత సేవ, అభిషేకం, అర్చన, పురుషసూక్తి, హోమం, నవగ్రహ హోమం తదితర ప్రత్యేక పూజలు చేశారు. అలాగే సాయంత్రం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు ఆలయ అధ్యక్షులు జానపాటి పరమేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, పెద్దలు పాల్గొన్నారు.



# ఘనంగా సంతాన వేణుగోపాలస్వామి ఆలయ ప్రతిష్ట

**వినుకొండ, జూన్8, ప్రభాతవార్త:** స్థానిక వెల్లటూరు రోడ్డు నందు గల శ్రీ సంతాన వేణుగోపాలస్వామి నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఘనంగా నిర్వహించారు.








ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యేలు జీ.వీ ఆంజనేయులు, మక్కెన మల్లిఖార్జునరావు, మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఆలయ కమిటీ వారు మధ్యాహ్నం భక్తులు, ప్రజలకు భారీ అన్నదానం చేశారు.

# టిడిపి నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

**నరసరావుపేట, జూన్ 8 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం గురువారం పట్టణంలోనిర్వహించారు. కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన అంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. నవ్యాంధ్ర నిర్మాణానికిచంద్రన్న సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. నియోజకవర్గం లోని అన్ని గ్రామాలు, వార్డుల నుండి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు సమావేశానికి హాజరుకావటం సంతోషంగా ఉందని వారు తెలిపారు. నియోజకవర్గంలో అమాయకులపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. 2024లో వైకాపాను ఓడించి రాష్ట్రం నుండి పారి పోయే విధంగా చూడాలన్నారు. వైకాపా ఎమ్మెల్యేలు టిడిపి వారిని వేధిస్తున్నారని పేర్కొన్నారు. అన్నీ వ్యవస్దలలో అవినీతి అకాశం అంతా పెరిగిపోయిందని ఇందుకు ప్రభుత్వ తీరు కారణమని తెలిపారు. వైకాపా తిరిగి అధికారంలోకి వస్తే ప్రజలు అస్తులకు సైతం రక్షణ ఉండాదని డాక్టర్ అరవిందబాబు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వేములపల్లి వెంకట నరసయ్య, కొల్లి బ్రహ్మయ్య, పులిమి రామిరెడ్డి, కుమ్మేత కోటిరెడ్డి, శేఖర్, కొట్ట కిరణ్, షరీఫ్, సుబ్బారావు, జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఏవిఆర్ నియామకం

**నరసరావుపేట టౌన్, జూన్ 8 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పట్టణానికి చెందిన ఏవిఆర్ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధ్యక్షులు జివి ఆంజనేయులు ఆయనకు నియామకపత్రం అందించారు. ఈ సందర్భంగా జివి ఆంజనేయులు మాట్లాడుతూ పార్టీకి ఎన్నో సంవత్సరాల నుండి సేవలందిస్తున్న ఏవిఆర్‌కు గౌరవప్రదమైన బాధ్యతలను ఇవ్వటం జరిగిందని తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏవిఆర్ మాట్లాడుతూ తన పై నమ్మకంతో ఇచ్చిన పార్టీ బాధ్యతాలను విజయవంతం చేస్తామన్నారు. పార్టీ జిల్లా అధ్యక్షులు జివి ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబుకు ఆయన కృతఘ్నతలు తెలిపారు.



# "జనసేన వారాహి యాత్ర"ను విజయవంతం చేయండి

**-నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు**

**మంగళగిరి, జూన్ 8, ప్రభాతవార్త :** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన వారాహి యాత్రను విజయవంతం చేయాలని మంగళగిరి నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన "వారాహి యాత్ర"కు సంబంధించిన పోస ్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిల్లపల్లి మాట్లాడుతూ పవన్‌కల్యాణ్ వారాహి యాత్ర ఉభయ గోదావరి జిల్లాల్లో జూన్ 14న మొదలవుతుందన్నారు. ఈ యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను పార్టీ నాయకులతో కలిసి మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో పోస్టర్‌ను ఆవిష్కంచడం జరిగిందన్నారు. ఏపి భవిష్యత్తుకోసం పవన్ కళ్యాణ్ మొదలుపెడుతున్న ఈ వారాహి యాత్ర దాదాపు ఉభయగోదావరి జిల్లాలో 14నియోజకవర్గాల్లో వారాహి యాత్ర కొనసాగుతుందన్నారు. అలాగే ఉభయగోదావరి జిల్లాలో ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాలను, చేనేత కార్మికులను, మత ్స్యకారుల్ని, ప్రజలను కలిసి వారి సమస్యలు తెలుసుకొని, జనసేన పార్టీ అధికారంలోనికి రాగానే భావితరాల భవిష్యత్తుకోసం ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రణాళిక రూపొందించడానికి ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా వారాహి యాత్ర పవన్‌కల్యాణ్ చేయనున్నారని అన్నారు. మంగళగిరి నియోజకవర్గ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు, అభిమానులు అందరూ భారీగా ఈ యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంటిఎంసి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీరావు, చేనేత విభాగం రాష్ట్ర కార్యదరి ్శ జంజనం వెంకట సాంబశివరావు, ఎంటిఎంసి మైనార్టీ సెల్ కోఆర్డినేటర్ షేక్ సుభాని, మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, చిల్లపల్లి యూత్ సభ్యులు బేతపూడి దీపక్, నాగరాజు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# 10న ఎస్‌ఆర్‌ఎంలో విద్యా,పారిశ్రామిక రంగ నిపుణుల సదస్సు

**-వివిధ రాష్ట్రాల నుంచి పారిశ్రామికవేత్తలు,విద్యానిపుణులు రాక**

**మంగళగిరి, జూన్ 8, ప్రభాతవార్త :**

ఏపి ఎస్‌ఆర్‌ఎం విశ్వవిద్యాలయంలో ఈనెల 10వ తేదిన విద్యా,పారిశ్రామిక రంగ నిపుణుల ప్రత్యేక సదస్సు జరగనుంది. జాతీయ విద్యా విధానంలో పొందుపరిచిన మార్గదర్శకాలకు అనుగుణంగా విద్యా సంబంధమైన సమర్థతను సాధించేందుకు అవసరమైన పాఠ్య ప్రణాళికను పునరుద్ధరించే ప్రక్రియలో భాగంగా యూనివర్సిటీ జాతీయ స్థాయిలో ఈ సదస్సును ఏర్పాటుచేసింది. వివిధ రాష్ట్రాల నుంచి పేరున్న పారిశ్రామికవేత్తలు, విద్యానిపుణులు, అభ్యాసకులు సదస్సుకు హజరవుతున్నారు. పరిశ్రమల ప్రగతికి దోహదపడే పాఠ్య ప్రణాళికలను రూపొందించడమే కాకుండా ఉన్నత విద్యలో ఎదురయ్యే సవాళ్ళను పరిష్కరించే దిశగా సదస్సు నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వి.వినోద్‌కుమార్, సాగర్ మాల డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దిలీప్‌గుప్తాలు గౌరవాతిధులుగా సదస్సుకు హాజరవుతున్నారు. పాఠ్యాంశంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికత, పారిశ్రామిక పద్ధతులను చేర్చడం ద్వారా ఉన్నత విద్యలో ఆశించిన ప్రగతిని సాధించడమే కాకుండా వివిధ రకాల సమస్యలను పరిష్కరించే వీలుందని ఏపి ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ భావిస్తుంది. రాబోయే ఐదేళ్ళలో విద్యా విషయక శ్రేష్ఠతను సాధించడమే లక్ష్యంగా యూనివరి ్సటీ పనిచేస్తుంది. ఇందుకోసం పేరున్న పారిశ్రామికవేత్తలు, విద్యా నిపుణులను ఒకే వేదికపై సమావేశ పరిచి వారి నుంచి విలువైన సూచనలు స్వీకరించనుంది. ఎడ్యుకేషన్ టెక్నాలజీ కంపెనీలు, అంకుర సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రముఖులు సదస్సుకు హాజరవుతున్నారు. పరి శ్రమల నిపుణులతో కలిసి పనిచేయడం ద్వారా విద్యా సంస్థలు డిజిటల్ రంగంలో అభివృద్ధి చెందడానికి, సరైన నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేయడానికి ఈ సదస్సు దోహదపడుతుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, ఇనో ్ఫసిస్, నెక్టార్ లైఫ్ సైన్సెస్ లిమిటెడ్, టెక్ మహీంద్రా, ఎల్ అండ్ టి వంటి ప్రఖ్యాత కంపెనీల ప్రతినిధులు సదస్సుకు హాజరై విద్యా, పారిశ్రామిక రంగ చర్చల్లో పాల్గొంటారు.

# 23వ సారి రక్తదానం చేసిన జర్నలిస్టు రాము



**తాడేపల్లి, జూన్ 8, ప్రభాతవార్త :** ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఓ పేషెంట్‌కు మంగళగిరి కి చెందిన జర్నలిస్టు డి. రాము రక్తదానం చేశారు. ఇప్పటివరకు పేషంట్లకు 23సార్లు రక్తదానం చేసి ఆదర ్శంగా నిలిచిన జర్నలిస్టు డి. రాము. సా ్థనిక జర్నలిస్టులు రాజకీయ నాయకులు పలువురు అభినందనలు తెలిపారు. మంగళగిరి ఎన్నారై హస్పటల్‌లో ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్‌కు రక్తదానం చేసిన రాముకు పేషెంట్ తాలూకా బంధువులు అభినందనలు తెలిపారు.

# తెదేపా కార్యాలయ ప్రారంభోత్సవానికి తరలిన పార్టీ శ్రేణులు



**భట్టిప్రోలు, జూన్ 8, ప్రభాత వార్త :** నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో నూతనంగా ప్రారంభించనున్న తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రారంభోత్స వానికి మండల కేంద్రమైన భట్టిప్రోలు నుండి తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తూనుగుంట్ల సాయిబాబా ఆధ్వర్యంలో వేమూరు తరలి వెళ్ళారు. ద్విచక్ర వాహనాలపై జెండాలు అలంకరించి ర్యాలీగా అధిక సంఖ్యలో బయలుదేరి వెళ్ళారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ రానున్న రోజుల్లో రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతుందని, చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టిన పేద బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తారన్నారు. నిరుద్యోగులకు అండగా ఉంటారని, రాష్ట్రంలోని అక్క చెల్లమ్మలు, మరియు రైతన్నల ఆశాజ్యోతిగా చంద్రబాబు నాయుడు పలు పథకాలు చేపట్టి చేదోడువాదోడుగా ఉంటారన్నారు. తొలుత భట్టిప్రోలు పార్టీ కార్యాలయంలో పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాత్రం నారాయణ, వేల్పూరి నాగేశ్వరరావు, మంద్రసునీల్‌బాబు, వాసుమిల్లి ప్రకాష్, కొమరాబత్తుని వెంకయ్య, మంద్రు దానియేలు, సురేంద్ర, వాకా శేషుబాబు, దీపాల శివప్రసాద్, కూరపాటి రఘురామయ్య, పులి, డోలా శివకుమార్, అనగాని ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

# పాడి పరిశ్రమ రైతులకు భీమా



**భట్టిప్రోలు, జూన్ 8, ప్రభాత వార్త :** పాడి పరిశ్రమ రైతులకు భీమా వంటిదని హెరిటేజ్ రీజనల్ ఇన్‌చార్జి మెరుపు వరప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని రాచూరు, ఆలమూడి గ్రామంలో హెరిటేజ్ డైరీ ఆధ్వర్యంలో పాడి రైతులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పాలకు మంచి గిరాకీ ఉందన్నారు. పాల ఉత్పత్తికి రైతులకు మెలకువలు పాటించాలన్నారు. పాడిచేసే రైతులకు ఉచిత ప్రమాద భీమా పథకం అందుబాటులో ఉందన్నారు. పాడి పశువులకు తక్కువ ప్రీమియంతో డైరీ పాలసీ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. నాణ్యమైన పశుదాన అందుబాటులో ఉందన్నారు. పాలవృద్ధికి హెరిటేజ్ ద్వారా ఆవులు, గేదెలు కొనుగోలుకు రుణ సదుపాయం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సమావేశంలో పలు అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఇన్‌చార్జి షేక్ ఖాదర్‌వల్లి, రూట్ సూపర్‌వైజర్ జొన్న నాగేశ్వరరావు, రాజులపాటి వెంకటేశ్వరరావు, బివి హరికుమార్, తదితర రైతులు పాల్గొన్నారు.

# లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సుః తప్పిన ప్రాణాపాయం



**గురజాల, జూన్ 8 ప్రభాతవార్తః** గురజాల పట్టణంలోని బస్టాండ్ వద్ద ఆర్టీసీ బస్సు గురువారం లారీని ఢీకొంది. బస్సులో సుమారు 30 మంది దాకా ప్రయాణికులు ఉన్నారు. ఈ సంఘటనలో బస్సు ముందు అద్దాల పగిలిపోయాయి. కాగా బస్సులోని ప్రయాణికులకు ప్రాణాపాయం సంబవించలేదు. గుంటూరు నుంచి మాచర్లకు వస్తున్న ఆర్టీసీ బస్సు గురజాల బస్టాండ్‌లో ప్రయాణికులు దిగిన తరువాత మాచర్లకు బయలుదేరుతుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఎవరికీ ఎటువంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

# అభ్యుదయానికి ప్రతిరూపం బొల్లిముంత శివరామకృష్ణ



**తెనాలి, జూన్ 8, ప్రభాత వార్త :** సమాజంలోని అసమానతలను, సమస్యలను కథావస్తువుగా చేసుకుని ఎన్నో నవలలు, కవితలు, వ్రాసి తన రచనల ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని నింపిన అభ్యుదయ వాద ప్రతిరూపం బొల్లిముంత శివరామకృష్ణ అని వక్తలు తమ ప్రసంగాల్లో శివరామకృష్ణకు ఘనంగా నివాళి అర్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్య మండలి తెనాలి శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కఠెవరం దళితవాడలో గురువారం సాయంత్రం బొల్లిముంత శివరామకృష్ణ వర్ధంతిని పురస్కరించుకుని అభ్యుదయ వాదులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు కనపర్తి బెన్‌హర్ అధ్యక్షత వహించగా టిడిపి నాయకులు కంచర్ల ఏడుకొండలు, న్యాయవాది కంచర్ల చంద్రశేఖర్, ప్రజానాట్య మండలి గాయకులు దేవరపల్లి నీలాంబ్రం, రంగిశెట్టి రమేష్, కంచర్ల వెంకటేష్, బెల్లంకొండ వెంకట్, ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు బొల్లిముంత కృష్ణ తదితర ప్రముఖులు శివరామకృష్ణ చిత్రపటం చెంత పువ్వులుంచి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం వక్తలు తమ ప్రసంగాల్లో బొల్లిముంత శివరామకృష్ణ అభ్యుదయ సాహిత్య సేవల గురించి, సమాజంలోని అసమానతలను అధిగమించేందుకు తనదైన పంథాలో పదునైన మాటలతో జనచైతన్యం కోసం జీవితకాలం శ్రమించిన మహానీయుడు బొల్లిముంత శివరామకృష్ణ అని ఘనంగా నివాళులర్పించారు. ఆయన అందించిన సేవలు నేటి అభ్యుదయ వాదులకు స్ఫూర్తిదాయకమని అన్నారు. తొలుత కనపర్తి బెన్‌హర్ అభ్యుదయ గీతాలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పలువురు దళితవాడకు చెందిన నాయకులు, శివరామకృష్ణ అభిమానులు పాల్గొన్నారు.

# పార్టీ విజయం కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

**మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్**

**తెనాలి, జూన్ 8, ప్రభాత వార్త :** ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చి నియంతపాలనతో అన్ని వర్గాల ప్రజలను అవస్థలు పాలు చేస్తున్న సైకో పాలనకు చరమగీతం పాడి పేదల పక్షాన నిలిచే తెలుగుదేశం పార్టీ విజయం కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందని తెనాలి నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎన్‌విఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్ అధ్యక్షతన భవిష్యత్‌కు గ్యారెంటీ అనే అంశంపై నియోజకవర్గ స్థాయి చర్చా వేదిక కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మహానాడులో పార్టీ అధినాయకుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన మినీ మ్యానిఫెస్టో మహాశక్తిపై పలువురు క్రియాశీలక నాయకులు తమ సుదీర్ఘ ఉపన్యాసాల్లో చంద్రన్న ప్రకటించిన పథకాల ద్వారా వనగూరే ప్రయోజనాలను వివరించారు.



ముఖ్యంగా ఆడబిడ్డ నిధి, తల్లికి వందనం, దీపం పథకం ద్వారా మూడు గ్యాస్ బండ్ల ఉచిత పంపిణీ, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం, పేదవాడిని ధనవంతుడుగా మార్చే కార్యచరణ అనే అంశాలపై వక్తలు విపులీకరించారు. తెలుగుదేశం అధినేత చంద్రబాబు వైఎస్‌ఆర్ పథకాలను కాపీ కొట్టారని ఆ పార్టీ నాయకులు ప్రచారం చేసుకోవడాన్ని తమదైన శైలిలో తిప్పికొట్టారు. పేద వర్గాలకు అండగా నిలిచింది తెలుగుదేశం పార్టీయేనని ప్రతి పేదవాడికి నిర్దిష్టమైన విధానంతో సంక్షేమాన్ని చేరువ చేసింది తెలుగుదేశం పార్టీయేనని, బిసి, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీ సామాజిక వర్గాలకు రాజకీయంగా ఆర్థికంగా సామాజికంగా కూడా అనేక విధానాలుగా తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నపుడు అందించిన సేవలను వక్తలు విపులీకరించారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చిన జగన్మోహనరెడ్డి రాష్ట్రానికి చేసిన మేలు ఏమిటో చెప్పాలన్నారు. ప్రధానంగా కల్తీ మద్యం విక్రయాలు, గంజాయి విక్రయాలు, యువతను మత్తుకు బానిసను చేసే విధానాలు అమలు చేస్తూ తద్వారా వచ్చిన ఆదాయంలో కొంత బాగాన్ని బటన్ నొక్కి సంక్షేమానికి వినియోగిస్తున్నామని ఆర్భాటంగా ప్రచారం చేస్తున్నారని ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. ఇదే సందర్భంలో నియోజకవర్గ పరిశీలకులుగా హాజరైన కరిముల్లా మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ నాయకత్వంలో క్రియాశీలక కార్యచరణ సక్రమ రీతిలో కొనసాగుతుందని రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసే విషయంలో కార్యకర్తలు, నాయకులు సమన్వయంగా పని చేస్తూ పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ తమ సుదీర్ఘ ఉపన్యాసంలో అటు రాష్ట్రంలో, ఇటు నియోజకవర్గంలో అమలవుతున్న నియంత విధానాలను ఎండగట్టారు. రాష్ట్రంలో ఒక సైకో ఉంటే నియోజకవర్గంలో మరో సైకో ఉన్నాడని, వారికి మాట్లాడటం కూడా చేతకాదని, ఒక విధంగా చెప్పాలంటే వారేమిటో వారి విధానం ఏమిటో స్పష్టత లేదన్నారు. అదే విధంగా నియోజకవర్గంలో పార్టీ క్రియాశీలక నాయకులు, గ్రామ స్థాయి నుండి చంద్రన్న ప్రకటించిన మిని మ్యానిఫెస్టో అంశాలను ప్రజలకు మరింత చేరువ చేసి వారిని చైతన్య పరచాల్సిన కార్యచరణకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్ళాలన్నారు. సంపద సృష్టించడం చంద్రబాబుకే సాధ్యమని అలా సృష్టించిన సంపదతో ప్రకటించిన సంక్షేమ ఫలాలు ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా పంపిణీ చేసే సత్తాగల నాయకులు చంద్రబాబేనన్నారు. యువత చైతన్యం దిశగా ముందుకు సాగేందుకు యువనాయకుడు నారా లోకేష్‌బాబు యువగళం పాదయాత్ర ద్వారా యువతకు భరోసాగా ఉన్నారని ఎవరు ఎన్ని చెప్పినా ప్రజలు ఈ సైకో పాలన భరించే పరిస్థితిలో లేదరని రానున్నది తెలుగుదేశం ప్రభుత్వమేనని ఆలపాటి అన్నారు. తెనాలి పట్టణ, మండల కొల్లిపర మండల పార్టీ క్రియాశీలక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మున్సిపల్ 2వ వైస్ ఛైర్మన్‌గా అత్తోట నాగవేణి ప్రమాణ స్వీకారం



**తెనాలి, జూన్ 8, ప్రభాత వార్త :** తెనాలి మున్సిపల్ కౌన్సిల్ వైఎస్‌ఆర్‌సిపి నాయకత్వంలో వైస్ ఛైర్మన్లు ఇద్దరికి అవకాశం కల్పించిన క్రమంలో రెండవ వైస్ ఛైర్మన్‌గా సంవత్సర కాలం పని చేసిన గుంటూరు కోటేశ్వరరావు గత సంవత్సరం డిసెంబర్‌లో రాజీనామా చేసిన నేపథ్యంలో రెండవ వైస్ ఛైర్మన్ పదవిని భర్తీ చేసేందుకు గాను గురువారం కౌన్సిల్ హాలులో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ ఎన్నికల అధికారిగా పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. 25వ వార్డు కౌన్సిలర్ తాడిబోయిన రామయ్య, 40వ వార్డు కౌన్సిలర్ అత్తోట నాగవేణి పేరును 2వ వైస్ ఛైర్మన్‌గా ప్రతిపాదించగా 31వ వార్డు కౌన్సిలర్ బలపరిచారు. మరోకొరు పోటీ లేకపోవడంతో ఎన్నికల అధికారిగా వ్యవహరించిన గీతాంజలి శర్మ అత్తోట నాగమణిని తెనాలి మున్సిపల్ 2వ వైస్ ఛైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి, నాగవేణి చేత ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎక్స్ అఫియో సభ్యులు ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ నాగవేణిని ప్రత్యేకంగా అభినందించారు. అదే విధంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమా, మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, పలువురు నాగవేణి అభిమానులు, వైసిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నాగవేణికి తమ అభినందనలు తెలియజేస్తూ దుశ్శాలువా, పూలదండలో సత్కరించారు.

# మారీసుపేటలో మలేరియా మాసోత్సవ ర్యాలీ



**తెనాలి, జూన్ 8, ప్రభాత వార్త :** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో రావిరవీంద్రనాథ్ నగర్‌లో గురువారం మలేరియా మాసోత్సవాల సందర్భంగా దోమల నియంత్రణపై అవగాహన సమావేశం అనంతరం ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో తెనాలి ఇన్‌చార్జి అసిస్టెంట్ మలేరియా అధికారి వంగల పున్నారెడ్డి మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా దోమల పెరుగుదలను అరికట్టి దోమల ద్వారా వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, బోదకాలు వ్యాధులు సోకకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. ఇంటింటికి వెళ్ళి దోమల నియంత్రణ పట్ల అవగాహన కల్పించారు. శ్రీ కార్యక్రమంలో శ్రీకంఠ ఉమాకాంత్, హెల్త్ సూపర్‌వైజర్ దీపాల శ్రీనివాసరావు, హెల్త్ అసిస్టెంట్ షేక్ రషీద్, షేక్ నవీద్ తదితర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అడుగంటిన భూగర్భ జలాలు

**దుర్గి, జూన్ 8, ప్రభాతవార్త :** దుర్గి మండలంలో భూగర్భ జలాలు అడుగంటి త్రాగునీటి సమస్య తలెత్తింది. సకాలంలో వర్షాలు లేకుండా గ్రామాలలో త్రాగునీటిని అందించే బోరుబావులు అడుగంటిపోయాయి. నీటి సమస ్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదురొ ్కంటున్నారు. ఏ గ్రామంలో పట్టినా త్రాగునీటి సమస్య వెంటాడుతుంది. ధర్మవరం రక్షిత మంచినీటి పథకం నుంచి కొన్ని గ్రామాలకు అందే త్రాగునీరు గ్రామాల్లో పైపులైన్లు సరిగా లేకపోవటంతో ఆ నీరు వృదాగా పోతుంది. మురుగు కాలువల ప్రక్కన పైపులైన్లు ఉండటంతో ఆ నీరు కలుషితమవుతున్నాయి. నీటి సమస్య ఉండటంతో ఆ కలుషిత నీటి కోసంమే పోటీలు పడి పరుగులు తీస్తున్నారు. వర్షాలు లేక బోరులు ఎండిపోయి గ్రామాలల్లో త్రాగునీటి సమస్య తలెత్తినా పరిష్కారానికి ఆశాఖాధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదు. అధికారులు స్పందించి త్రాగునీటి సమస్యవున్న గ్రామాల్లో నీటి సరఫరాను అందించి సమస్యను పరిష ్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# పసుపు మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోళ్ళు



**కొల్లిపర, జూన్ 8 ప్రభాతవార్త:** రైతు భరోసా కేంద్రాలలో పేర్లు నమోదు చేయించుకున్న రైతులు సిబ్బందిని సంప్రదించి తమ పసుపు నాణ్యతను చెక్ చేయించుకోవాలని ఏడిఏ వెంకట్రావు అన్నారు. గురువారం మండల కేంద్రం కొల్లిపరలో ఏడిఏ వెంకట్రావు మార్క్‌ఫెడ్ అధికారులతో కలిసి పసుపు నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ మండలంలో 500 మంది రైతులు ఇప్పటికే తమ పేర్లుమ నమోదు చేయించుకోవటం జరిగిందన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా పసుపును కోనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డీఎం కృష్ణారావు, సీడబ్ల్యూసీ అధికారి అంబేద్కర్, రైతులు పాల్గొన్నారు.

# ఫార్మసీ కళాశాలలో ప్రాంగణ ఎంపిక ఉద్యోగ అవకాశాలు

**తెనాలి, జూన్ 8, ప్రభాత వార్త :** స్థానిక బుర్రిపాలెం రోడ్డులోని ఎస్ఎన్ ఫార్మసీ కళాశాలలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ప్రముఖ సంస్థలైన దివీస్, హెటిరో డ్రగ్స్ అరవిందో కంపెనీల ప్రతినిధులు పాల్గొని విద్యార్థులకు వ్రాత సాంకేతిక మౌకిక పరీక్షలు నిర్వహించిన అనంతరం కళాశాలకు చెందిన 52మందిని ఎంపిక చేయడం పట్ల కళాశాల ప్రిన్సిపల్ వెంకట రమణ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్‌ను, శిక్షణ అధికారి ఆజాద్ ఆలీ ఎంపికైన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్, స్థానిక ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ ప్రత్యేకంగా అభినందించారు.

# తెదేపా నియోజకవర్గస్థాయి విస్తృతస్థాయి సమావేశం

**మాజీ శాసనసభ్యులు యరపతినేని**

**దాచేపల్లి, జూన్ 8, ప్రభాతవార్త:** మహిళ రైతు యువత వెఉకబడిన తరగతుల సాధికారతా బలోపేతంతో పాటు ఇతర సంక్షేమ అభివీద్ధి కార్యక్రమాలతో పేదలను ధనికులుగా తీర్చిదిద్దడానికి తెలుగుదేశం పార్టీ మరియు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన తొలి ఎజండా భవిత్యత్తు గ్యారెంటీ మ్యానిఫెస్టో గురించి గురజాల నియోజకవర్గ స్థాయిలో విస్తృతస్థాయి సమావేశం స్థానిక విజయభాస్కర కళ్యాణ మండపంలో గురువారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమానిక ముఖ్య అతిథులుగా గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు పాల్గొని నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం రైతులు మహిళలు యుకులుబిసి, ఎస్సీ, ఎస్టీ, ముస్లీం మైనార్టీ నాయకులతో భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిఫెస్టో పోస్టర్ని రిలీజ్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యరపతినేని శ్రీనివాసరావు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం గురించి నాయకులతో కార్యకర్తలతో చర్చించడం జరిగింది. భవిష్యత్తు గ్యారెంటీ మ్యానిఫోస్టో లో మహాశక్తి పథకం ,తల్లికి వందనం దీపం పథకం, ఉచిత బస్సు ప్రయాణం, ఆంధ్రప్రదేశ్‌లోని నిరుద్యోగులకు ఉదో ్యగాలు, యువగళం నిధి, అన్నదాత పథకం, బిసీలకు రక్షణ చట్టం, ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీరు, ఐదేళ్ళలో పేదల ఆదాయం రెట్టిపు మొదలగు తేదేపా మ్యానిఫెస్టోలో ని అంశాలపై వివరించడం జరిగింది. ఈ కార్యాక్రమంలో జాతీయ క్రమశిక్షణా సంఘం సభ్యులు గుంటుపల్లి నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి మరియు గురజాల నియోజకవర్గ పరిశీకులు షేక్ ఫిరోజ్, రాష్ట్ర కార్యదర్శి తురకా వీరాస్వామి, రాష్ట్ర టియన్‌టియూసి నేత తంగెళ్ళ శ్రీనివాసరావు, దాచేపల్లి మండల పార్టీ అధ్యక్షులు బెల్లంకొండ చంద్రశేఖర్, గురజాల మండల పార్టీ కన్వీనర్ జమ్మికుంట లక్ష్మీనారాయణ, గురజాల టౌన్ కన్వీనర్ అడపా శ్రీనివాసరావు, పిడుగురాళ్ళ మండల పార్టీ కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, మాచవరం మండల పార్టీ కన్వీనర్ బండిగుంచల వెంకటేశ్వర్లు, పిడుగురాళ్ళ టౌన్ పార్టీ అధ్యక్షులు గొంట్ల శ్రీనివాసరావు, రాష్ట్ర జిల్లా నియెఓజకవర్గ టౌన్ మండల, గ్రామ, వార్డు వివిధ హోదాల్లో ఉన్నటువంటి నాయకలు, క్లస్టర్లు, ఇన్‌చార్జలు, తదితరులు పాల్గోన్నారు.



# త్వరలోనే వరికపూడిశెల పనులు ప్రారంభం

**సాయిమార్కొండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి**

**మాచర్ల, జూన్ 8 ప్రభాతవార్తః** వెల్దుర్తి మండలంలో త్వరలోనే వరికపూడిశెల ప్రాజెక్ట్ పనులను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలనుకుంటున్న తరుణంలో కొందరు మీటింగ్‌లు పెట్టి వరికపూడిశెల ప్రాజెక్ట్ కోసం ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు ఏమీ ప్రయత్నాలు చేయలేదంటూ ఒత్తిడి తెచ్చే ప్రయత్నాలు చేయడం సరికాదని జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ కుర్రి సాయిమార్కొండారెడ్డి, మార్కెట్‌యార్డు ఛైర్మన్ తాడి వెంకటేశ్వరరెడ్డిలు అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పల్నాటి ప్రజల 70 యేళ్ల నాటి కల వరికపూడిశెల అన్నారు. గతంలో టీడీపీ ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేకుండా వరికపూడిశెల ప్రాజెక్ట్ ప్రారంభిస్తామని చెప్పి శంకుస్థాపన చేసిన అనంతరం చేతకాదంటూ చేతులెత్తేసిందన్నారు. తదుపరి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఈ ప్రాజెక్ట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని, ప్రమాదవశాత్తూ ఆయన మరణించారన్నారు. ఎన్నికల సమయంలో పాదయాత్రకు పల్నాడు ప్రాంతానికి వచ్చిన జగన్ అధికారంలోకి రాగానే వరికపూడిశెల ప్రారంభిస్తామని హామీనిచ్చారన్నారు. వైసీపీ అధికారం చేపట్టాక నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, స్థానిక ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలు ఈ ప్రాజెక్ట్ కోసం అనుమతులు కూడా తీసుకొచ్చారన్నారు. ఇటువంటి సమయంలో మీటింగ్‌లు పెట్టి ఒత్తిడి పెంచే ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. వరికపూడిశెల ప్రాజెక్ట్ వైసీపీతోనే సాధ్యమని సాయిమార్కొండారెడ్డి, వెంకటేశ్వరరెడ్డిలు అన్నారు.

# ప్రజలు ఉద్యమిస్తేనే వరికపూడిశెల సాధ్యం

**ఉపాధ్యాయ ఎమ్మెల్సీ లక్ష్మణరావు**

**మాచర్ల, జూన్ 8 ప్రభాతవార్తః** ప్రజలు ఉద్యమిస్తేనే వరికపూడిశెల ప్రాజెక్ట్ సాధ్యమవుతుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. జిల్లాలో తీవ్ర కరువు పీడిత ప్రాంతాలైన నాలుగు మండలాలకు అవసరమైన వరికపూడిశెల ప్రాజెక్ట్ రాజకీయ పార్టీల ఎన్నికల వాగ్ధానంగా మిగిలిపోతోందన్నారు. గురువారం మాచర్ల పట్టణంలోని కోదండ రామాలయంలో వరికపూడిశెల సాధన కోసం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన జరిగిన రౌండ్ సమావేశానికి లక్ష్మణరావు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. పక్కనే కృష్ణానది ప్రవహిస్తున్నప్పటికీ తాగు, సాగునీటికి నోచుకోలేని పరిస్థితిలో ప్రజలు ఉండడం విచారించదగ్గ విషయమన్నారు. నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ కోసం ఈ ప్రాంత ప్రజలు చేసిన త్యాగం మరువలేనిదన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం భూములు కోల్పోయిన వారెందరో ఈ ప్రాంతంలో ఉన్నారన్నారు. కరువుపీడిత ప్రాంతాలైన వెల్దుర్తి, దుర్గి, బొల్లాపల్లి, ప్రకాశం జిల్లాలోని పుల్లల చెరువు ప్రాంతాల్లోని ప్రజలకు వరికపూడిశెల ఒక్కటే సరైన మార్గమన్నారు. మన, పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే వరికపూడిశెల కోసం రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా ఉద్యమించాలన్నారు. ఈ ప్రాంతంలో సామాజిక వెనుకబాటుతోపాటు విద్య, వైద్యపరంగా వెనుకబాటు ఉందన్నారు. వెల్దుర్తి మండలంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ప్రతియేటా వేధిస్తోందని, పిల్లలు తక్కువగా ఉన్న తెనాలి ప్రాంతంలో ఉపాధ్యాయుల సంఖ్య అధికంగా ఉంటుందని, అక్కడి ఉపాధ్యాయులను ఇక్కడకు బదిలి చేసినా రానంటారని, వెనుకబాటు తనమే ఇందుకు కారణమని అన్నారు. ఆరు దశాబ్ధాల నుంచి వరికపూడిశెల కోసం ఇక్కడ ఉద్యమాలు జరిగాయని, కేవలం రాజకీయ పార్టీల వారసులుగా చేసిన ఉద్యమాలు ఫలించలేదని అన్నారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకుడు బండ్ల మహేష్, రైతు రాష్ట్ర నేత చలమయ్య, టీడీపీ వెల్దుర్తి మండల నేత కుర్రి శివారెడ్డి, సీఐటీయూ నేత అబ్రహం లింకన్, గిరిజన సంఘ నాయకుడు శ్రీనునాయక్, ఏఐటీయూసీ నాయకుడు బాబురావు, సీఐటీయూ నాయకుడు ఆంజనేయులు నాయక్, ఏపూరి గోపాలరావు, ప్రజా సంఘాల నాయకులు ఉల్లిగడ్డల నాగేశ్వరరావు, షేక్ మస్తాన్ రూబెన్ తదితరులు పాల్గొన్నారు.

**గ్యారెంట్ పెన్షన్ స్కీంను వ్యతిరేకిస్తున్నాం ః ఎమ్మెల్సీ లక్ష్మణరావు**

రాష్ట్ర ప్రభుత్వం మంత్రి మండలి తీర్మాణాల్లో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చే పెన్షన్ స్కీములో ఓల్డ్ పెన్షన్ స్కీముకు బదులు గ్యారెంటీ పెన్షన్ స్కీం తెస్తామన్నారని, దీన్ని పీడీఎఫ్ ఎమ్మెల్సీలుగా వ్యతిరేకిస్తున్నామన్నామని ఎమ్మెల్సీ లక్ష్మణరావు అన్నారు. గురువారం మాచర్ల పట్టణంలో వరికపూడిశెల సాధన కోసం ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యాన నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరైన ఆయన సమావేశం అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఎన్నికలకు ముందు పాదయాత్రలో జగన్‌మోహన్‌రెడ్డి సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపీఎస్ తెస్తామన్నారని, తాము దాన్నే డిమాండ్ చేస్తున్నామని చెప్పారు. 10 వేల మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులరైజ్ చేయడాన్ని తాము ఆహ్వానిస్తున్నామన్నారు. ఉద్యోగుల బదిలీ ప్రమోషన్లు ఉమ్మడి గుంటూరు జిల్లా ఆధారంగా జరుగుతున్నాయని, పల్నాడి జిల్లాలోని ఖాళీలన చూపడం లేదని అన్నారు. దీనివల్ల పల్నాడు జిల్లాలో ఖాళీలు భర్తీ అయ్యే అవకాశమే లేదన్నారు. వైసీపీ ప్రభుత్వ ఏర్పడ్డాక నాలుగేళ్లలో ఒక్క డీఎస్సీ కూడా ప్రకటించలేదని, రాష్ట్రంలో 25 వేలకు పైగా ఉపాధ్యాయులు పోస్టులు ఖాళీగా ఉన్నాయని చెప్పారు. మాచర్లలో పీజీ సెంటర్ ఏర్పాట చేయాలని నాగార్జున యూనివర్సిటీ తీర్మాణం కూడా చేసిందన్నారు. ఆయన వెంట సీఐటీయూ జిల్లా నాయకుడు విజయ్‌కుమార్ ఉన్నారు.

# మెర్సీ కిల్లింగ్‌కు అనుమతి కోరిన జ్ఞానవాపి పిటిషనర్



**లక్నో, జూన్8:** వారణాసి జ్ఞానవాపి మసీదు కేసుకు సంబంధించి పిటిషన్లు వేసిన అయిదుగురు బృందంలోని రాఖీసింగ్ అనే మహిళ తన పిటిషన్‌ను విత్‌డ్రా చేసుకున్నారు. తనకు అనాయాస మరణం ప్రసాదించాలని కోరుతూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆమెలేఖ రాయడం సంచలనంగా మారింది. జ్ఞానవాపిపై కేసు దాఖలు చేసిన అయిదుగురు మహిళల మధ్య విభేదాలు తలెత్తడం వల్లే రాఖీసింగ్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వేధింపులు తట్టుకోలేక మానసిక క్షోభకు గురవుతున్నానని, అందుకే మెర్సీ కిల్లింగ్‌కు అనుమతించాలని ఆమె కోరారు. అయితే ఈ విషయంలో రాష్ట్రపతి స్పందన కోసం వేచి చూస్తానని ఆ తర్వాతతాను ఓ నిర్ణయాన్ని తీసుకుంటారని ఆమె వెల్లడించారు. తోటి పిటిషనర్లు తనను వేధిస్తున్నట్లు రేఖాసింగ్ రాష్ట్రపతికి రాసిన లేఖలో పేర్కొన్నారు. జ్ఞానవాపి మసీదు కేసులో హిందువుల తరఫున పిటిషన్ వేసిన విశ్వవేదిక్ సనాతన సంఘం అధ్యక్షుడు జితేంద్రసింగ్‌విసేన్‌కు రాఖీసింగ్ బంధువు. తమ కుటుంబం ఆకేసు నుంచి విత్‌డ్రా చేసుకుంటున్నట్లు జితేంద్ర విసేన్ గతవారం ప్రకటించిన విషయం తెలిసిందే. తన భార్య కిరణ్‌సింగ్, కోడలురాఖీసింగ్ కూడాజ్ఞానవాపి సంబంధితకేసుల ఉంచి విముక్తి కోరుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. జానవాపిపై కేసు వేయడం పెద్ద తప్పు అని, హిందూ పిటిషనర్లతో పాటు అనేక మంది నుంచి వేధింపులు ఎదుర్కొంటున్నట్లు ఆయన వాపోయారు. అటువంటి పరిస్థితిలో పరిమిత బలం, వనరులకారణంగా నేను ఇకపై ధర్మం కోసం ఈ యుద్ధం చేయను. అందుకే నేనుఈ కేసు నుంచి వైదొలగుతున్నాను. మతం పేరుతో జిమ్మిక్కులుచేసి తప్పుదోవ పట్టించే వారి చుట్టూ మాత్రమే ఈ సమాజం తిరుగుతోంది అని ఆరోపించారు.

# మృతుల్ని గుర్తించేందుకు కృత్రిమ మేధ



## 45 మంది విషయంలో కచ్చితమైన సమాచారం

## కీలకంగా 'సంచార్ సా' పోర్టల్ సేవలు

## సిమ్‌ల ద్వారా దొరికిన ఆచూకీ

**న్యూఢిల్లీ, జూన్ 8:** ఒడిశాలో మూడు రైళ్లు ఢీకొట్టిన ప్రమాద ఘటనలో గుర్తింపునకు నోచుకోని మృతుల విషయంలో అధునాతన సాంకేతికతపై రైల్వేశాఖ ఆధారపడుతోంది. వేలిముద్రలు, సిమ్‌కార్డులు సహా సాంకేతికంగా ఏ చిన్న ఆధారం లభ్యమైనా మృతదేహాలను ఆయా కుటుంబాల వారికి అప్పగించాలని ప్రయత్నాలు చేస్తోంది. 288 మంది మృతుల్లో 83 మంది గుర్తింపు ఇంతవరకు పూర్తికాలేదు. మృతుల వేలిముద్రలు సేకరించి, వారి ఆధార్ వివరాల ద్వారా కుటుంబసభ్యుల గురించి తెలుసుకునేందుకు 'విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' (ఉడాయ్) బృందాన్ని బాలేశ్వర్‌కు పిలిపించాలని తొలుత భావించారు. చాలా మంది చేతుల వేళ్లు బాగా దెబ్బతినడంతో అది ఫలించలేదు. దీంతో కృత్రిమ మేధస్సు ఆధారంగా పనిచేసే సంచార్ సాథీ పోర్టల్‌ను ఉపయోగిస్తునానరు. 64 మృతదేహాల విషయంలో ఈ పోర్టల్‌పై ఆధారపడగా 45 కేసుల్ని విజయ వంతంగా గుర్తించగలిగింది. వినియోగదారులు తమ పేరుపై ఎన్ని సిమ్ కార్డులు జారీ అయ్యాయో తెలుసుకునేందుకు, పోగొట్టుకున్న స్మార్ట్‌ఫోన్లను బ్లాక్ చేసేందుకు ఈ వెబ్‌సైట్‌ను ఉద్దేశించిన విషయం విదితమే. ఐటి శాఖకూ మంత్రిగా ఉన్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవే దీనిని ఇటీవల ప్రారంభించారు. మృతుల ఫొటోల ఆధారంగా వారి ఫోన్ నంబర్లు, ఆధార్ వివరాలను ఈ పోర్టల్ సమకూర్చింది. వీటి ఆధారంగా కుటుంబసభ్యుల్ని సంప్రదించినట్లు అధికారులు తెలిపారు. ప్రమాదం జరగడానికి కొద్దిసేపటి ముందు అక్కడి సెల్‌ఫోన్ టవర్ల ద్వారా ఏయే కాల్స్ వెళ్లాయో తెలుసుకుని, ఆ తర్వాత ఆగిపోయిన ఫోన్లతో ఆ వివరాలను క్రోడీకరించే ప్రయత్నం చేస్తున్నారు.అయితే కోరమండల్ దుర్ఘటన జరిగాక అక్కడ తీవ్రంగా దెబ్బతిన్న రైలు మార్గాన్ని 51 గంటల్లోనే పునరుద్ధరించిన విషయం విదితమే.

దీని కోసం మంత్రిత్వ శాఖ ఎనిమిది బృందాలను నియ మించింది. ఒక్కో దానిలో 70 మంది ఉన్నారు. నాలుగు బృందాలకు డిఆర్ఎంలు, మరో నాలుగు బృందాలకు జీఎంలు నేతృత్వం వహిం చారు.

ఐదు కెమెరాలు నిరంతరం ప్రత్యక్ష ప్రసా రాన్ని ఢిల్లీలోని రైల్‌భవన్‌కు అందించాయి. ఈ సమన్వయం వల్లనే రికార్డు సమయంలో రైళ్ల రాకపోకల్ని పునరుద్ధరించగలిగామని అధికార వర్గాలు తెలిపాయి. 2022లో జర్మనీలోని హనోవెర్‌లో రెండు గూడ్స్‌రైళ్లు ఢీకొంటే పునరుద్ధరణకు 24 రోజులు పట్టిందనీ, గ్రీస్‌లో ఒక ప్రయాణికుల రైలు, గూడ్స్ రైలు ఢీకొంటే ఐదు వారాల తర్వాతే అక్కడ మళ్లీ రైళ్లు నడిచాయనీ గుర్తుచేశాయి.

# భారత సంతతినుద్దేశించి 23న అమెరికాలో మోడీ ప్రసంగం

**వాషింగ్టన్, జూన్ 8:** ప్రధాని మోడీ తన అమెరికా పర్యటనలో ఈనెల 23వ తేదీ ప్రవాసభారతీయులనుద్దేశించి ప్రసంగిస్తారు. అమెరికాలో ఈనెల 21నుంచి 24 వరకూ ప్రధాని అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ ఆహ్వానం మేరకు పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అధ్యక్షుడు జోబైడెన్, ప్రథమ మహిళ జిల్‌బైడెన్‌లు మోడీ గౌరవార్థం శ్వేతసౌధంలో విందును కూడా ఇస్తున్నారు. అలాగే అదేరోజు ప్రధాని అమెరికా పార్లమెంటు ఉభయసభలనుద్దేశించి ప్రసంగిస్తారు. అదే క్రమంలో ఈనెల 23వ తేదీ భారతీయ అమెరికా సంతతినుద్దేశించి ప్రసంగిస్తారని ప్రవాస భారతీయప్రజల నాయకుడు డా.హరత్ బారాయి వెల్లడించారు. అమెరికా మాజీ అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ పేరిట ఈ వేదికను ఏర్పాటుచేసారు. 23వ తేదీ సాయంత్రం ప్రధానిమోడీ ఈ వేదికపై ప్రవాసభారతీయులతో ఇష్టాగోష్టిలో పాల్గొంటారు. ఇదిలా ఉంటే ప్రధాని మోడీ రాకను అటు





రిపబ్లికన్లు, ఇటు డెమొక్రాట్లుకూడా స్వాగతిస్తున్నారు. అమెరికా ప్రతినిధులసభ సభ్యుడు రిచ్ మెక్‌కార్మిక్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పర్యటన ప్రాధాన్యతను హైలేట్‌చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఎంపి జో విల్సన్ మాట్లాడుతూ ప్రధాని మోడీ అమెరికాపర్యటనకు రావడం సంతోషకరమని, రెండుదేశాలమధ్య ఉన్న ఉన్నతస్థాయి సంబంధాలకు ఇదొక నిదర్శనమని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను రెండుదేశాలు ఎంతో గౌరవించుకుంటాయని, చట్టాలను గౌరవించే సాంప్రదాయం ఉన్న రెండుదేశాలమధ్య మరింత సంబంధాలు పటిష్టం కావాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో హ్యూస్టన్‌లో జరిగిన హౌడీమోడీ ఈవెంట్, గార్డెన్స్ హౌస్ ఛాంబర్ కార్యక్రమంలో మోడీకి లభించిన ఆదరణలే ఇందుకు నిదర్శనమని ఈసందర్భంగా పార్లమెంటు ప్రతినిధులు వెల్లడించారు. అమెరికాలో అత్యంత బిజీ షెడ్యూలులో పర్యటిస్తున్న ప్రధానిమోడీ భారతీయ పారిశ్రామిక వేత్తలనుద్దేశించి ప్రసంగించడంతోపాటు పారిశ్రామిక సిఇఒలతో భేటీ అవుతారు. అనంతరం భారతీయ సంతతి ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కూడా పాల్గొని ప్రసంగించనున్నారు.

# ముక్కలుగా కోశాడు కుక్కర్‌లో ఉడికించాడు

## శ్రద్ధావాకర్ కంటే భయానక హత్య

## ముంబయిలో ఓ శాడిస్టు ప్రియుని నిర్వాకం

## పక్కింటి వాళ్లకు అనుమానం రావడంతో వెలుగులోకి

**ముంబయి, జూన్8:** ముంబయిలో సహజీవన భాగస్వామిని అత్యంత కిరాతకంగా హత్య చేసిన ఘటన సంచలంగా మారింది. మహిళను కొట్టి చంపి చెట్లను నరికే యంత్రంతో ఆమె శరీరాన్ని ముక్కలుగా చేసిన నిందితుడు కొన్నింటిని కుక్కలకు ఆహారంగా వేశాడు. మరికొన్ని శరీరభాగాలను ప్రెషర్‌కుక్కర్‌లో ఉడికించి ప్లాస్టిక్ కవర్లో వేసి పడేశాడు. నిందితుడు మనోజ్ సహానీను పోలీసులు అరెస్ట్ చేశారు. గత మూడేళ్లుగా హతురాలు సరస్వతి వైద్య సహజీవనం చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. మిరీ రోడ్డులోని ఆకాశగంగ అపార్ట్‌మెంట్ ఏడో అంతస్తులోని ఓ ఫ్లాట్‌ను అద్దెకు తీసుకుని ఉంటున్నట్లు తెలిపారు. ఫ్లాట్ నుండి దుర్వాసన రావడంతో పొరుగువారు గమనించిన అధికారులకు సమాచారం అందించడంతో హత్యోదంతం వెలుగులోకి వచ్చింది. దుర్వాసన రావడంతో పక్క ఫ్లాట్‌లో ఉండేవారు కాలింగ్ బెల్‌కొట్టినా ఎవరూ తలుపు తీయలేదు. స్ప్రే శబ్దం వినిపించింది. మనోజ్‌సేన్ బయటకు వచ్చాడు. పనిమీద నేను బయటకు వెళుతున్నాను అని చెప్పాడు. అనుమానం వచ్చి అపార్ట్‌మెంట్ యాజమాన్యాన్ని అప్రమత్తం చేయగా పోలీసులకు సమాచారం ఇచ్చారు అని శ్రీవాస్తవ వెల్లడించారు. పోలీసులు ఫ్లాట్‌లోకి వెళ్లేసరికి రెండు కట్టర్లు ఉన్నాయని, అందులో ఒకటి ఎలక్ట్రిక్‌ది ఉందన్నారు. అలాగే మృతదేహాన్ని ముక్కలు చేసి వేసిన మూడు బకెట్లను కిచెన్‌లో గుర్తించారు. కొన్ని శరీరబాగాలు కనిపించకుండా పోయాయని, ఆ వ్యక్తి వాటిని క్రమంగా నగరంలోని వివిధ ప్రాంతాల్లో పడేసి ఉంటాడని అనుమానిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఫ్లాట్‌లో దుర్వాసన రావడంతో పోలీసులు వెతకడం కష్టంగా ఉందని సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. నేరం తనమీదకు రాకుండా నిందితుడు ఆధారాలను నాశనం చేసే ప్రయత్నం చేశాడన్నారు.

మనోజ్‌సహానీ, సరస్వతి వైద్య గత మూడేళ్లుగా అక్కడ ఉంటున్నా ఎప్పుడూ తమను కలిసేవారు కాదని శ్రీవాస్తవ, మరో పక్కింటి ఆయన చెప్పారు. గత ఏడాది మే నెలలో దేశ రాజధాని ఢిల్లీలో శ్రద్ధావాకర్‌ను ఈ విధంగానే ఆమెప్రియుడు అఫ్తాబ్ పునావాలా దారుణంగా హత్యచేసి మృతదేహాన్ని ముక్కలు చేసి వేర్వేరు ప్రాంతాల్లో విసిరేసిన విషయం తెలిసిందే. హత్య జరిగిన ఆరు నెలల తర్వాత వెలుగులోకి వచ్చింది. మే 18న శ్రద్ధా హత్యకు గురికాగా ఆమె తల్లిదండ్రులు అక్టోబరులో పోలీసులను ఆశ్రయించడంతో ఉదంతం బయటపడింది. దేశవ్యాప్తంగా ఈ ఘటన సంచలనం సృష్టించింది. ప్రస్తుత కేసులో నిందితుడు తన పైశాచికత్వాన్ని బయటపెట్టాడు. ముక్కలు కోసి కొన్ని కుక్కలు ఇతర జంతువులకు ఆహారంగా వేయడంతోపాటు మరికొన్నింటిని కుక్కర్‌లో వేసి ఉడికించి ప్లాస్టిక్ బాగ్‌లలో కట్టి పడేసినట్లు తెలుస్తోంది. ఆతడి మానసిక ప్రవృత్తిని ఈచర్యలు స్పష్టంచేస్తున్నాయని పోలీసులు తెలిపారు. నిందితుడికి 56 ఏళ్లుకాగా హతురాలికి 32 ఏళ్లుమాత్రమే. వీరిద్దరికి ఎలా పరిచయం అయిందో తెలియదని, గతమూడేళ్లుగా కలిసి జీవిస్తున్నట్లుపోలీసులకు తెలిపారు.



## తొలితరం న్యూస్‌ప్రెజంటర్ గీతాంజలి అయ్యర్ కన్నుమూత

**న్యూఢిల్లీ,జూన్ 8:** దూరదర్శన్‌లో ఆంగ్లవార్తల ప్రసారంలో కీలక యాంకర్‌గా పనిచేసిన గీతాంజలి అయ్యర్ కన్నుమూసారు. 71 ఏళ్ల అయ్యర్ గడచిన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ప్రభుత్వ రంగపరిధిలోని ప్రసార మాధ్యమం దూరదర్శన్‌లో ఇంగ్లీషు వార్తలు చదివే యాంకర్‌గా గీతాంజలి చిరపరిచితురాలు. న్యూస ప్రెజంటర్‌గా ఆమె ధారాళంగా వార్తలు చదవడంలో ప్రసిద్ధి గాంచారు. అప్పట్లో దూరదర్శన్‌లో గీతాంజలితోపాటు నీతి రవీంద్రన్, రినిసైమన్‌లు బహుముఖ ప్రచారం పొందారు. వారి తరహాలోనే ఇంగ్లీషు మాట్లాడటం నేర్చుకోవాలని అప్పట్లో టీచర్లుసైతం విద్యార్థులకు బోధించేవారు. గీతాంజలి పార్కిన్సన్ వ్యాధితో బాధపడుతున్నారు. బుధవారం మార్నింగ్ వాక్ అనంతరం ఆమె ఒక్కసారిగా కుప్పకూలి తుదిశ్వాస విడిచారు.



## కెనడాలో ఇందిర హత్యను వేడుక చేసుకున్న ఖలిస్థానీలు

**న్యూఢిల్లీ,జూన్ 8:** దివంగత ప్రధానమంత్రి ఇందిరాగాంధీ హత్యను కెనడాలో ఖలిస్థాన్ మద్దతుదారులు వేడుకలు చేసుకున్నారన్న వార్తలపై విదేశాంగ మంత్రి జైశంకర్ ఆగ్రహం వ్యక్తంచేసారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భారత్‌తో మంచి సంబందాలు కోరుకునే కెనడాకు ఇది సరికాదని స్పష్టంచేసారు. కెనడాలో వేర్పాటువాదులు, తీవ్రవాదులు హింసను సమర్థించే వ్యక్తులకు అవకాశం ఇవ్వడం సరికాదని, ఇది భారత్‌తోను సత్సంబంధాలకు మంచిది కాదన్నారు. ఇందిర హత్యను కెనడాలో వేడుకచేసుకున్నవారిపై స్పందిస్తూ ఇందులో పెద్ద సమస్య ఉన్నట్లు తాను భావిస్తున్నానన్నారు. ఓటుబ్యాంకు రాజకీయాల అవసరాలు కాకుండా ఎవరైనా ఇలా ఎందుకు చేస్తారో మనం అర్థంచేసు కోలేకపోతున్నామన్నారు. వేర్పాటువాదులకు, తీవ్రవాదులకు హింసను సమర్థించే వ్యక్తులకు చోటు కల్పించడం సమంజసం కాదని, ఇది కెనడాకు మంచి సాంప్రదాయం కాదని అన్నారు. కెనడాలోని బ్రాంప్టన్ నగరంలో ఇందిరాగాంధీ హత్యను వేడుకగా చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. దీనిపై కాంగ్రెస్‌పార్టీ స్పందించింది. ఈ అంశంపై తీవ్రంగా పరిగణించి కెనడాతో మాట్లాడాలని కేంద్రాన్ని డిమాండ్‌చేసింది. బ్రాంప్టన్ నగరంలో ఇందిర హత్యను వేడుకలుచేసుకున్న విడియోను కాంగ్రెస్‌నేత మిలింద్ డియోరా సోషల్ మీడియాలో పోస్టుచేయడంతో ఈ వివాదం పతాకస్థాయికి చేరింది.

## కాలుష్యరహిత సరస్సుగా శ్రీనగర్ దాల్‌లేక్

## సాలీనా 70వేల టన్నుల వ్యర్థాల శుద్ధి

**శ్రీనగర్, జూన్ 8:** శ్రీనగర్‌లోని దాల్ సరస్సును కాలుష్యరహిత సరస్సుగా మార్చేందుకు కేంద్ర పాలితప్రాంతప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ కేంద్రంగా ఉన్న కంపెనీ క్లీన్ ఎఫెన్‌టెక్ ఇంటర్నేషనల్ సంస్థ నాఫెడ్‌తో కలిసి వృధా నిర్వహణ కార్యాచరణను చేపట్టింది. సరస్సునుంచి వెలికి తీసిన వ్యర్థాలు లిల్లీలను సేంద్రియ ఎరువుగా మారుస్తోంది. ఈ వ్యర్థాలనుంచి తయారుచేసిన ఎరువులను రైతులకు కనీసధరలకే విక్రయించనున్నట్లు వెల్లడించింది.



సెఫ్‌గ్రూప్ సిఇఒ మనీందర్‌సింగ్ నయ్యర్ మాట్లాడుతూ కంపెనీ గుప్త్ గంగా ప్రాంతంలో ఒక వ్యర్థాల శుద్ధికేంద్రాన్ని ఏర్పాటుచేసిందని, దాల్ సరస్సులో ఘనవ్యర్థాలను శుద్ధిచేసేందుకు ఈ ప్లాంట్ పనిచేస్తోందన్నారు. దాల్ సరస్సునుంచి సాలీనా 70వేల టన్నుల వ్యర్థాలు బయటకు వస్తున్నట్లు సిఇఒ తెలిపారు. కాశ్మీర్ సరస్సు సంరక్షణ పర్యవేక్షణ అథారిటీ ఎల్సీఎంఎ వివరాలప్రకారం వ్యర్థాలను శుద్ధిచేసి ఎరువులుగా మారుస్తున్నట్లు తెలిపారు. సెఫ్‌గ్రూప్ అద్యయనంలో వ్యర్థాలు అత్యధికంగా రావడానికి కల అసలు కారణాలను అన్వేషించి పరిష్కారం కూడా గుర్తించింది. ఈ ఏడాది ఆగస్టునుంచే 70వేల టన్నులనుసైతం శుద్ధిచేస్తామని 24వేల టన్నుల సేంద్రీయ ఎరువును ఇతర ఉత్పత్తులను రూపొందించనున్నట్లు నయ్యర్ తెలిపారు. తాము ఏర్పాటుచేసిన యూనిట్‌లో రోజుకు 300 టన్నులు వేస్ట్‌ను శుద్ధిచేస్తామని, సాలీనా 90వేల టన్నుల వ్యర్థాలను శుద్ధిచేసే సామర్థ్యం ఉందని అన్నారు. నాఫెడ్ ఎంపికచేసిన ఆర్థిక, సాంకేతిక భాగస్వాములతో ఈ ప్రాజెక్టును పర్యవేక్షిస్తోందని, నాఫెడ్ ఇప్పటికే బయో ఎరువులను సొంతంగా తయారుచేస్తోందని, వాటి సొంత యూనిట్ ఇండోర్‌లో ఉందని తెలిపారు. తాము ఉత్పత్తిచేసే శుద్ధిచేసిన ఎరువులను రైతులు నామమాత్రపు ధరలకే కొనుగోలుచేసుకోవచ్చన్నారు. జమ్ముకాశ్మీర్‌ప్రభుత్వానికి కూడా తక్కువ రేట్లకే అందిస్తామన్నారు. ఈ ప్రాజెక్టుద్వారా శ్రీనగర్‌లోని దాల్‌సరస్సును పూర్తిగా పర్యావరణ హితంగా మార్చనున్నట్లు తెలిపారు.

## నాకూతురు మైనర్ కాదు

## రెజ్లర్ల ఆందోళనలో మరో బిగ్ ట్విస్ట్

**న్యూఢిల్లీ, జూన్8:** రాజదాని ఢిల్లీలో రెజ్లర్ల ఆందోళన రోజుకో మలుపు తిరుగుతోంది. రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌పై లైంగిక వేధింపుల ఆరోపణలు చేసిన రెజ్లర్లలో ఒకరు మైనర్ ఉన్న విషయం తెలిసిందే.



అయితే తనపై బ్రిజ్ భూషణ్ వేధింపులకు పాల్పడే సమయానికి తాను మైనర్‌ను కాదని తాజాగా కోర్టుకు ఇచ్చిన వాంగ్మూలంలో బాధితురాలు వెల్లడించారు. ఓ జాతీయ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూ లో ఆమె తండ్రి ఈ విషయాన్ని తెలిపారు. వయసుకు సంబంధించిన విషయం మాత్రమే మారిందని చెప్పారు. లైంగిక వేధింపుల ఫిర్యాదు అలాగే ఉందన్నారు. ఫిర్యాదును వెనక్కి తీసుకున్నారని మీడియాలో వస్తున్న కథాలను ఆయన ఖండించారు. ఇవన్నీ పూర్తిగా నిరాధారమైనవని తేల్చి చెప్పారు. పోలీసులకు ఇచ్చిన వాంగ్మూలంలో తాను మైనర్ అని చెప్పడంతో పోస్కో చట్టం కింద కేసు నమోదుచేశారు. కోర్టుకు ఆమె తాను మైనర్‌ను కాదని చెప్పడంతో బ్రిజ్ భూషణ్‌పై ఉన్న కేసులో పోస్కో సెక్షన్‌ను తొలగించనున్నారు. ఒకవేళ నిందితుడిపై పోస్కో చట్టం కింద కేసు నమోదై దోషిగా నిర్ధారణ అయితే గరిష్టంగా ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. మహిళలపై అత్యాచారం అయితే రెండేళ్ల శిక్ష ఉంటుంది. బ్రిజ్‌భూషన్ లైంగిక వేధింపులకు పాల్పడ్డారని ఆరోపిస్తూ ఆయనకు వ్యతిరేకంగా ఏడుగురు రెజ్లర్లు ఏప్రిల్ 29 నుంచి ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఆయనపై ఫిర్యాదు చేసినా ఎఫ్ఐఆర్ నమోదు కాక పోవడంతో సుప్రీంకోర్టు స్పందించింది. ఎఫ్ఐఆర్ నమోదు చేసి, విచారణ చేపట్టాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించింది. దీంతో ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు, విచారణ కొనసాగిస్తున్నారు. ఈ కేసులో జూన్15లోగా చార్జిషీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. కేంద్ర మంత్రి అనురాగ్‌ఠాకూర్‌తో జరిగిన చర్చల్లో పాల్గొన్న రెజ్లర్ల డిమాండ్‌లో ఇదీ ఒకటి. తమకు మద్దతిచ్చే వ్యక్తులు, సంస్థల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాత తమ స్పందనను తెలియచేస్తామని రెజ్లర్లు చెప్పారు. ఈ సందర్భంగా రెజ్లర్లు ప్రధానంగా 5 డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు ఉంచారు. బ్రిజ్‌భూషణ్‌ను అరెస్టు చేయడంతో పాటు రెజ్లింగ్ సమాఖ్యకు మహిళా అధ్యక్షురాలిని నియమించాలని డిమాండ్ చేసినట్లు తెలుస్తున్నది.



## గ్యాంగ్‌స్టర్ హత్యకు 20 లక్షల సుపారీ

## పోలీస్ విచారణలో హంతకుడు వెల్లడి

**లక్నో, జూన్ 8:** జిల్లాకోర్టు ఆవరణలోనే గ్యాంగ్‌స్టర్ సంజీవ్‌జీవా హత్యపై పోలీసులు ప్రాథమిక నివేదికనుపూర్తిచేసారు. హంతకుడు విజయ్‌యాదవ్ అనే 24 ఏళ్ల యువకుడిని అరెస్టుచేసారు. విచారణలో ఆతడు సంజీవ్‌ను హత్యచేసేందుకు 20 లక్షలరూపాయలు ఆఫర్ ఇచ్చారన్నాడు. ఏడునుంచి తొమ్మిదిరౌండ్ల బుల్లెట్లను కాల్చినట్లు తెలిపాడు. చెకోస్లేవేకియాలో తయారుచేసిన మాగ్నమ్ ఆల్ఫా రివాల్వర్‌ను వినియోగించాడు. ఆతడినుంచే పోలీసులు రివాల్వర్‌ను స్వాధీనంచేసుకున్నారు. పోస్టు మార్టం నివేదికప్రకారం సంజీవ్ శరీరంలో ఎనిమిది బుల్లెట్ గాయాలున్నట్లు తేలింది. మరో ఆరు బుల్లెట్లు శరీరంలోకి దూసుకువచ్చి మరోవైపునుంచి బయటకు వచ్చేసాయి. రెండు బుల్లెట్లు చెరొకచేతిలోను గాయాలుచేసాయి. అన్ని బుల్లెట్లు కూడా సంజీవ్ వెనుకవైపు ఎడమభాగంలోనే తగిలినట్లు వెల్లడించారు. జానుపూర్‌ప్రాంతంలోని కేరాకత్‌కు చెందిన విజయ్ ఉపాధికోసం అన్వేషిస్తుండగా సంజీవ్‌జీవాను హత్యచేసే ఆఫర్ వచ్చిందని చెప్పాడు. అయితే ఎవరు ఆఫర్ ఇచ్చిందీ మాత్రం చెప్పలేదు. ఆతడు తనకు గుర్తులేదని చెపుతున్నాడు. యాదవ్‌కు రెండు క్రిమినల్ కేసులున్నాయి. పోక్సో చట్టం కింద ఆజామ్‌ఘర్‌లో 2016లో ఒక మైనర్‌పై అత్యాచారం చేసినందుకుగాను ఆరునెలలపాటు జైలులో గడిపాడు. కొవిడ్ నిబంధనలు ఉల్లంఘించినందుకుగాను జాన్‌పూర్‌లో 2021లో మరోసారి ఆతనిపై కేసునమోదయింది. ఆతని తమ్ముడు సత్యం యాదవ్ 11వ తరగతి చదువుతున్నాడు. విజయ్ నిరంతరం విలాసంగా గడపాలన్న కాంక్షతో ఉండేవాడు. కొన్నిరోజులనుంచి ఆతని మొబైల్ స్విచాఫ్‌లో ఉంది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 199, మృతులు ఇద్దరు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,92,293

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్8:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 199 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,92,293కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు కోలుకోగా 2687 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,886 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 81,69,428కి చేరగా,80,20,706మంది వరకు కోలుకున్నారు.1,48,553మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 69,06,597కి చేరింది.అందులో 68,33,271మంది కోలుకున్నారు.71,934మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటివ్ కేసుల సంఖ్య 40,88,484కి చేరింది.అందులో 40,48,042మంది కోలుకున్నారు.40,356మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 36,10,531కి చేరింది.అందులో 35,72,423మంది కోలుకున్నారు. 38,080మంది మరణించారు.



## ట్రంప్‌తో పోటీకి పెన్స్ సై!

**వాషింగ్టన్, జూన్ 8:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఊహించని వైపు నుంచి పోటీ ఎదుర్కొంటున్నారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ల తరపున రంగంలోకి దిగాలని భావిస్తున్న ట్రంప్‌ను ఆయన సన్నిహితుడు, మాజీ ఉపాధ్యక్షుడు పెన్స్ సవాలు చేస్తున్నారు. తాజాగా అధ్యక్ష ఎన్నికల కోసం పెన్స్ తన ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ క్రమంలో ట్రంప్‌ను విమర్శిస్తూనే ప్రచారాన్ని ప్రారంభించారు. 2021లో ట్రంప్ మద్దతుదారులు కేపిటల్ హిల్స్ భవనంపై చేసిన దాడిని తీవ్రంగా విమర్శించారు. ఐయోవాలో జరిగిన ఓ కార్యక్రమంలో పెన్స్ మాట్లాడుతూ, ఎవరైనా రాజ్యాంగం కంటే తాము అధికులమని భావిస్తే వారు అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికవ్వకూడదు. అంతేకాకుండా తమను రాజ్యాంగం కన్నా అధికులుగా చూడాలని కోరిన వారిని కూడా మళ్లీ అధ్యక్షుడిగా ఎన్నుకోకూడదు అని పేర్కొన్నారు. వచ్చే యేడాది జరిగే ఎన్నికలకు రిపబ్లికన్ పార్టీ తరపున అభ్యర్థిత్వానికి దీంతో పోటీ మొదలైనట్లయింది. వాస్తవానికి పెన్స్ వాఖ్యలు ట్రంప్ ఏమాత్రం జీర్ణించుకోలేనివిగా విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ట్రంప్‌ను విమర్శించడానికి పెన్స్ దూరంగా ఉన్నారు. దీనికి తోడు చాలా మంది రిపబ్లికన్ ఆశావహులు కూడా జనవరి 6 నాటి ఘటనను ప్రస్తావించేందుకు వెనుకాడారు.

## ప్రపంచదేశాల్లో 69.06 కోట్లకుపెరిగిన వైరస్‌కేసులు

## 68.89 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, జూన్ 8:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. వివిద రకాల వేరియంట్లతోమానవాళిని సతమతంచేస్తున్న ఈవైరస్‌కు సర్వత్రా భయాందోళనలు వ్యక్తం అవుతున్నాయి. గురువారం నాటికి ప్రపంచదేశాల్లో మొత్తం 69.06కోట్లమందికికరోనాసోకి వారిలో 68.89 లక్షలమందిచనిపోయారు. మరో 37,656 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.63 లక్షలమందిచనిపోయారు. మరో 5656 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.55కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.31 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.67 కోట్లకుపైగా కరోనా బాదితులుంటే వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6015 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.23 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.77 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.46 లక్షలమందిచనిపోయారు.15,229 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది.

## పాక్ మాజీ ప్రధానిపై 'ఉగ్ర'చట్టం కింద కేసు

**కరాచి, జూన్ 8:** పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌నో ఉగ్ర' కేసులు వెంటాడుతున్నాయి. ఇపుడాయన మెడకు సుప్రీంకోర్టు న్యాయవాది అబ్దుల్‌రజాక్ హత్యకేసు చుట్టుకుంది. పోలీసులు ఆయనపై ఉగ్రవాద నిరోధక చట్టం కింద కేసునమోదుచేసారు. అబ్దుల్‌రజాక్ రెండురోజులక్రితం హైకోర్టుకువెళుతుండగా బెలూచిస్థాన్ రాజధాని క్వెట్టాలో గుర్తుతెలియని దుండుగులు ఆయనపై కాల్పులుజరిపి హతమార్చారు. తన తండ్రి హత్యవెనక ఇమ్రాన్ హస్తం ఉందని ఆయన కుమారుడు సిరాజ్ అహ్మద్ ఆరోపిస్తూ కేసునమోదుచేసారు. ఇమ్రాన్‌పై కేసునమోదయిన విషయాన్ని ఇమ్రాన్‌ఖాన్‌పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ (పిటిఐ) నిర్ధారించింది. 2022 ఏప్రిల్‌లో జాతీయ అసెంబ్లీని చట్టవిరుద్ధంగా రద్దుచేసారని ఆరోపిస్తూ మాజీ ప్రధాని ఇమ్రాన్, డిప్యూటీ స్పీకర్ ఖాసిం సూరికి వ్యతిరేకంగా న్యాయవాది అబ్దుల్ రజాక్ బెలూచిస్తాన్ హైకోర్టులో రాజ్యాంగపిటిషన్ దాఖలుచేసారు. ఈ ఘటన తర్వాత తన తండ్రిని చంపేస్తామని బెదిరింపులు వచ్చినట్లు ఆయనకుమారుడు సిరాజ్ ఎఫ్ఐఆర్‌లో ఆరోపించారు. కాగా ప్రభుత్వ బహుమతులను తక్కువ ధరలకు కొనుగోలుచేసి బహిరంగ మార్కెట్‌లో అత్యధిక ధరలకు అమ్ముకున్నారన్న ఆరోపణలపై ఇమ్రాన్‌ఖాన్ ఇప్పటికే తోషాఖానా కేసు ఎదుర్కొంటున్నారు. అలాగే ఖదీర్‌ట్రస్టు భూముల కేటాయింపు వ్యవహారంలో భారీ అవినీతికి పాల్పడ్డారంటూ నేషనల్ అకౌంటబిలిటీబ్యూరో కూడా ఆయనపై కేసులునమోదుచేసింది. ఈకేసులో బెయిల్‌మంజూరయినప్పటికీ మరికొన్ని కేసులు ఇమ్రాన్‌ను వెంటాడుతున్నాయి. కాగా తోషాఖానా కేసులో ఇమ్రాన్‌ను ఈనెల 21వరకూ అరెస్టుచేయకుండా పాక్ సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది.






# గుంటూరు వార్త



# రాష్ట్ర ప్రజానీకానికి అల్లా దీవెనలు ఉండాలని దువా చేయాలని కోరుతున్నా

## -హజ్ యాత్రికులను కలిసిన సిఎం జగన్



గుంటూరు, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి: పెదకాకాని మండలం నంబూరులోని హజ్ హౌస్‌లో పవిత్ర హజ్ యాత్రకు వెళుతున్న యాత్రికులను గురువారం కలిసి సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.. ఈసందర్భంగా యాత్రికులతో కలిసి ప్రత్యేకప్రార్థనల్లో సిఎం పాల్గొన్నారు. ఈసందర్భంగా సిఎం జగన్ మాట్లాడారు. మక్కాకు వెళ్తున్న శుభ సందనర్భంలో రాష్ట్రం తరఫున హజ్ ముబారక్ తెలియజేస్తున్నానని అన్నారు. అక్కడకు వెళ్లి మీరు నమాజ్ చేసేటపుడు కచ్చితంగా రాష్ట్రం గురించి గుర్తుపెట్టుకుని, దువా చేయమని కోరుతున్నానని అన్నారు.. రాష్ట్రంలోని ప్రజలందరికీ మంచి జరగాలని , ప్రభుత్వానికి అల్లా దీవెనలు ఉండాలని కూడ మీరందరూ దువా చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మరోసారి అందరికీ హజ్‌ముబారక్ తెలియజేస్తున్నానని అన్నారు. యాత్రలో ఎటువంటి అసౌకర్యం ఉండకూడదన్న ఉద్దేశ్యంతో ఈసారి హజ్ యాత్రికులతోపాటు హజ్‌కమిటీ సభ్యులు కూడ మీతోపాటు వస్తున్నారని అన్నారు. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలుగకుండా కమిటీని కూడ పంపిస్తున్నామన్నారు. ముఖ్యంగా డిప్యూటీసీఎం అంజాద్ బాషా మీకు అన్నిరకాలుగా అందుబాటులో ఉంటారన్నారు. ఏమస్య వచ్చినా నా దృష్టికి తీసుకువస్తారన్నారు.




వెంటనే దాన్ని పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఎం అంజాద్ బాషా, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ జకీయా ఖానం, రాష్ట్రమైనారిటీ సంక్షేమ శాఖ సెక్రటరీ ఇంతియాజ్ అహ్మద్, జిల్లా కలెక్టర్ఎం.వేణుగోపాల్‌రెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, ఎమ్మెల్సీ ఇషాక్ బాషా, ఎమ్మెల్యేలు ముస్తఫా, కిలారి రోశయ్య, రుహుల్లా, ఏపి హజ్ కమిటీ చైర్మన్ బద్వేల్ షేక్ గౌసుల్ అజామ్, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీమ్ అహ్మద్, రాష్ట్రమైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారు జియాఉద్దీన్, డిఎస్ హబీబుల్లా, ముఫ్తీ సయ్యద్‌షా మహ్మద్ ఆలీ, హజ్ కమిటీ సభ్యులు వలీయుల్ల, మన్సూర్ అహమ్మద్, ఇబాదుల్లా, గుంటూరు వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ ముక్తియార్ బాషా., జిల్లా మైనారిటీ సంక్షేమశాఖ అధికారి మహమ్మద్ గని, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, వైకాపా నేతలు మోదుగుల వేణుగోపాల్‌రెడ్డి, గులాం రసూల్, నూరిఫాతిమా, ముస్లీం మత్తపెద్దలు, హజ్ యాత్రికులు పాల్గొనా న్నరు.



తాడేపల్లిలోని సిఎం క్యాంపుకార్యాలయం నుంచి ఇ-ఆటోల పంపిణీ కార్యక్రమాన్ని జెండా ఊపి ప్రారంభించిన సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)



# యువతను టార్గెట్ చేస్తున్న గంజాయి స్మగ్లర్లు

## -రాజధాని ప్రాంతంలో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు -కొనుగోలు వందల్లో అమ్మకాలు లక్షల్లో

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త :** గుంటూరు విజయవాడను అడ్డాగా చేసుకొని గంజాయి స్మగ్లర్లు రెచ్చిపోతున్నారు.రాష్ట్ర రాజధానిని గంజాయికి కేరాఫ్‌గా మారుస్తున్నారు.అక్రమ సంపాదన కోసం ఏకంగా రాజధాని ప్రాంతంలోని యువకులను ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాల్లోని విద్యార్థులకు వలవేసి గంజాయి మాఫియాను విస్తరిస్తున్నారు.ఎక్కడో విశాఖ మన్యంలో సాగవుతున్న గంజాయిని గుట్టుచప్పుడు కాకుండా విజయవాడ,గుంటూరు మీదుగా రాష్ట్ర సరిహద్దులు దాటవేస్తూ అందుకోసం అవసరమైన అడ్డదారులు అన్ని తొక్కుతున్నారు.గుంటూరు,విజయవాడలోని ఇంజనీరింగ్ విద్యారు ్థలు పూర్తిగా మత్తుకు బానిసై భారీగా డబ్బు ఆశ చూపించడంతో



వినియోగదారులుగా ఉన్న వీరు అమ్మకందారులుగా మారి అరకు నుంచి నేరుగా గంజాయిని కొనుగోలు చేసి కేజిల రూపంలో ఉన్న గంజాయిని చిన్న చిన్న పొట్లాలతో ప్యాక్‌చేసి రూ.100ల నుండి మొదలుకొని వేల రూపాయలకు అమ్ముతూ కాసులు కురిపించుకుంటున్నారు.కొందరు విద్యార్థులు విలాసాలకు బానిసలై తోటి విద్యార్థులకు కాలేజీలో గంజాయినీ అమ్ముతూ డ్రగ్స్ మాఫియాకు కొనుగోలుదారులకు మధ్యవర్తులుగా మారి తమ జీవితాలను నాశం చేసుకుంటున్నారు.గంజాయిని తరలించే సమయంలో వారు తమను ఎవ్వరూ గుర్తించకుండా ముఖాలకు మాస్ ్కలు,కర్చీఫ్‌లు ధరించి ప్రధాన కూడళ్ళలో బహిరంగంగా అమ్మకాలు కొనసాగిస్తున్నారు.గంజాయిని కొనుగోలు చేసిన వారంతా ఎక్కువగా నదీ తీరప్రాంతాల్లో రైలు వంతెన సమీపంలో హ్యాపీగా సేవిస్తూ ఎవరు ఏంచేసుకుంటారో చేసుకోండి అంటూ పోలీసులకు సైతం సవాలు విసురుతున్నారు.రాష్ట్రవ్యాప ్తంగా గంజాయి సునాయాసంగా దొరికే ప్రాంతం ఎక్కడుందంటే మన నూతన రాజధాని ప్రాంతమే అని తెలిసేలా వారు మాపియాని సమకూరు ్చకున్నారు.గతంలో కారులో రూ.10లక్షల విలువైన గంజాయిని తరలించేందుకు ప్రయత్నించారు.కానీ దారిలో పోలీసులు తనిఖీ చేయడంతో రూ.10లక్షల విలువైన గంజాయి ఉందని పట్టుకున్నారు.వారిలో 8మంది ఇంజనీరింగ్ విద్యార్థులు ఉండడం అందర్ని ఆశ్చర్య పరిచింది.వారిలో ఇద్దర్ని అదుపులోనికి తీసుకొని తమదైన శైలిలో ప్రశ్నించగా గుంటూరు,విజయవాడ ఇంజనీరింగ్ విద్యార్థులను గంజాయి మాఫియా టార్గెట్ చేసిందని పోలీసులు తెలుసుకొని అవాక్యయ్యారు.ఈ మధ్యకాలంలో కొత్తపేట,అరండల్‌పేట,పట్టాభిపురం పోలీస్‌స్టేషన్‌లలో కూడా గంజాయి కేసులో ఎన్నో నమోదయ్యాయి.నమోదైన ఈ గంజాయి కేసులో ఎక్కువ శాతం ఇంజనీరింగ్ విద్యార్థులకు కీలకపాత్ర వహిస ్తుండడంతో పోలీసులు సైతం అవాక్కయ్యారు.

# తెదేపా దుష్ప్రచారాన్ని తిప్పికొట్టండి

## ప్రభుత్వం చేస్తున్న మేలును ప్రజలకు వివరించండి

## -వైకాపా అనుబంధ విభాగాల సమావేశాల్లో ఎంపి విజయసాయిరెడ్డి

గుంటూరు, జూన్ 8, ప్రభాతవార్త ప్రతినిధి: వైకాపా ప్రభుత్వంపై తెదేపా చేస్తున్న దుష్ప్రచారాలను తిపి ్పకొట్టాలని పార్టీ అనుబంధ విభాగాల ఇన్‌చార్జి, రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి పిలుపునిచ్చారు.. తాడేపల్లి కేంద్ర పార్టీ కార్యాలయంలో మూడు రోజులుగా పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, జోనల్ ఇన్‌చార్జిలు, జిల్లా అధ్యక్షులతో వరుసగా సమావేశాలను నిర్వహించారు.. ఈసందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముందుగా పార్టీ ఎస్సీ విభాగం సమావేశం, ఆ విభాగ అధ్యక్షుడు జూపూడి ప్రభాకర్, ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్, ఎమ్మెల్యే





అనల్‌కుమార్ నేతృత్వంలో విజయసాయిరెడ్డి అధ్యక్షతన జరిగింది. వైకపా పార్టీ ఎస్సీ విభాగానికి నలుగురు అధ్యక్షులు ఉండగా, మరో అధ్యక్షుడిగా రెల్లి సామాజిక వర్గానికి పదవి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు.. అలాగే రాష్ట్రస్థాయి ఎస్సీ మహాసభ ఏ ప్రాంతంలో ఏర్పాటుచేయాలి.. అన్నదానిపై మెజారిటీ నాయకులు విజయవాడలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి విజయసాయిరెడ్డి మాటా ్లడుతూ, దళితులకు ఈ ప్రభుత్వంలోపెద్దఎత్తున సంక్షేమ పథకాలుఏ అందుతున్నాయని అన్నారు. దళితులకు ఎలాంటి లబ్ది చేకూరుతుందో ఇంటింట ప్రచారంలో ప్రతి దళితుడికి వివరించలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికీ పార్టీలో పదవులు అవకాశాలు రాకపోవచ్చని వారికి కూడ న్యాయం జరిగేలా చేస్తానని అన్నారు. స్థానికంగా గ్రూపు రాజకీయాలకు ఆస్కారం లేకుండా పార్టీ అనుబంధ విభాగాల నాయకులు ఎమ్మెల్యే, సమన్వయ కర్తలతో సమన్వయం చేసుకుని పార్టీ కోసం పనిచేయాలని అన్నారు. పార్టీ జోనల్,. జిల్లా స్థాయి కమిటీల ఏర్పాటును త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అందుకోసం ఎమ్మెల్యే,సమన్వయ కర్తలతో వచ్చే సోమవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు.

**రైతులకు చేసిన మేలును వివరించండి:**

అనంతరం రైతు విభాగ అధ్యక్షుడు నాగిరెడ్డి నేతృత్వంలో రైతు విభాగ సమావేశం జరిగింది. ఈసందర ్భంగా విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, రాబోవు 2024 సంవత్సరంలో జరిగే ఎన్నికల్లో వైకాపా విజయమే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. రానున్న ఎన్నికలకు 9నెలల సమయం మాత్రమే ఉందని, దీంతో వైకాపా ప్రభుత్వం నాలుగు సంవత్సరాలుగా చేసిన సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరించాలన్నారు. అలాగే నియోజకవర్గ, మండల రైతు విభాగం కమిటీలను ఏర్పాటు చేసి సభ్యులను నియమించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కువగా పండిస్తున్న మిర్చి బోర్డును గుంటూరులో ఏర్పాటుపై కేంద్రపై ఒత్తిడి తీసుకొద్దామని అన్నారు. పరిష్కారం కాని రైతు సమస్యలను తనదృష్టికి తీసుకొస్తే కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు. అలాగేకార్మిక విభాగ అధ్యక్షుడు గౌతమ్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన సమావేశంలో విజయసాయి మాట్లాడుతూ, ఈ ప్రభుత్వం కార్మిక పక్షపాత ప్రభుత్వం అన్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. కార్మిక సంఘాలను సంఘటితం చేసి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషిచేయాలని కోరారు. గిరిజన విభాగ అధ్యక్షుడు ఎం.హనుమంత్ నాయక్ నేతృత్వంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మైదాన ప్రాంతంలో గిరిజనులకు పార్టీ పదవులను తగ్గించి గిరిజనులుఎక్కువ శాతం ఉన్న ప్రాంతాల్లో ఎక్కువ పదవులు కేటాయించే విధంగా చర్యలు తీసుకుందామని అన ఆనరు. 44 అసెంబ్లీ స్థానాల్లో గిరిజనులు ప్రభావితం చేస్తున్నారని, ప్రభుత్వం నుంచి అనుబంధ విభాగాల అధ్యక్షుడు, జోనల్ ఇన్‌చార్జిలు , జిల్లా అధ్యక్షుల అభిప్రాయాలను తెలుసుకున్నారు.

# విధులు నిర్వహిస్తూ మృతి చెందిన మాధవరావు కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త :**

గుంటూరు జిల్లా మంగళగిరి పోలీస్టేషన్ లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మాధవరావు ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఆస్పత్రిలో చేరి చికిత్స పొందుతూ మృతి చెందాడు.గుంటూరు జిలా ్ల పోలీస్ అసోసియేషన్ చేయూత ద్వారా లక్ష రూపాయల చెక్కును సోమవారం చనిపోయిన కానిస్టేబుల్ భార ్యపిల్లలకు జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ ్ అందజేశారు.కార్యక్రమంలో జిల్లా



ఎస్పీతో పాటుజిల్లా పోలీసు అసోసియేషన్ అధ్యక్షుడు ఆరోగ్యరాజు,పోలీస్ అసోసియేషన్ మెంబర్స్,ఆర్ఐ రాజారావు ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.

**-విడో ప్లాగ్ ఫండ్ ద్వారా రూ.75,000ల చెక్కు అందజేత**

అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ చేతుల మీదుగా మంగళగిరి పోలీస్టేషన్‌లో పనిచేసిన కానిస్టేబుల్ కె.మాధవరావు సతీమణి స్వప్నకు గురువారం విడో ప్లాగ్ ఫండ్ రూ.75,000ల చెక్‌ను అందజేశారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ,డిపిఓ ఏఏఓ వెంకటేశ్వరరావు అధికారులు పాల్గొన్నారు.

# పోలీసు డిపార్ట్‌మెంట్ ఎంక్వైయిరీ మేళా కార్యక్రమం

**గుంటూరు క్రైమ్ ప్రతినిధి, జూన్ 8, ప్రభాతవార్త :** జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్ ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన ్ఫరెన్స్‌హాల్లో గురువారం పోలీసు డిపార్ట్‌మెంట్ ఎంకై ్వయిరీ మేలా కార్యక్రమం అడ్మిన్ అడిషనల్ ఎస్పీ సుప్రజ నిర్వహించారు.ఈ సందర్భంగా గుంటూరు జిల్లాలో కొంతమంది పోలీసు అధికారులు శాఖాపరమైన ఎంక్వైయిరీలు,డిసిప్లినరీ,మిస్ కండక్ ్ట మరియు సిబ్బంది విధుల్లో భాగంగా అలసత్వం కారణంగా సర్వీస్ రూల్స్ ప్రకారం



గవర్నమెంట్ రూల్స్ వ్యతిరేకండా మొదలైన విషయాల్లో డిపార్ట్‌మెంట్ పరంగా ఎంక్వైయిరీ జరుగుతూ ఉంటాయి అదేవిధంగా జరిగే ఎంక్వైయిరీ లు త్వరితగతిన పూర్తిచేయాలని ఉద్దేశ్యంతో పోలీసు డిపార్ట్‌మెంట్ ఎంక్వైయిరీ మేళా కార్యక్రమం జిల్లా ఎస్పీ ఆరిఫ్ హాఫీజ ్ గురువారం నిర్వహించాలని నిర్ణయించారు.ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఎస్పీ సుప్రజ తెలిపారు.అదేవిధంగా జిల్లాలో ఎంక్వైయిరీ లు ఎదుర్కొంటున్న పోలీసు సిబ్బందిని ఈ కార్యక్రమంలో పాల్గొని భవిష్యత్తులో వచ్చే పదోన్నతులు పొందడం ఇతర ఇంక్రిమెంట్,పనిష్‌మెంట్ చేసుకునే అవకాశం ఉందని ఏఎస్పీ సుప్రజ తెలిపారు.కార్యక్రమంలో తెనాలి డిఎస్పీ జనార్ధన్‌రావు,దిశా డిఎస్పీ రామారావు,డిపిఓ ఏఏఓ వెంకటేశ్వరరావు,సెక్షన్ సూపరింటెండెంట్ హిమవంతురావు,క్లర్కు భాష,ఆర్ఐ రాఘవయ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రావిడెంట్ ఫండ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**గుంటూరు విద్య, జూన్ 8, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల జిల్లా పరిషత్ ప్రావిడెంట్ ఫండ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎస్టీయు గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు,పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.పెదబాబు ఆధ్వర్యంలో పలువురు ఎస్టీయు నాయకులు గుంటూరు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణాధికారి మోహనరావును కలసి వినతిపత్రం అందజేశారు.సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించాలని,జెడ్పిపిఎఫ్ రుణాలను వెంటనే మంజూరు చేయాలని,ప్రావిడెంట్ ఫండ్ రుణమంజూరుకు హోమియో వైద్య ధృవపత్రాన్ని అనుమతించాలని, మంజూరైన జెడ్పిపిఎఫ్ రుణాలు ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాలో జమ అయ్యేంతవరకు వడ్డీనీ కొనసాగించాలని,జెడ్పిపిఎఫ్ ఖాతాల్లోని ఎంట్రీలను అప్‌డేట్‌గా ఉంచాలని,జెడ్పిపిఎఫ్ రుణాలు,క్లోజర్స్‌ను వెంటనే పరిష్కరించాలని,ఉద్యోగ విరమణ,మరణించిన ఉపాధ్యాయుల ప్రావిడెంట్ ఫండ్ తుది చెల్లింపులు వెంటనే జరిగేలా చూడాలని,ఆ వినతిపత్రంలో కోరారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారిత ో మోహనరావు మాట్లాడుతూ ఎస్టీయు జిల్లా శాఖ తెలియజేసిన సమస్యలన్నింటిని పరి శీలించి,త్వరలో పరిష్క రిస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి చందా నరసింహారావు,ఎస్టీయ ు రాష్ట్ర ఆర్థిక సభ్యులు వాసిమళ్ళ ప్రసాదరావు,ఎస్టీయు సీనియర్ నాయకులు జె.శ్రీనివాస్,కమతం శ్రీనివాసరావు,తదితరు లు పాల్గొన్నారు.






# మేయర్‌ను ప్రశంసించిన సిఎం

**గుంటూరు కలెక్టరేట్, జూన్ 8, ప్రభాతవార్త : గుంటూరు** నగరాభివృద్ధి,స్వచ్ఛత,సంక్షేమంలో అగ్రస్థానంలో నిలిపేందుకు నిత్య విద్యార్థిలా విశేష కృషిచేస్తున్న మేయర్ కావడి మనోహర్ నాయుడు ని సీఎం జగన్మోహనరెడ్డి ప్రశంసించారు.గురువారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం వద్ద జరిగిన ఈ-ఆటోల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీఎం ను కలసిన మేయర్ గుంటూరు నగరంలో జరిగిన అభివృద్ధిని సీఎంకు వివరించిన ఆయన్ను ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం విలేకరులతో మేయర్ మనోహర్ నాయుడు మాట్లాడుతూ గత టిడిపి పాలనలో గుంటూరులో గజం కూడా అభివృద్ధికి నోచుకోలేదని వైసీపీ ప్రభుత ్వ వచ్చాకా,నగర పాలక సంస్థ పాలకమండలి ఏర్పడిన తర్వాత నగరంలో అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని చెపా ్పరు.ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు,పార్టీ ముఖ్యనేతలు,కార్పొరేటర్లు,అధికారులు,ప్రజల సంయుక్త భాగస్వామ్యంతో గుంటూరు నగరాన్ని రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు కృషిచేస్తున్నామని మేయర్ తెలిపారు.రాష్ట్రప్రభుత్వం 220కాలుష్య రహిత ఈ-ఆటోలను గుంటూరు నగరపాలక సంస్థకు అందించిన సీఎం జగన్‌కి మేయర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# ఆర్ధర్ లిను బాబుకు డాక్టరేట్ ప్రధానం

**గుంటూరు విద్య, జూన్ 8, ప్రభాతవార్త :**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎడ్యుకేషన్ విభాగం నుంచి ఇ.ఆర్ ్ధర్ లిను బాబు డాక్టరేట్ అందుకున్నారు.ఆంధ్ర లూథరన్ కళాశాల ప్రిన్సిపాల్,డీన్ ప్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ డాక్టర్ ఏం.ఎస్తేరు సునీల పర్యవేక్షణలో సీనియర్ ఇంటర్మీడియట్ విద్యార్థుల్లోని అభద్రతాభావం మరియు విద్యాభిషేక పనితీరుతో దానికి ఉన్న సంబంధం అనే అంశంపై పరిశోధనకు గాను యూనివర్సిటీ నుండి డాక్టరేట్‌ను అందుకున్నారు.ఈ సందర్భంగా ఆంధ్ర లూథరన్ కళాశాల ప్రిన్సిపాల్,డీన్ ప్యాకల్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ నాగార్జున యూనివర్సిటీ డాక్ ్టర్ మాదాసు ఎస్తే ్రరు సునీలతోపాటు కళాశాల టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ అభినందనలు తెలిపారు.

# 'భోళా శంకర్' సంగీత్ వేడుక

మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం స్టైలిష్ మేకర్ మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళాశంకర్ సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈమూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది.. ఈచిత్రంలో మెగాస్టార్‌కు జోడీగా తమన్నా నటిస్తోంది. కీర్తిసురేష్ చిరంజీవి చెల్లెలు పాత్రలో కన్పించనుంది.. కీర్తికి జోడీగా హీరో సుమంత్ కన్పించబోతున్నారు. 'వాల్తేరు వీరయ్య' బ్లాక్‌బస్టర్ అందుకున్న తర్వాత మెగాస్టార్ చేస్తున్న చిత్రమిది.. భారీ అంచనాలు ఈచిత్రంపై ఏర్పాడ్డాయి. గత నెలలో స్విడ్జర్లాండ్‌లో తమన్నా, చిరంజీవిపై డ్యూయెట్ సాంగ్ షూట్‌ను కంప్లీట్ చేశారు. ఈసందర్భంగా మెగాస్టార్



చిరంజీవి చిరు లీక్స్ పేరుతో అక్కడి ఫొటోలను పంచుకున్నారు.. ప్రస్తుతం కీర్తిసురేష్, సంగీత్ ఈవెంట్ సాంగ్‌ను షూట్ చేస్తున్నారు. సినిమాలో నటిస్తున్న నటీనటులందరూ కూడ ఈ సాంగ్‌లో కన్పించబోతున్నారు.. తాజాగా ఈసాంగ్‌ను లీక్ చేస్తున్నట్టు మెగాస్టార్ ట్విట్టర్‌లో ఒక ఆడియో రిలీజ్ చేశారు. చెప్పినట్టుగానే 5 గంటలకు ఇన్‌స్టాగ్రామ్‌లో సంగీత్ సాంగ్ షూట్‌కు సంబంధించిన దృశ్యాలు అన్ని కూడ వీడియో రూపంలో పంచుకున్నారు. షూటింగ్ సెట్‌లో మెగాస్టార్ చిరంజీవి అందరితో ఫుల్‌గా కలిసిపోయి కుర్రాడిలో మారిపోయి ఎంజాయ్‌చేస్తూ కన్పించారు. దర్శకుడు మెహర్ రమేష్, కొరియోగ్రాఫర్ శేఖర్ మాస్టర్‌తో కూడ చిరంజీవి మాట్లాడుతూ కన్పించారు. వీడియో ఫైనల్‌గా తమన్నా, కీర్తి సురేష్, సుశాంత్‌తో కలిసి డ్యాన్స్ స్టెప్పులు వేసిఅలరించారు. ఈ వీడియో ఇపుడు నెట్టింట వైరల్‌గా మారింది.

# తెలంగాణ సిఎంకు శర్వానంద్ ఆహ్వానం



టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ ఇటీవల రక్షితను వివాహం చేసుకున్నారు. జైపూర్‌లోని లీలా ప్యాలెస్ లోని విక్రమ్ ఆదిత్య బాల్‌రూమ్‌లో వీరి వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. రామ్‌చరణ్, సిద్ధార్థ్, ఆదితి రావు హైదరీ, యువి క్రియేషన్స్ వంశీ , విక్రమ్ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. కాగా ఈనెల 9 (శుక్రవారం) హైదరాబాద్‌లోని ఎన్ కన్వెన్షన్‌లో సాయంత్రం 7.30 గంటలకు వివాహ రిసెప్షన్ జరగనుంది.. పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకకు హాజరుకానున్నారు. కాగా ఈ రిసెప్షన్‌కు తెలంగాణ సిఎం కేసిఆర్‌ను శర్వానంద్ స్వయంగా ఆహ్వానించారు.. అందుకు సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్‌అవుతున్నాయి..

# నాగశౌర్య 'రంగబలి' టీజర్



యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగశౌర్య తాజా చిత్రం రంగబలి.. ఈచిత్రం ద్వారా పవన్ దాసంశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతు న్నారు.. ఎస ఎల్‌వి సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధ మవుతోంది.. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోం ది.. ఈచిత్రం షూటింగ్ చివరి దశకు చేరుకుంది.. తాజాగా మేకర్స్ అన్ని ప్రధాన పాత్రలు, బ్యాక్‌డ్రాప్‌ను పరిచయం చేస్తూ సినిమా టీజర్‌ను విడుదల చేసింది.. దూకుడు స్వభావం, లోకల్ ఫీలింగ్స్ ఉన్న హీరో చాలా ఆనందంగా జీవితాన్ని గడుపుతూ ఉంటాడు.. తనని అందరూ విమర్శి స్తుంటే హీరోయిన్‌మాత్రం తను చాలా సాఫ్ట్ అని భావిస్తుంది.. హీరో తండ్రికి మెడికల్ షాప్ ఉంది.. కానీ హీరోకి మెడిసిన్‌కి సంబంధించిన బేసిక్స్ తెలియవు.. హీరోయిన్ వృత్తిరీత్యా డాక్టర్.. నాగశౌర్యఈ పాత్రను చాలా యీజ్‌తో డైనమిక్‌గా పోషించారు. గోదావరి యాసలో డైలాగులు చెప్పి అలరించారు.. యుక్తి తరేజా కూల్‌గా కన్పించింది. సత్య, సప్తగిరి, ఇతర హాస్య నటులు తగిన వినోదాన్ని పంచారు. వినోదం, రొమాన్స్‌తోపాటు యాక్షన్ కూడ ఉంటుంది. పవన్ భాసంశెట్టి అన్ని కమర్షియల్ హంగులతో కూడిన చిత్రంతో ముందుకు వచ్చారు. ఈచిత్రం అన్ని వర్గాల ప్రేక్షకులను సమానంగా ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు.. టీజర్ సినిమాపై మంచి అంచనాలను పెంచేసింది.

# బాలకృష్ణ మూవీకి 'భగవంత్ కేసరి' టైటిల్



గాడ్ ఆఫ్ మాసెస్ నటసింహ నందమూరి బాలకృష్ణ, బ్లాక్‌బస్టర్ దర్శకుడు అనిల్ రావిపూడి, షైన్‌స్క్రీన్స్ బ్యానర్ సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్ సాహు గారపాటి, హరీష్ పెద్ది, డెడ్లీ కాంబినేషన్ లో రూపొందుతున్న చిత్రం ఎన్‌బికె108కు 'భగవంత్ కేసరి' అనే పవర్‌ఫుల్ టైటిల్ పెట్టారు. ఇది ఈచిత్రంలో బాలకృష్ణ పాత్ర పేరు.. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది.. టైటిల్ లోగో భారతదేశ చిహ్నం (అశోక సింహ రాజధాని)తో అద్భుతంగా డిజైన్ చేశారు. బాలకృష్ణ సాల్ట్ అండ్ పెప్పర్ లుక్‌లో డిఫరెంట్ డ్రెస్సింగ్ స్టైల్‌లో కన్పించారు. బ్రౌన్ కలర్ కుర్తా, ఫార్మల్ ప్యాంట్ ధరించారు. అయన చేతులకు ఒక బ్రాస్‌లెట్, ఒక వాచ్, మెడలో స్టోన్ కన్పించాయి.. మోకాళ్లపై కూర్చున్న బాలకృష్ణ ఆవేశంతో ఒక ఆయుధాన్ని నేలపై కొట్టారు.. బ్యాగ్రౌండ , బాలకృష్ణ ఎక్స్ ప్రెషన్స్ చూస్తే ఈ పిక్చర్ భారీ యాక్షన్ సీక్వెన్స్‌లోనిదని తెలుస్తోంది.. అనిల్ రావిపూడి ఈసిని మాలో బాలకృష్ణను మునుపెన్నడూ చూడని గెటప్, క్యారెక్టర్‌లో ప్రెజెంట్ చేస్తున్నారు.. టైటిల్ లాగే పోస్టర్ కూడ మన దృష్టిని ఆకర్షిస్తోంది.. నిర్మాతలు దూకుడుగా ప్రమోషన్స్ చేస్తున్నారు.. టైటిల్ పోస్టర్‌ను ప్రత్యేక పద్ధతిలోలాంచ్ చేశారు.. టైటిల్ పోస్టర్ల 108 లొకేషన్లలో 108 హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు. అంతే కాదు బాలకృష్ణ పుట్టినరోజు జూన్ 10 కోసం మరిన్ని సర్‌ప్రైజ్‌లు అందించబోతున్నారు.. కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రంలో యంగ్ బ్యూటీ శ్రీలీల కీలకపాత్రలో కన్పిం చనుంది.. బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ ఈచిత్రంతో టాలీవుడ్‌కు పరిచయం అవుతు న్నారు. థమన్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుగుతోంది. భగవంత్ కేసరి విజయదశమి (దసరా) కానుకగా థియేటర్లలో విడుదల కానుంది.

# 'కాలింగ్ సహస్ర'లో కొత్త సుధీర్‌ను చూస్తారు

యాక్టర్ సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కాలింగ్ సహస్ర'.. షాడోమీడియా ప్రొడక్షన్స్, రాధా ఆర్ట్స్ పతాకాలపై అరుణ్ విక్కిరాలా దర్శకత్వం వహిస్తున్నారు.. విజేష్ తయాల్, చిరంజీవి పమిడి, వెంకటేశ్వర్లు కటూరి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. సుధీర్ సరసన డాలిశ్య హీరోయిన్‌గా నటిస్తోంది. ఈచిత్రం నుంచి



తాజాగా కలయా నిజ మా.. అనే లిరికల్ సాంగ్‌ను మీడియా వారి చేతులమీదుగా విడుదల చేశారు.. అనంతరం సుడిగాలి సుధీర్ మాటా ్లడారు. మీడియాఫ్యామిలీకి థాంక్స్ అన్నారు. మోహిత్, లక్ష్మీప్రియాంకగారికి ధన్యవాదాలుఅని తెలిపారు. చిత్రమ్మగారి ఆశీస్సులు మాకెపుడూ ఉంటాయ న్నారు.. సన్నీ బ్యూటిఫుల్ విజువల్స్ అందించారని అన్నారు.. మూడేళ్ల కష్టం ఈచిత్రమన్నారు.. చాలా స్ట్రగుల్స్ దాటి ఈ స్టేజ్‌కి చేరుకున్నామని తెలిపారు. దర్శకుడు కథ చెప్పే సమయలో బ్లూటూత్ స్పీకర్‌తో మ్యూజిక్ ప్లే చేస్తూ కథను చెబుతూ వచ్చారన్నారు. అంత రేంజ్‌లో మూడ్ క్రియేట్ చేసిన సినిమా అన్నారు. ఇప్పటి వరకు తానుచేసిన సినిమాలకు భిన్నంగా డిఫరెంట్ జానర్‌లో చేసిన సినిమా అన్నారు. అందరూ చాలా కష్టపడ్డార న్నారు..కార్యక్రమంలో కెఎస్ చిత్ర, లిరిసిస్ట్ లక్ష్మీ ప్రియాంక, సంగీత దర్శకుడు మోహిత్, సినిమాటోగ్రాఫర్ సన్నీ.డి, యూ ట్యూబర్ రవితేజ, నిర్మాత వెంకటేశ్వరుల, నటుడు శివబాలాజీ, చిత్ర దర్శకుడు అరుణ్ విక్కిరాలా, హీరోయిన్ డాలిశ్య తదితరులు మాట్లాడారు.

# 'నరసింహనాయుడు' రీరిలీజ్



నందమూరి బాలకృష్ణ హీరోగా బి.గోపాల్ దర్శకత్వంలో రూపొందిన సూపర్ హిట్ చిత్రం నరసింహనాయుడు మరో సారి ప్రేక్షకులను అలరించనుంది. బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈనెల 10న 4కె వెర్షన్‌లో ప్రపంచ వ్యాప్తంగా రీరిలీజ్ చేస్తున్నారు.. ఈసందర్భంగా మీడియా సమావేశంలో ప్రసన్నకుమార్ మాట్లాడారు.. నరసింహనాయుడు హిస్టరీ సృష్టించిన చిత్రమన్నారు. ఇపుడీ చిత్రాన్ని డిజిటలైజ్ ఏసి ప్రపంచ వ్యాప్తంగా 750నుంచి 1000 థియేటర్లలో ఈచిత్రాన్ని విడుదల చేయనున్నామని తెలిపారు. మేడికొండ మురళీకృష్ణ మాట్లాడుతూ, బాలకృష్ణ, బి.గోపాల్ ఎంత పెద్దహిట్ కాంబినేషనో అందరికీ తెలిసిందే అన్నారు.. ఆ రోజుల్లో ఎంత ఘన విజయం సాధించిందోవిదితమే అన్నారు. ఇపుడు రీరిలీజ్ చేస్తున్నామని మళ్లీ ఈచిత్రం ఓసెన్సే షన్ అవుతుందన్నారు.

# ఫ్యామిలీ అంతా కలిసిఎంజాయ్ చేసేలా 'అన్‌స్టాపబుల్'

హాస్య ప్రధాన చిత్రాలతో రచయితగా తనదైన ముద్రవేసుకున్న డైమండ్ రత్నబాబు దర్శకత్వంలో రూపొందిన హిలేరియస్ ఎంటర్‌టైనర్ అన్‌స్టాపబుల్... బిగ్‌బాస్ విన్నర్ విజె సన్నీ, సప్తగిరి హీరోలుగా నటిస్తున్నారు.. ఈచిత్రంలో నక్షత్ర, ఆక్సా ఖాన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.. ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌లో రజిత్‌రావు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 9న (శుక్రవారం) ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది ఈనందర్భంగా తాజాగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. దర్శకుడు డైమండ్ రత్నబాబు మాట్లాడుతూ నిర్మాత రజిత్‌రావుగారు సినిమా అంటే అంకిత భావం ఉన్న నిర్మాత అన్నారు. ఎ2బి ఇండియా ప్రొడక్షన్ తప్పకుండా



ప్రముఖ సంస్థల్లో ఒకటిగా నిలుస్తుందన్నారు. భీమ్స్ మంచి సంగీతం అందించారని అన్నారు.. ఈచిత్రానికి పనిచేసిన ప్రతిఒక్కరికీ కృతజ్ఞతలు అన్నారు.. పోస్టర్‌ను చూస్తుంటే ఈవివిగారి సినిమా లాంటి అనుభూతి కలుగుతుందని చెప్పటం ఆనందంగా ఉందన్నారు. తొలి షో ఎక్కడ పడినా ఒక సీట్‌ను ఈవివిగారి కోసం ఉంచుతామని అన్నారు.. ఇది ఆయనకు మేము ఇచ్చే ఓ చిరుకానుక అన్నారు. నేను నవ్వించిన సినిమా విజయాన్ని సాధించిందని, ఈసినిమా కూడ తప్పకుండా విజయాన్ని అందుకుంటుందని అన్నారు. నిర్మాత రజిత్‌రావు మాట్లాడుతూ, మా అబ్బాయి పేరుతో ఎ2బి ఇండియా ప్రొడక్షన్‌ను స్థాపించటం జరిగిందన్నారు.
ఈసినిమాలో పనిచేసిన సన్నీ, సప్తగిరి, దర్శకుడు రత్నబాబుఅందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు అన్నారు. ఈసినిమా ఫ్యామిలీ అంతా కలిసి చూసే క్లీన్ ఎంటర్‌టైనర్ అన్నారు. క్వాలిటీ కామెడీ ఉంటుం దన్నారు. ప్రేక్షకులు ఈచిత్రాన్ని ఆదరిస్తారని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు ఏ.కోదండరామిరెడ్డి, హీరోలు విజే సన్నీ, సప్తగిరి తదితరులు మాట్లాడారు.







# వరుణ్‌తేజ్, లావణ్య త్రిపాఠి ఎంగేజ్‌మెంట్ డేట్

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ ఇపుడు పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కొన్నిరోజుల నుంచి వరుణ్ , తన కోస్టార్ హీరోయిన్ లావణ్య త్రిపాఠిలకు సంబంధించి కొన్ని రూమర్స్ విన్పిస్తూ వచ్చాయి.



త్వరలో వీరు పెళ్లిచేసుకోనున్నారని ప్రస్తుతానికి ఇద్దరూ ప్రేమలో ఉన్నారనే టాక్ వచ్చింది.. అయితే ఇపుడు అఫీషియల్‌గా క్లారిటీ బయటకు వచ్చింది. ఈ ఇద్దరూ అతి త్వరలోనే వివాహ బంధంతో ఒకటి కానున్నారు. ఈనెల 9న వీరు పెద్దల సమక్షంలో ఎంగేజ్‌మెంట్‌కు రెడీ అవుతున్నట్టు కన్ఫర్మ్ అయ్యింది. దీంతో ఈ శుభవార్త రాగానే ఫ్యాన్స్‌తోపాటు సినీవర్గాలకు ఈ యంగ్ జోడీకి ఆల్‌ది బెస్ట్ చెబుతున్నారు.



# తొలి ఇన్నింగ్స్‌లో 469 పరుగులకే ఆసీస్ ఆలౌట్!



## ఓవల్ మ్యాచ్‌లో పుంజుకున్న భారత్ బౌలర్లు

**లండన్:** ఓవల్ వేదికగా జరుగుతున్న డబ్ల్యుటిసి ఫైనల్ తొలి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 469 పరుగులకు ఆలౌట్ అయింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌చేసిన ఆసీస్ ఒకదశలో 73 పరుగులకే మూడు వికెట్లునష్టపోయింది. ట్రావిస్ హెడ్, స్టీవ్‌స్మిత్ ఆస్ట్రేలియాను ఆదుకున్నారు ఇద్దరూ భారత బౌలర్లను ఎదుర్కొనడంతో తొలిరోజు ఆటముగిసేసమయానికి ఆసీస్ మూడు వికెట్లనష్టానికి 327 పరుగులుచేసింది. మొదటిరోజే హెడ్‌సెంచరీచేస్తే స్మిత్ 95 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. రెండోరోజు ఆటప్రారంభం అయిన కాసేపటికేస్మిత్‌సెంచరీపూర్తిచేసాడు. మరో ఎండ్‌లో హెడ్ దూకుడుగా ఆడి 150 పరుగులుపూర్తిచేసాడు. ఈజోడీని విడదీసేందుకు షమీ, సిరాజ్ బౌన్సర్లు సంధించి విజయం సాధించారు. సిరాజ్ విసిరిన బౌన్సర్‌ను ఆడేక్రమంలో వికెట్‌కీపర్‌భరత్‌కు క్యాచ్ ఇచ్చిన హెడ్ 163 పరుగులతో పెవిలియన్‌చేరాడు. దీనితో 285 పరుగుల నాలుగో వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. తర్వాత కాసేపటికే గ్రీన్‌ను ఆరుపరుగులకే షమీ ఔట్‌చేయగా స్టీవ్‌స్మిత్‌ను 121 పరుగుల వద్ద శార్దూల్ ఠాకూర్ ఔట్‌చేసాడు. కాసేపటికే మిచెల్‌స్టార్క్‌ను సబ్‌స్టిట్యూట్ ఫీల్డర్ డైరెక్ట్‌త్రో విసిరి రనౌట్‌చేసాడు. దీనితో రెండోరోజు లంచ్‌విరామం సమయానికి ఆసీస్ ఏడు వికెట్లనష్టానికి 422పరుగులుచేసింది. రెండోసెషన్‌లో అలెక్స్ కేరీ 48 జడేజా బౌలింగ్‌లో ఎల్బీగా క్రీజును వీడాడు. అంపైర్ ఔటివ్వకపోవడంతో రివ్యూకోరిన రోహిత్ ఫలితం సాధించాడు. ప్యాట్‌కమిన్స్ తొమ్మిది, నాథన్ లియాన్‌తొమ్మిది కాసేపు ఢీకిన్నా సిరాజ్ ఇద్దరినీ పెవిలియన్‌కు పంపించాడు. దీనితో మొదటి ఇన్నింగ్స్‌లో ఆస్ట్రేలియా 469 పరుగులకు పరిమితం అయింది. రెండోరోజు 108 పరుగుల వ్యవధిలో భారత బౌలర్లు ఏడు వికెట్లుతీసారు. మహ్మద్‌సిరాజ్‌కు నాలుగు వికెట్లు దక్కగా షమీ, శార్దూల్‌టాకూర్ చెరో రెండు వికెట్లుతీసారు. రవీంద్రజడేజాకు ఒక వికెట్ దక్కింది. మొదటిరోజు ఆస్ట్రేలియా ఆడిన తీరుచూస్తే 550 ఆరువందలపరుగులుచేస్తుందనిపించింది. రెండోరోజు భారత్ బౌలర్లు పుంజుకుని వారిని కట్టడిచేసారు.



# 50 వికెట్ల రికార్డు సాధించిన సిరాజ్

## బిసిసిఐ అభినందనల ట్వీట్

**లండన్:** ప్రపంచ టెస్టుఛాంపియన్‌ఫైనల్‌లో తొలి ఇన్నింగ్స్‌లో భారత పేసర్ మహ్మద్‌సిరాజ్ అద్భుత ప్రదర్శనచేసాడు. తొలిరోజు ఖవాజాను డకౌట్‌చేసి వికెట్ల ఖాతా తెరిచిన సిరాజ్ రెండోరోజు ఉదయాన్నే హెడ్‌ను ఔట్‌చేసి భారత్‌కు కీలకబ్రేక్ ఇచ్చాడు. తర్వాత టెయిలెండర్లను పెవిలియన్‌చేర్చి ఆస్ట్రేలియాను 469 పరుగులకు పరిమితంచేయడంలో కీలకంగా నిలిచాడు. తొలి ఇన్నింగ్స్‌లో 28.3 ఓవర్లు బౌలింగ్‌చేసిన సిరాజ్ 108 పరుగులిచ్చి నాలుగు వికెట్లు తీసాడు.
దీనితో టెస్టుల్లో 50 వికెట్లను తీసిన రికార్డుసాధించాడు. 42వ భారత బౌలర్‌గా సిరాజ్‌నిలిచాడు. బిసిసిఐ హైదరాబాద్‌పేసర్‌ను అభినందిస్తూ ట్వీట్‌చేసింది. డబ్ల్యుటిసి ఫైనల్‌లో చక్కగా బౌలింగ్‌చేసినసిరాజ్ ఆస్ట్రేలియా బ్యాటర్లను ఇబ్బందిపెట్టాడు.
2020 డిసెంబరులో మెల్‌బోర్న్‌వేదికగా ఆస్ట్రేలియాతోజరిగిన టెస్టుద్వారా సిరాజ్ టెస్టుల్లోకి అడుగుపెట్టాడు. 19వ టెస్టు మ్యాచ్ ఆడుతున్న సిరాజ్ ఇప్పటివరకూ 51 వికెట్లను తీసాడు.
తొలిటెస్టులోనే ఐదు వికెట్లు తీసిన సిరాజ్ అందివచ్చిన ఛాన్సులన్నీ వినియోగించాడు. తొలిసిరీస్‌లోనే 13 వికెట్లుతీసినసిరాజ్ 2021లో ఇంగ్లండ్ గడ్డపై 21 వికెట్లు తీసాడు. సిరాజ్ తీసిన 50 వికెట్లలో 35 వికెట్లు విదేశాల్లోనే తీసాడు. దూకుడుగా ఆడే తత్వం ఉన్న సిరాజ్ ఆటలోనేకాకుండా మాటల్లోకూడా దూకుడుగానే ఉంటాడు.

# యాషెస్ సిరీస్‌కు ఇంగ్లండ్ జట్టులోకి మళ్లీ మొయిన్ ఆలీ



**లండన్:** ఇంగ్లండ్‌జట్టులోని ఆల్‌రౌండర్ మొయిన్ ఆలీ సంచలన నిర్ణయం ప్రకటించాడు. టెస్టు రిటైర్మెంట్‌పై తన నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. 35 ఏళ్లమొయిన్ ఆలీ 2021 సెప్టెంబరులో టెస్టులకు రిటైర్మెంట్‌ప్రకటించాడు. తాజాగా తన నిర్ణయాన్ని వెనక్కితీసుకున్నాడు. ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు, టెస్టుజట్టు కెప్టెన్ బెన్‌స్టోక్స్ కోచ్ మెక్‌కలమ్‌లు నచ్చచెప్పడంతో ఆతడు మళ్లీ సుదీర్ఘ ఫార్మాట్‌లో ఆడేందుకు అంగీకరించాడు. దీనితో ఇంగ్లండ్‌క్రికెట్‌బోర్డు మొయిన్ ఆలీనిఈనెల 16నుంచి ప్రనారంభం అవుతున్న యాషెస్ సిరీస్‌కు ఎంపికచేసింది. వాస్తవానికి యాషెస్ తొలి రెండు టెస్టులకు ఇంగ్లండ్ ఇదివరకేజట్టునుప్రకటించింది. ఐర్లాండ్‌తోమ్యాచ్ సందర్భంగా ఆజట్టు కీలకస్పిన్నర్ జాకలీచ్ గాయపడ్డాడు. గాయం తీవ్రత ఎక్కువగా ఉండటంతో యాషెస్ మొత్తానికి దూరం అయ్యాడు. లీచ్‌స్థానంలో ఆల్‌రౌండర్లు రెహాన్ అహ్మద్, విల్‌జాక్స్, లియామ్ లివింగ్‌స్టోన్‌లలో ఎవరో ఒకరిని ఇసిబి జట్టులోకి తీసుకుంటుందని భావించారు. కానీ మొయిన్ ఆలీమాదనే ఇసిబి నమ్మకం పెంచుకోవడంతో రిటైర్మెంట్‌నిర్ణయాన్ని వెనక్కితీసుకునేలా ఒప్పించి జట్టులోకి తీసుకుంది. 2021లో టెస్టులకు రిటైర్మెంట్‌ప్రకటించిన ఆలీ అప్పటినుంచి కనీసం రెడ్‌బాల్‌క్రికెట్‌లో ఆడలేదు. ఆలీరాకతో ఇంగ్లండ్ స్పిన్ యూనిట్ బలం అవుతుందనిఇసిబి విశ్వసిస్తోంది. ఇప్పటివరకూ 64 టెస్టులాడిన ఆలీ ఐదు సెంచరీలతో 2914 పరుగులుచేసాడు. 112 ఇన్నింగ్స్‌లో బౌలింగ్‌చేసి 195 వికెట్లుతీసాడు. యాషెస్‌లోభాగంగా తొలిరెండు టెస్టులకు ఇంగ్లండ్‌జట్టులో బెన్‌స్టోక్స్, జేమ్స్ ఆండర్సన్, జానీ బెయిర్‌స్టో, స్టువర్ట్‌బ్రాడ్, హ్యారీబ్రూక్, జాక్‌క్రాలీ, బెన్‌డకెట్, డాన్‌లారెన్స్, ఓలిపోప్, మాథ్యూపాట్స్, ఓలిరాబిన్‌సన్, జోరూట్, జోష్‌టంగ్, క్రిస్‌వోకన్స్, మార్క్‌వుడ్, మొయిన్ ఆలీలు ఉన్నారు.



# టీమిండియాకు సవాల్ విసిరిన స్టీవ్‌స్మిత్

**లండన్:** ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్‌కు టీమిండియాతో మ్యాచ్ ఆడటం అంటే ఎంతో తహతహలాడతాడు. టీమిండియాతో టెస్టుల్లో మంచి ఇన్నింగ్స్ ఆడిన స్మిత్ ఒక్కసారి క్రీజులోకి వచ్చాడంటే ఔట్‌చేయడం మహాకష్టం. టీమిండియాకు కొరకరాని కొయ్యగా తయారయిన స్మిత్ తాజాగా మరో సెంచరీతో మెరిసాడు. టెస్టుల్లో టీమిండియాపై మంచి రికార్డు కలిగిన స్మిత్ ఈసారి ప్రతిష్టాత్మక డబ్ల్యుటిసి ఫైనల్‌లో సెంచరీమార్క్ అందుకున్నాడు. 229 బంతుల్లో 17 ఫోర్ల సాయంతో సెంచరీ మార్క్ అందుకున్న స్మిత్‌కు టెస్టుల్లో ఇది 31వ సెంచరీకాగా టీమిండియాపై తొమ్మిదోసెంచరీ. ఈనేపథ్యంలో స్మిత్ ఒక అరుదైన రికార్డుసాధించాడు. టీమిండియాపై టెస్టుల్లో అత్యధిక సెంచరీలుచేసిన క్రికెటర్లలో రూట్‌తోకలిసి స్మిత్ తొమ్మిదిసెంచరీలు సంయుక్తంగాచేసి తొలిస్థానంలో నిలిచాడు. తర్వాతస్థానంలో రికీ పాంటింగ్, వివ్‌రిచర్డ్స్, సర్ గ్యారీ ఫీల్డ్‌సోబర్స్‌లు ఎనిమిదేసి సెంచరీలతో నిలిచారు. కాగా స్టీవ్‌స్మిత్ 111 ఏళ్ల రికార్డును బద్దలుకొట్టాడు.

# ఆసియాకప్ టోర్నీకోసం ఐసిసిని ఆశ్రయించిన పాక్‌బోర్డు



**కరాచి:** ఆసియాకప్ నిర్వహణపై కొనసాగుతున్న వివాదంపై జోక్యంచేసుకుని పరిష్కరించాలని పాకిస్థాన్‌క్రికెట్‌బోర్డు అంతర్జాతీయ క్రికెట్‌మండలిని ఆశ్రయించింది. పాకిస్థాన్‌కు ఈ టోర్నీ ఆతిథ్య హక్కులు దక్కాయి. తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించడం కుదరదని బిసిసిఐ తేల్చిచెప్పినసంగతి తెలిసిందే. భారత్ పాకిస్థాన్‌రాకుంటే భారత్‌లోజరిగే వన్డేవరల్డ్‌కప్ తాము బాయ్‌కాట్‌చేస్తామని పాక్ బెదిరించింది. అయినా కూడా బిసిసిఐ దిగిరాలేదు. తమ జట్టును పాక్‌కు పంపించలేమని, ఆసియాకప్‌ను తటస్థ వేదికలో నిర్వహించాలని డిమాండ్‌చేసింది. తమ ఆతిథ్య హక్కులు కోల్పోడానికి పాక్ సుముఖంగా లేదు. ఈక్రమంలో పిసిబి ఛైర్మన్ నజామ్‌సేథీ కొత్తప్రతిపాదనచేసారు. రెండుదశల్లో ఆసియాకప్‌నిర్వహించాలని సూచించాడు. ఒకదశలో పాకిస్థాన్ మిగిలిన జట్లమ్యాచ్‌లు జరుగుతాయని, భారత్‌తో జరిగే మ్యాచ్‌లు అన్నింటినీ యుఎఇలో నిర్వహిస్తామని అలాగే టోర్నీ ఫైనల్‌కూడా అక్కడే ఉంటుందని తెలిపింది. భారత్‌ఫైనల్‌కు చేరకపోయినా ఆమ్యాచ్‌మాత్రం యుఎఇ వేదికగానే కొనసాగిస్తామని చెప్పింది. ఈ హైబ్రిడ్‌మోడల్‌పైనా బిసిసిఐ స్పందించలేదు. ఈమోడల్‌పై ఆసియా మండలిలోని ఇతర సభ్యదేశాలు కూడా ఆసక్తిచూపించలేదు. ఈ క్రమంలో టోర్నీని శ్రీలంక వేదికగా నిర్వహించాలన్న వాదన వచ్చింది. ఇందుకు పాకిస్థాన్ సుతరామూ అంగీకరించలేదు. తమకు న్యాయంచేయాలంటూ పిసిబి చీఫ్ నజామ్‌సేథీ ఇపుడు అంతర్జాతీయ క్రికెట్‌మండలిని ఆశ్రయించాడు. తమ హైబ్రిడ్‌మోడల్‌కు ఆమోదం లభించేలాచూడాలనికోరాడు. లేదంటే తర్వాతపాక్‌లోజరిగే ఛాంపియన్స్ ట్రోఫీ విషయంలోకూడా సమస్య వస్తుందని ఐసిసి టెన్షన్ పడుతున్నట్లు తెలుస్తోంది.

# టెక్ మహీంద్రాలో ఎల్‌ఐసి వాటాల పెంపు

**ముంబై, జూన్ 8:** దేశంలోని ప్రభుత్వ బీమా సంస్థ ఎల్‌ఐసి అనేక కంపెనీల్లో పెట్టుబడులను పెడుతుంటుంది. పాలసీని విక్రయం ద్వారా ప్రజల నుంచి సేకరించిన సొమ్మును ఈక్విటీ మార్కెట్లలో, ప్రభుత్వ పెట్టుబడి సాధనాల్లో ఇన్వెస్ట్ చేస్తుంటుంది. ఈ క్రమంలో లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఓపెన్ మార్కెట్ కొనుగోలు ద్వారా ఐటి సంస్థ టెక్ మహీంద్రా లిమిటెడ్‌లో తన పెట్టుబడుల వాటాను సుమారు 2శాతం మేర పెంచుకుంది. ఈ క్రమంలో ఎల్‌ఐసి 1.9 కోట్ల షేర్లను సగటున రూ.1,050.77 ధరకు కొనుగోలు చేసినట్లు రెగ్యులేటరీ ఫైలింగ్స్ ద్వారా వెల్లడైంది. నవంబరు 21, 2022- జూన్ 6, 2023 మధ్య కాలంలో ఇన్సూరెన్స్ దిగ్గజం రూ.2వేల కోట్ల విలువైన అదనపు షేర్లను కొనుగోలు చేసింది. దీంతో టెక్ మహీంద్రాలో ఎల్‌ఐసి హోల్డింగ్స్ 8.84 శాతానికి పెరిగాయి. ఈ వార్తలు వెలువడిన నేపథ్యంలో టెక్ మహీంద్రా షేర్లపై ఇన్వెస్టర్ల ఫోకస్ పెరిగింది. అనేక మంది టెక్ కంపెనీ షేర్లను కొనుగోలు చేసేందుకు మొగ్గు చూపుతున్నారు. దీంతో గురువారం మార్కెట్లో టెక్ మహీంద్రా కంపెనీ షేర్లు లాభాల్లో కొనసాగుతున్నాయి. దీంతో ఉదయం ఎన్ఎస్ఇలో రూ.1,101 వద్ద ట్రేడింగ్ ప్రారంభించిన షేర్లు ఇంట్రాడే ట్రేడింగ్‌లో షేరు ధర రూ.1,091.60 వద్ద కొనసాగుతోంది. 2023లో ఇప్పటివరకు స్టాక్ దాదాపు 8శాతానికిపైగా రాబడిని అందించింది. అలాగే స్టాక్ యేడాది గరిష్ట ధర రూ.1,165వద్ద ఉండగా, యేడాది కనిష్ట ధర 943.70 రూపాయలు వద్ద ఉంది.



# ఆర్‌బిఐ రెపో రేట్లు యధాతథం


**ముంబై, జూన్ 8:** నిపుణులు, పరిశ్రమ వర్గాలు, మార్కెట్లు ఊహించినట్లుగానే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ సారి కూడా వడ్డీరేట్లను పెంచకూడదని నిర్ణయించింది. వరుసగా రెండోసారి రేట్ల పెంపుకు బ్రేక్ వేస్తూ ఊరటను ప్రకటించింది. ఎంపిసి తీసుకున్న నిర్ణయాలను రిజర్వ్ బ్యాంకు గవర్నర్ శక్తికాంత దాస్ మీడియాకు వెల్లడించారు. ఎంపిసి సమావేశంలో మెజారిటీ సభ్యుల నిర్ణయం మేరకు తాజా ప్రకటన వెలువడింది. నేటి పాలసీలో



వడ్డీరేట్లను హోల్డ్‌లో ఉంచడానికి ప్రధాన కారణం దేశ సెంట్రల్ బ్యాంకు ద్రవ్యోల్బణం అంచనాలను తగ్గించడం. దీనికి తోడు వినియోగదారుల ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం మార్చి 2023లో 5.7శాతం నుంచి ఏప్రిల్ 2023లో 18 నెలల కనిష్టమైన 4.7శాతానికి తగ్గింది. ఈ క్రమంలో ద్రవ్యోల్బణం తగ్గింపు కోసం వడ్డీరేట్లను స్థిరంగా ఉంచాలని కమిటీ నిర్ణయించింది. మార్కెట్లో అనేక మంది ఆర్థికవేత్తలతో పాటు, ఇండస్ట్రీ వర్గాలు గత కొన్ని రోజులుగా వడ్డీరేట్ల పెంపు బ్రేక్ కొనసాగుతుందని ఆశించారు. ఇప్పటికే వడ్డీరేట్లు గరిష్టస్థాయిల వద్ద ఉన్నందున ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతోంది. రానున్న సమావేశాల్లో కూడా ఇదే ధోరణిని రిజర్వ్ బ్యాంకు కొనసాగించవచ్చని తెలుస్తోంది. తద్వారా వచ్చే యేడాది ప్రారంభంలో రేట్ల తగ్గింపులకు వెళ్లవచ్చని నిపుణులు ప్రస్తుతానికి అంచనా వేస్తున్నారు. ఇదే క్రమంలో ద్రవ్యోల్బణం అంచనాలను 5.2శాతం నుంచి 5.1శాతానికి తగ్గిస్తున్నట్లు ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. రానున్న కాలంలో నమోదయ్యే ద్రవ్యోల్బణం డేటా ప్రకారం నిర్ణయాలు వేగంగా మారే అవకాశం ఉంది. అలాగే రానున్న యేడాది కాలంలో బ్యాంక్ ఫిక్స్ డిపాజిట్లు, రుణాలపై వడ్డీరేట్లు తగ్గే అవకాశం ఉందని తెలుస్తోంది.


# డిపాజిట్లపై వడ్డీరేట్ల ఎఫెక్ట్ నిల్

**ముంబై, జూన్ 8:** జూన్ 8న ముగిసిన మానిటరీ పాలసీ సమావేశంలో రిజర్వ్ బ్యాంకు ప్రజలకు అతిపెద్ద ఊరటను ప్రకటించింది. అందరూ ఊహించినట్లుగానే ఈ సారి కూడా రెపోరేటును 6.50 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు గవర్నర్ శక్తికాంత దాస్ ప్రకటించారు. తాజా ప్రకటన పర్సనల్ లోన్, హోమ్ లోన్, కార్ లోన్ వంటి రుణాలు పొందిన వారికి పెద్ద ఊరటను అందిస్తోంది. వరుసగా రెండోసారి రేట్ల పెంపుకు బ్రేక్ వేయడం వల్ల వారిపై కొత్త భారం పడలేదు. ఇప్పటికే యేడాదికి పైగా అధిక వడ్డీ రేట్లు వారిని ఇబ్బందులకు గురిచేస్తున్న విషయం విదితమే. ఇకపై రేట్ల పెంపు ఉండకపోవచ్చని తెలుస్తోంది. కాబట్టి గృహ రుణాలు పొందాలనుకునే వారు ఇప్పుడు కలలను నెరవేర్చుకునేందుకు ముందుకు వెళ్లొచ్చు. మే 2022 నుంచి రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రెపో రేటును 250 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. తాజాగా రేట్లలో మార్పులుండవని చెప్పడం ఫిక్స్‌డ్ డిపాజిటర్లకు కలిసొచ్చే అంశంగా చెప్పుకోవచ్చు. ఇకపై డిపా జిట్ రేట్లు పెరిగే అవకాశం కనిపించడం లేదు కాబట్టి, ఇప్పుడు డబ్బులు డిపాజిట్ చేయాలనుకునే వారికి మంచి సమయంగా చెప్పుకోవచ్చు. రానున్న కాలంలో రేట్లు తగ్గే అవకాశం ఉన్నందున హోమ్ లోన్ తీసుకోవాలనుకునే వారు కూడా ముందుకు వెళ్లొచ్చని ఫైనాన్స్ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రస్తుతం 7-8 శాతం వడ్డీని, స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు 9శాతానికిపైగా వడ్డీని ఆఫర్ చేస్తున్నాయి. ఇదే సమయంలో సీనియర్ సిటిజన్లకు సాధారణ కస్టమర్ల కంటే 0.50 శాతం అదనంగా రేట్లను అందిస్తున్నాయి. దేశంలోని వివిధ బ్యాంకులు అందిస్తున్న వడ్డీరేట్లను గమనిస్తే, ఆర్‌బిఎల్ బ్యాంకు 3.50 శాతం నుంచి 7.80శాతం, ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంకు 3.50శాతం నుంచి 7.75శాతం, కరూర్ వైశ్యా బ్యాంకు 4శాతం నుంచి 7.50శాతం, కెనరా బ్యాంకు 4శాతం నుంచి 7.25శాతం, పంజాబ్ నేషనల్ బ్యాంకు 3.50శాతం నుంచి 7.25శాతం, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు 3శాతం నుంచి 7.25శాతం, ఎస్‌బిఐ 3శాతం నుంచి 7.10 శాతం, బంధన్‌బ్యాంకు 3శాతం నుంచి 8శాతం, సూర్యోదయ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4శాతం నుంచి 9.10శాతం, ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.75శాతం నుంచి 8.25శాతం, ఐఎస్ఎఫ్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4 శాతం నుంచి 8.50శాతం, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4.50శాతం నుంచి 9శాతం, ఉత్రిష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 4శాతం నుంచి 8.25శాతం, ఈక్విటీస్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంకు 3.50శాతం నుంచి 8.50 శాతంగా ఉన్నాయి.



# రూ.500 నోట్లు కొనసాగిస్తాం: ఆర్‌బిఐ గవర్నర్

**న్యూఢిల్లీ, జూన్ 8:** నరేంద్ర మోడీ ప్రభుత్వం 2016లో రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసి, ఆ వెంటనే రూ.500, రూ.2000 కొత్త నోట్లను తీసుకొచ్చింది. పెద్ద నోట్ల రూపంలో నల్లధనం పేరుకుపోతుందని చెప్పి రద్దు చేసిన ప్రభుత్వం, రూ.2వేల నోటును తేవడం ఏంటనే విమర్శలు వచ్చాయి. రూ.2వేల నోటును కూడా తర్వాత రద్దు చేస్తారనే అంచనాలు అప్పట్లో వ్యక్తమయ్యాయి. వాటిని నిజం చేస్తూ రూ.2వేల నోటును ఉపసంహరించుకుంటున్నట్లు ఇటీవలే ఆర్‌బిఐ ప్రకటన విడుదల చేసింది. ఈ యేడాది సెప్టెంబర్ చివరి వరకు బ్యాంకుల్లో మార్చుకునే అవకాశం కల్పించడం తెలిసిందే. ఇక రూ.500 నోటును కూడా రద్దు చేయవచ్చనే అభిప్రాయాలు ఇప్పుడు తెగ వ్యాప్తిలోకి వస్తున్నాయి. ఇదే ప్రశ్నను ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంతదాస్‌ను మీడియా ప్రతినిధులు గురువారం అడిగారు. ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయాలను ప్రకటించే సమావేశంలో ఇది చోటు చేసుకుంది. దీనికి గవర్నర్ శక్తికాంతదాస్ సూటిగా సమాధానం ఇచ్చారు. 'ఆర్‌బిఐ రూ.500 నోట్లను వెనక్కి తీసుకోవాలని అనుకోవడం లేదు. లేదా రూ.1000 నోట్లను ప్రవేశపెట్టాలని కూడా అనుకోవడం లేదు. దయచేసి దీనిపై వదంతులు తీసుకురావద్దని ప్రజలను కోరుతున్నాను' అని శక్తికాంతదాస్ పేర్కొన్నారు. అయితే ఇప్పటికిప్పుడు ప్రతిపాదన లేని విషయాన్నే గవర్నర్ చెప్పగలరు కానీ, భవిష్యత్తులో ఇది జరగబోదని ఎవరూ చెప్పలేరన్నది విశేషం. ఇక వ్యవస్థలో ఉన్న రూ.2వేల నోట్లలో సగం మేర ఇప్పటికే బ్యాంకుల్లోకి వచ్చాయని శక్తికాంతదాస్ తెలిపారు. వెనక్కి వచ్చిన రూ.2వేల నోట్ల విలువ రూ.1.80 లక్షల కోట్లు ఉంటుందన్నారు. అంటే మొత్తం మీద వ్యవస్థలో రూ.3.62 లక్షల కోట్ల విలువ చేసే రూ.2వేల నోట్లు ఉన్నాయి. వెనక్కి వచ్చిన రూ.1,80 లక్షల కోట్ల విలువ చేసే రూ.2వేల నోట్లలో 85శాతాన్ని ప్రజలు ఖాతాల్లో డిపాజిట్ చేసుకోగా, మిగిలిన 15 శాతాన్ని బ్యాంకులకు వచ్చి మార్చుకుని తీసుకెళ్లినట్లు దాస్ తెలిపారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. దీంతో నాలుగు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. ఉదయం అప్రమత్తంగా ట్రేడింగ్ ప్రారంభించిన మార్కెట్లు ఆర్‌బిఐ ఎంపిసి నిర్ణయాల ప్రకటన తర్వాత పుంజుకున్నాయి. కీలక వడ్డీరేట్లను ఆర్‌బిఐ యధాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించడంతో మార్కెట్లు లాభాల్లోకి మళ్లాయి. కానీ ద్రవ్యోల్బణాన్ని కట్టడిచేయడం కోసం కఠిన విధాన వైఖరిని అవలంబిస్తామని ఆర్‌బిఐ ప్రకటించడం సెంటిమెంటును దెబ్బతీసింది. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ అనిశ్చితులు ఎదుర్కొంటోందని, అది భారత్‌పై కూడా ప్రభావం చూపుతుందనడం కూడా ఇన్వెస్టర్లను కలవరపెట్టింది. చివరికి సెన్సెక్స్ 294.32 పాయింట్లు క్షీణించి 62,848.64 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 91.85 పాయింట్లు నష్టపోయి 18,634.55 పాయింట్ల వద్ద నిలిచింది. ఎన్‌టిపిసి, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టి, హెచ్‌డిఎఫ్‌సి, రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. కోటాక్ మహీంద్ర బ్యాంకు, సన్‌ఫార్మా, కోటాక్ మహీంద్రా బ్యాంకు, టెక్ మహీంద్రా, మహీంద్రా అండ్ మహీంద్రా, యాక్సిస్ బ్యాంకు, టాటా మోటార్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టిసిఎస్, బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు క్షీణించాయి.

# వాణిజ్యం

## రూపే ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డులకు ఆర్‌బిఐ ఓకే

**ముంబై, జూన్ 8:** కీలక వడ్డీరేట్లను యధాతథంగా కొనసాగించడంతో పాటు ఆర్‌బిఐ తాజా ద్రవ్య పరపతి విధాన సమీక్ష సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇ-రూపీ వోచర్ల జారీ, రూపే ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డుల జారీ వాటిలో ముఖ్యమైనవి. బ్యాంకింగేతర ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్లు (పిపిఐ) జారీదారులు కూడా ఇ-రూపీ వోచర్లను ఇచ్చేందుకు ఆర్‌బిఐ అనుమతించింది. అలాగే ఇ-రూపీ జారీ, రిడెమ్షన్‌ను మరింత సులభతరం చేసేలా, వీటిని వ్యక్తుల తరపున కూడా జారీచేసేందుకు అనుమతించింది. ఇ-రూపీ వోచర్ల ప్రయోజనాలను మరింత ఎక్కువ మందికి చేరువ చేసేందుకు ఈ చర్య ఉపయోగపడుతుందని ఆర్‌బిఐ తెలిపింది.





తద్వారా డిజిటల్ చెల్లింపులు మరింత పుంజుకుంటాయని పేర్కొంది. ఇప్పటి వరకు ఇ-రూపీని ఎన్‌పిసిఐ భాగస్వామ్యంతో దేశవ్యాప్తంగా 11 బ్యాంకులు మాత్రమే జారీచేస్తున్నాయి. ఈ వ్యవస్థలో ఒక క్యూఆర్ కోడ్ లేదా ఎస్ఎంఎస్ స్ట్రింగ్ వోచర్‌లను లబ్ధిదారుడి మొబైల్ ఫోన్‌కి పంపిస్తారు. వీటినే ఇ-రూపీగా భావించవచ్చు. అందులో నిర్దేశిత డబ్బును ముందే లోడ్ చేసి పెడతారు. ఒక రకంగా చెప్పాలంటే ఇవి ప్రీపెయిడ్ గిఫ్ట్ వోచర్ల లాంటివే. ఈ వోచర్ లేదా క్యూఆర్ కోడ్‌ను లబ్ధిదారుడు తనకు అవసరమైన చోట అంటే సంబంధిత సేవలు అందేచోట వినియోగించుకోవచ్చు. దీనికి బ్యాంకు, యాప్, ఆన్‌లైన్ బ్యాంకింగ్ వంటి మధ్యవర్తిత్వ వేదికలేవీ అవసరం లేదు. విదేశాలకు ప్రయాణిస్తున్న భారతీయులకు అందుబాటులో ఉండే చెల్లింపుల వ్యవస్థను ఆర్‌బిఐ మరింత విస్తరించింది. విదేశాల్లోని ఎటిఎంలు, పిఓఎస్ మెషీన్లు, ఆన్‌లైన్ మర్చంట్ల వద్ద ఉపయోగించుకునేలా రూపే ప్రీపెయిడ్ ఫారెక్స్ కార్డులను జారీచేసేందుకు బ్యాంకులకు ఆర్‌బిఐ అనుమతించింది. అలాగే రూపే డెబిట్, క్రెడిట్, ప్రీపెయిడ్ కార్డులను విదేశీ భూభాగాల్లోనూ జారీచేసేందుకు అనుమతించింది. ప్రపంచ వ్యాప్తంగా రూపే కార్డుల వినియోగం పెరుగుతుందని శక్తికాంత దాస్ తెలిపారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14